చిన్నికృష్ణయశాస్త్రి, వంగల

బుధకుమారచరిత్ర

బాపట్ల, 1912

Record no. 576

Cinnikṛṣṇayaśāstri, Vaṅgala

Budhakumāracaritra

Bāpaṭla, 1912

Record no. 576

## Bibliographic Record Target

చిన్నికృష్ణయశాస్త్రి, వంగల.

బుధకుమారచరిత్ర / వంగల చిన్నికృష్ణయ్యశాస్త్రి విరచితము.- బాపట్ల : శ్రీకన్యకాపరమేశ్వరీ ముద్రాక్షరశాల, 1912.

(2), 117, 4 p. ;21 cm.

Record no. 576

Cinnikṛṣṇayaśāstri, Vaṅgala.

Budhakumāracaritra / Vaṅgala Cinnikṛṣṇayyaśāstri viracitamu.- Bāpaṭla : Śrīkanyakāparamēśvarī Mudrākṣaraśāla, 1912.

(2), 117, 4 p. ;21 cm.

Record no. 576

| | | |
|---|---|---|
| 20.11.55 | | |
| 30.1.56. | | |
| 1-3-59 | | |

వివేకవర్ధనీ గ్రంథమాల 1.



—:(o):—

సంపాదకుడు

ఆర్ వెంకటప్పయ్య



# బుధకుమారచరిత్ర

వంగల చిన్నికృష్ణయశాస్త్రి



విరచితము.

శ్రీకన్యకాపరమేశ్వరీ ముద్రాక్షరశాల

బాపట్ల

1912.



చందాదారులకు రు 0—10—0. ఇతరులకు రు 0—15—0.

## ఈనాటకమునందు వచ్చు పాత్రలు.

---

### పురుషులు.

| | |
|---|---|
| పురూరవుఁడు | (కథానాయకుఁడు) |
| మంత్రి | |
| పర్వతనారదులు | (త్రికాలవేదులు) |
| సనత్కుమారుఁడు | (బ్రహ్మమానసపుత్రుఁడు) |
| మందపాలుఁడు | (ఒకఋషి) |
| మునికుమారుఁడు | |
| మునిశిష్యుఁడు | |
| కశ్యపుఁడు | (మాంత్రికుఁడు) |
| తక్షకుఁడు | (సర్పరాజు) |
| భేకనాయకుఁడు | (ఒకముని) |
| నర్మసఖుఁడు | (పురూరవుని వేడుకచెలికాఁడు) |
| ప్రతిహారి | |
| పౌరులు | (ప్రతిష్ఠానపురవాసులు) |
| గంధర్వులు | (చిత్రరథాదులు) |
| కంచుకి | (ఒకవృద్ధపరిచారకుఁడు) |

ఇంకను సమయానుకూలముగా వచ్చుపాత్రలుగలవు.

### స్త్రీలు

ఊర్వశి
మేనక
తిలోత్తమ
రంభ
కలహంసిక
సుశోభ

# గ్రంథకర్త ఉపోద్ఘాతము.

—:(०):—

ఆర్యులారా!

యీనాటకము యించుమించుగా పదివత్సరములక్రిందట రచింపఁబడినను కొన్ని హేతువులచే నచ్చొత్తింపఁబడదయ్యె. పిమ్మట దేశభాషాభివృద్ధికై పాటుఁబడు వివేకవర్ధనీ సమాజమువారు తమ గ్రంథమాలకు నేదైననొక రసవంతమైన నాటకము రచింపుమన నేనిదివరకే రచింపఁబడిన నీనాటకము ప్రకటించినఁ బాగుండునంటి నంతవారు వల్లెయని సమ్మతించిరి కావున తమగ్రంథమాలయందు ననొకగ్రంథకర్తగాను యీనాటకరాజంబు తమగ్రంథమాలప్రథమపుష్పముగాఁ బ్రకటించిన వివేకవర్ధనీ సమాజమువారికి నేనెంతయు కృతజ్ఞుఁడ. మఱియు నీగ్రంథము నాబాల్యతనమందు రచింపఁబడియుండుటచేత కొన్ని వ్యత్యస్తములుండినను భాషాభివృద్ధియందభిమానవంతులైన భారతీయులందరు లోపాలోపములుగ్గడింపక రసాస్వాదనపరులైనన్ను మన్నింతురుగాక.

| | |
|---|---|
| 13—8—12<br>అన్నవరం బాపట్లతాలూకా. | ఇట్లు సుకవిజనవిధేయుఁడు,<br>వంగల చిన్నికృష్ణయశాస్త్రి. |

# సంపాదకీయభూమిక.

—(०)—

చదువరులారా!

మనహిందూదేశమందలి యన్ని భాషలలో యాంధ్రభాషనాకించుక వన్నెతగ్గియున్నదనే నెన్నఁదగు అయినను ప్రస్తుతము యాంధ్రభాషాభివృద్ధికొఱకు పెక్కుసంఘములు స్థాపింపఁబడి వన్నెదెచ్చుచున్నవి కాని మనభాషామతల్లిని తోడి భాషలతోననగా బంగాళి మరాఠి మొదలగు దేశభాషలతోను ఇంగ్లీషు ఫ్రాన్సి మొదలగు పరదేశభాషలతోను సరిపోల్పవలెనన్న యిట్టిసంఘంబులనేకములు స్థాపించి శతాబ్దములకొలది పూనిపనిచేసినఁగాని సమానముకానేరదు కావుననే మేమును అట్టి యాంధ్రభాషామతల్లికి సేవఁజేయుట విధియనియెంచి మేమీగ్రంధమాల నెలకొల్పిపాటుఁబడుచున్నారము కావున ఆంధ్రపుత్రులందరు మాకుఁదగుప్రోత్సాహ మొసంగెదరుగాక. మఱియు నీగ్రంధమునుగురించిన విశేషములెవ్వియునేఁ దెల్పుటకంటె చదువరులేయందలి రసాస్వాదనంబు గ్రహించెదరుగాత.

13—8—12 }
ఇనగల్లు. }

ఇట్లు,
ఆర్. వెంకటప్పయ్య.

# బుధకుమారచరిత్ర.

## ప్రథమాంకము.

---

(నాంది ప్రవేశము.)

ఉ. శ్రీరమణీయ కౌస్తుభవి◆చిత్రరుచిం దిలకించితద్గతా
కారముఁ జాయగాఁ దెలియ◆ కాశిరియోర్తని మార్గాంగబుగా
నారసి లాలనోక్తిఁ బ్రియ◆మారగ నేర్పున బుజ్జగించు నా
హారపురీవిహారుఁడగు◆నచ్యుతుఁడీవుత మాకుశ్రేయముల్.

(నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశము.)

సూత్ర—ఔరా! యేమి యీయాలస్యము నాటకము ప్రారంభించు సమయమాసమీపించె. నటియింకను రాకయున్నది. యానాను గట్టినచీరెయే మరలఁగట్టుకొనుచుఁ బెట్టినసొమ్ములే పదిమారులు సవరించుకొనుచుఁ దిద్దినతిలకమే చక్కఁగా దిద్దికొనుచుఁ గొప్పవిప్పి చంపకొప్పుగాఁ జంపకొప్పువిప్పి కీల్గంటుగాఁ గీల్గంటివిప్పి జడగా నిటులనే కాలయాపనముఁ జేయుచున్నదికాబోలు స్త్రీలకదిస్వాభావ్యమే. యన్నియొక యెత్తగా నొక యెత్తన్నటులనద్దమొకటి నడుమకోతిరీతి నాడించుచున్న ముఖ్యముగా ప్రొద్దుబుచ్చుకొనుటకుఁ గారణమై యుండును. వేయేల నాలస్యమన్న యాఁడువారికొక యాభరణమేకాదా?

నటి—సుందరాంగా! యిదిగో నప్రతి వందనము. సేవకురాలను క్షమింపుము.

సూ—నవరత్నము లొకచోట నత్తగుల్ల లొకచోటనన్నట్లు మారిషుఁడూ మన మేళమునకుఁ దగినవాఁడు సమకూరినాఁడే ప్రణయకోపవతియని తెలియక భార్యాభయంకరుఁడుగాన నాపెను బుజ్జగించుచున్నాఁడు కాఁబోలు వాఁడింత వేళమీరినను దలఁజూపకున్నాఁడు.

పారి—భావ! యనుగ్రహింపు మనుగ్రహింపుము. రోగము రట్టుకాపురము కుట్టనక యాలుమగలు రహస్యకృతములైన సంగతులు వెళ్ళనాడుచున్నావా! యిక నీపరిహాస్యము జాలింపుము.

సూ—ప్రియురాలా, మీ రుభయులు పుష్పాంజలులు ఘటించి సామాజికుల కభిముఖులై నిరీక్షింపుఁడు.

నటి—ఆర్యపుత్రా, త్వచ్చిత్తానుసారముగ నుభయులము సభ కభిముఖులమై యున్నవారము.

సూ— గీ. వేదశాఖోప శాఖాప్ర ♦ విశ్రుతంబు
పరిమిళిత శాస్త్రసుమగుచ్ఛ ♦ భాసురంబు
పండితమిళింద కోకిలా ♦ భాషితంబు
సత్సభా కల్పవృక్షంబు ♦ సఖిరాగంటే.

సర్వశక్తిగల దేవుని ప్రార్థింప నారంభింతము. (మువ్వురు.)

శా. శ్రీరంజిల్లు విదర్భనన్నపురినాఁ ♦ డెన్నొండు నవ్వీట వి
శ్త్రారంబైన శిలాగృహాంతరమునం ♦ శ్రీరుక్మిణీదేవి యొ



య్యారంబారసి గుబ్బచన్నుగవపై ♦ యానందదాలింగన
ప్రారంభుండగు గోపినాథుఁడనుకం ♦ పన్నిమ్ముత్ర రక్షించుతన్.

(అని మువ్వురొక్కసారిగఁ బుష్పాంజలులు వెదజల్లుదురు.)

సూ—కలావతి, సకలకలావిదులు కోవిదులునగు నీసభాసదుల యభిప్రాయమును వచించితివా, యీనాటకులను సరసకవిరచితంబును సూక్తిముక్తామణి గ్రథితంబును నభినవంబగు నాంధ్రనాటకము నభినయింపుఁడని సభవారియాజ్ఞ.

నటి—నాయకా, సంస్కృత భాషయందు ప్రాచీన కవికృతములగు ప్రౌఢనాటకములెన్నియో కోటానకోలదిగ శోభిల్లుచుండ నాంధ్రభాషయని కోరుట కేమి హేతువు నవీనంబనుట కిదేటిరిత్త గోరిక 'బాణోచ్ఛిష్టంజగత్సర్వ' మని నీవెరుగకున్న వీరలెరుగరా.

సూ—నాయకీ, ద్రవిడభాష కూపోదకమువలె నతికష్టసాధ్య మాంధ్రంబంటివా గంగాజలములభంగి బాలురకైనను మిక్కిలిసులభంబు నవీనంబు.

నటి—మనోహరా, నవీనంబన్న సందియమెకాని యుక్తిప్రత్యుక్తులచే నేమి ప్రయోజనమున్నది. ప్రస్తుత కార్యసాధనమేమి యోచించితిరో శెలవిండు.

సూ—బుధకుమారచరిత్ర మను నాటకముఁ బ్రదర్శింతము.

నటి—ఆకథాసందర్భమంత రమణీయమా!

సూ—నిస్సంశయముగా సుహృన్హృదయాభిరామంబును సుప్రయోగంబును నిరవద్యపద్యగద్యాత్మకంబై యీసభ్యులకుఁ గర్ణరసాయనంబుఁ గల్పింపఁగలదని తద్దయు నమ్మియున్నవాఁడ

నటి—ఈనాటకమును రచియించిన కవియెవ్వఁడు.

సూ— గీ. కలఁడు శ్రీవత్సముని గోత్ర ♦ కలితవంగ
లాన్వయుఁడు వేంకటనృసింహ ♦ యార్యసూను
ఁడుభయ భాషావిశేషకా ♦ వ్యోక్తిమధుర
కృతివచోహారి వేంకట ♦ కృష్ణసూరి.

ఆకవివరుఁడు దీనినిరచియించి కృతకృత్యుఁడయ్యె.

నటి—బాగుబాగు కాలయాపనము కర్తవ్యముగాదు. సభికులు నాట్యదర్శనోన్ముఖులై యున్నవారు. మనమిక నాటకము నారంభింతము.

సూ—నాటకోపక్రమణమునకు ముందు నాట్యవిదులు కుశీలవులకు ఋతువర్ణన మత్యావశ్యకమని నక్కాణింతురు గావున వర్ణింతము.

నటి—ఋతుషట్కమందెయ్యదియని నిశ్చయించితిరి.

సూ—ఋతుసంహారమందు మహాకవి వసంతుడు కుసుమాకరుఁడుగనుక నగ్రగణ్యుఁడని వర్ణించెఁ. దదనుకూలముగ మన భాగ్యవశంబున నిదివసంతసమయము. నీవు గానవిద్యావిశారదవు. జాలమేల వసంతకాలమును వర్ణింపుచు నీనృత్యగీతాభినయనములందలి చమత్కారముం జూపుము.



నటి—చిత్తము.

లయగ్రాహి.

జుమ్మనుచుఁ దుమ్మెదలు ♦ గొమ్మకొన కోయిలలు
గమ్మియెల మావితల ♦ దిమ్ముఘటియింపం
దెమ్మెరలు వీవఁ బువు ♦ గొమ్మలు గదల్పఁ బజ్జె
కమ్మపువుఁ బొడిద్రువ ♦ నమ్ముత్రిజెలరేగం
గమ్మపిలు కాఁడలరు ♦ టమ్ములను గ్రుమ్మ నెద
నుమ్మలిక పిరికీరణులు ♦ సొమ్మసిలి నాత్రిల
న్నమ్ముద మొసంగెహృద ♦ యమ్మునకు నిమ్మెయిఁగ
నిమ్మగువసంతసమ ♦ యమ్ముగననింపై

సూ—ఓహోహో! యేమి యీసమయానుకూల వర్ణనము సంగీతమాధుర్యము.

తోటకవృత్తము. భాగ్యముజాలదె ♦ ర్భాల్లరగింపక
భాగ్యము నిచ్చువి ♦ రాగులకైన
న్నాగకులంబు ♦ భ ♦ ణంబెగయించుక
న్యోగముజూపు ♦ వి ♦ యోగితలంకక.

యింతీ, యింతియెకాదీ యభిరుచి మానవులకననేల తిర్యగ్జంతువులకు నదిగో మననాట్యశాలయందున్న గృహమయూరము నీనాట్యవైఖరిఁ గనురెప్పవేయక నిక్కినిక్కి చూడసాగె. నిదియే నాకు నిదర్శనము.

నటి — హాధా, పారిపార్శ్వకుని ముఖలక్షణంబు పరీక్షించినా యెట్లు వికాసహీనమైనదో.

సూ — సుదతీ, దంపతీ కలహానలము దావానలమై రగిలికొని మనోనాశంబేర్పఱచు వారిముఖకమలమెట్లు వాడకుండును.

నటి — నక్కకుజూచిన వారందరు వేటకాండ్రట. తమపరిహాస్యము నిలిపి యింకఁ బ్రకృతము నుగ్గడింపుము.

సూ — మారిషా, ధైర్యమవలంబింపుము మనస్తాపంబు వినోదమున గాని మడియదు తగుసమయమైనది. నాటకము ప్రారంభింపుము. తక్షణము కలహనాశనముఁ గావించెద లేలెమ్ము.

(తెగలో.)

ఓరిదుర్మదాంధా! యెవ్వఁడవురా నీవహోరాత్రములు ప్రతిదినము కంటవత్తిడికొన్నట్లు బరికింపుచు వల్లకీదండంబు వేణుదండంబుగాఁ జేపట్టి హరిస్మరణ కలహస్మరణగామార్చి యీపురూరవచక్రవర్తి పరిపాలించు త్రయోదశ ద్వీపముల నొప్పు ధరామండలంబెల్లఁ గలహమునకై వెతకివెతకి వేసారియుండి నేఁడెక్కడనో యొక్కకలహాంకురము గలదని చెవులారవింటి. దానిని నీవు చిదెపురుగువలెనహ మూలవినాశనము జేయఁబూనితివా చూడు నిన్ను భస్మీపటలముఁ జేసెద

నటి — (వడఁకుచు) దైవమా! యెవ్వఁడో మమ్ముభస్మీపటలముఁ జేసెదనను చున్న వాఁడార్యులారా రక్షింపుడు. రక్షింపుడు.



సూ — అబలా, వెరువకు; వెరువకు, బ్రహ్మమానసపుత్రుఁడగు నారదఋషి కలహాభోజనుఁడుగదా, యాతిండిపోతు మర్త్యలోకమంతయు శోధించి పాటిమీఁది దేవరకుఁ గూటిమీఁదనే దృష్టియున్నట్లెచ్చోటఁ గలహాభోజనముఁగానక నేను కలహానాశనము గావించెదననుటవిని తన్నిమిత్తమైన క్రోధమునఁ గడుపులోనుండి పొట్టకొఱకై యిట్లు దిట్టుచున్నవాఁడు. కడుపులోమంటగలవారు దిట్టకఁదీనింతుగా యీతిట్టుపోతు సంగీతవిద్వాంసుఁడు హనుమంతునియెదుటఁ గుప్పిగంతులు కొరగానిరీతి మననాటకము బూటకమగుచువాఁడు రాకమున్న మనము పోవుటమేలు రండు. రండు.

(అనినిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

శ్రీ

# బుధకుమారచరిత్ర.

## ప్రథమాంకము.

(నారదుఁడు ప్రవేశము.)

నార — కం. కలహాన్వేషణ మతినిల
గలయంగ్రుమ్మరితిని పురుషగన్నడెందున్
గలదంచు వింటినిచ్చోఁ
గలహాంకుర నాశకుఁడును గలిగెందోద్వోఁ.

ఋషుల జీవధనముఁ జెఱచువాఁడెవఁడురా. (దిశలు పరికించి) ఎవ్వఁడు లేఁడే! యిదిగో యింద్రజాలమూ, నాకుఁగలిగిన చిత్తవిభ్రమమా, శ్రీహరీ, శ్రీహరీ యెంతప్రయాసపడితిని ప్రతిద్వీపము నాద్వీపమునంగల ప్రతిదేశము. నాయాదేశమునంగల ప్రతిపట్టణము నాయాపట్టణములనేలు ప్రతిరాజన్యుని చిత్తవృత్తులఁ బరీక్షించితి నెచ్చోట నొట్టువెట్టినట్టు నేజేయు ప్రయత్నము కొనసాగదాయగదా! యేమి యీకాలమహిమ

క. విలువిద్యనేర్వరోభుజ
బలశౌర్యము లింకెనేమొ పటుశస్త్రాస్త్రం



బుల మహిమఁజెడెనొ శూరత
గలిగిన క్షత్రియులు యుద్ధకాంక్ష విడతురే.

మత్తమాతంగ తురంగ భటపుంగవాది చతురంగంబులనొప్పిన సేనాంగముతో రణరంగముననిలచి వెనుదీయకఁ బ్రతివీరులతోఁ బెనంగలేని యీనృపాధములు భూధవులన నీకుం దలవంపు గాదటే రత్నగర్భా!

శా. ధీరుల్బ్రాహ్మణులట్లు దీక్షగొని జ్యోతిష్టోమమంచగ్నినా
చారప్రక్రియ వేల్చి భూమి దివిషత్సంఘంబు మెప్పించియా
స్వారాజ్యంబొకవేళఁజొచ్చినను నిస్సారంబుగాకేమి హే
మారంభాదులు క్షాత్రవంతులని సన్మానింతురే వీరలన్.

వర్ణాశ్రమముల ధర్మలోపంబుఁ బొరయనీక వసుధాచక్రము వక్రీలీలఁ బరిపాలించు రాజన్యులే యాత్మధర్మపరిత్యాగమున కొడఁబడిరి. ఇస్సీ! యీధర్మపరాఙ్ముఖుల ముఖములఁ జూడఁదగదు.

శా. భేరీభాంకృతిభూనభోంతరము నిర్భేదంబుగావింపఁగు
ర్వారారిప్రవిముక్తహేతిశిఖవ్రాతంబు వారించి హుం
కారంబార నరాతివీర శిరముల్ఖండింపలేకున్నచో
వీరశ్రీముఖపంకజంబుఁ గనులన్వీక్షింతురే క్షత్రియుల్.

శూరులు పోవుదారిఁ బోవకఁ బెడదారిఁద్రొక్కిన యీభీరువులకు క్షత్రియదురభిమానంబేల? గాల్పనా. (అనికూర్చుండును)

[పర్వతమహర్షి ప్రవేశము.]

(స్వగతము) మామేనమామ నారదుండు నతని ప్రియశిష్యుండనగు నేనును మర్త్యలోకసంచారమునకు ముందెంతరహస్యకతమేదియైనను పరస్పరగోపనము జేయకుండువారమునియు డాచి

సవారు శాపార్హులనియుఁ బ్రతిజ్ఞఁ జేసికొంటిమిగదా! యిప్పుడీప్రతిష్ఠానపట్టణ వృత్తాంతమును స్మరించిన నాగుండియలు తల్లడిల్లుచున్నవబ్బా!

గీ. ఓరి! దుర్మదాంధ! యోరి! పురూరవ!
యోరి! క్రూరకర్మ! యోరి! పాపి!
విప్రవరులసొమ్ము విషమని యెన్నక
యపహరింపనీకు నర్హమగునే.

ఓరీ! నీధనకాంక్ష దగ్ధమైపోను. నిరపరాధియైన బ్రాహ్మణు నెంతబాధించితివిరా! యబ్బబ్బా! ధనమెక్కడఁ బాతిపెట్టితివో జూపుమని రాజకింకరులు పెడకేల్గట్టి కశాఘాతములనొప్పించుచున్న తరి యాచందంబుఁ బొడగాంచిన గిరాతకుడైన ఘోరుమని యేడ్వఁడా చక్రవర్తియైన నేమియున్న ద్వేషము బ్రహ్మద్వేషము కూడునా యీదుర్వ్యవసాయము సవిస్తరముగా మునుముందు మామామగారికి వినుపించి యాయనవలన వీనికి గర్వభంగముఁ గావించెద. (అని రెండడుగులువైచి) అదె మామామ వీణమీటుచుఁ గూర్చున్నవాఁ డిపుడెపోయిదెలిపెద (అనిసమీపించి) మాతులవర్యా! నమస్కారము

నార——శిష్యా! పర్వత! చిరంజీవ! చిరంజీవ! సుఖీభవ!

పర్వ——మామామగారు భూసంచారము ముగించినట్లున్నారే.

నార——స్వర్గమునకుఁ బోవుప్రయత్నమేకాని సంచారమం దవశేషమేమియు లేదు.

పర్వ—— కం. ఈమర్త్యలోకమేలెడు
భూమీశుల వర్తనములఁ బొడగాంచితివే
నీమనసోత్సవమగు సం



గ్రామోద్యోగముల నెచటఁ గంటివొ జెపుమా.

నార——బాలకా! యీయాదేశములననేల? నవఖండమండిత ధరామండలమంతయుఁ దిరిగితి. నృపతుల చిత్తవృత్తులు విమర్శించితి. యుద్ధసన్నాహ మొకటిదక్కఁ దక్కిన నడవడులెవ్వరియం దేమియుఁ గొరతఁబడకున్నవి.

పర్వ——మామా! యేమేమి? రాజన్యులనడవడులు, మనోమర్మములు లెస్సగా కనిపెట్టినావే.

నార——వివిధోపాయముల నుపయోగింపుచు నాశక్తినంతయుధారఁ బోసితి నాకెందును సందియము లేదు.

పర్వ——పురూరవచక్రవర్తికి రాజధానియగు ప్రతిష్ఠానపట్టణమునకు వేంచేసితివా?

నార——ఉ. కంటిఁ బ్రధానపట్టణముఁ గంటిఁ బురూరవసార్వభౌమునే
గంటి నిరాజ్యవైభవముఁ గంటిని వాఁడొనరించుభక్తిఁ జే
కొంటి సమస్తసత్క్రియల కుంఠితతేజు నియాత్మమర్మము
ల్గంటినిఁ దూష్యమాటఁ బొడఁగట్టదు నామదిభాగినేయకా

పర్వ——కటాకటా! యాదురహంకారి నేలనగ్గించెదవు.

నార——ఆతని దురహంకారము నీవేమి కనిపెట్టితివి.

పర్వ——బ్రహ్మద్వేష మొకటి చాలదా, వేయేల?

కం. మత్తిల్లి రాజ్యమదమున
నుత్తమగుణములఁ ద్యజించి యుర్వీసురుల
న్నొత్తిక శాఖాతంబుల
విత్తములు హరించుటిది వివేకమె మామా!

నార—హరి! హరి! హరీ! (అని చెవులుమూసికొని) ఇది యేమివింత? వినరానిమాట వింటిమి.

పర్వ—వింత యేమివింతయా సుయజ్ఞునివీపు కన్నులారఁ జూచినవారికన్నియుఁ దేటతెల్లమగు.

నార—ఆసార్వభౌముఁ డంతటి దుష్కార్యమున కేలపూనును.

పర—రాజు దలంచినఁ దెబ్బలకుఁ గరువా?

నార—నాయనా! యాసుయజ్ఞుండనువాఁ డెవఁడోయి?

పర్వ—ఆపురమునఁ గాపురముండెడి యొక విప్రకుమారుఁడు.

నార—బుద్ధిమంతుఁడాతఁడు కఠినశిక్ష నుపయోగించునా లేక యొకవేళ నాసుయజ్ఞుండు రాజవిద్వేషియై తదాదాయమందలి షష్ఠాంశమరుపుకొనదలంచినఁ గొట్టఁబోవునట్లు బెదరింపుడని పరిచరుల కొప్పగించెఁగాఁబోలు.

పర్వ—ఆబుద్ధిహీనుఁడు యుక్తాయుక్తము లెరుంగునా? సుయజ్ఞుఁడనువాఁడు యాగదక్షిణకై యూరూరఁ బల్లెబల్లెయుఁ గ్రుమ్మరిలి గృహస్థులవలన మున్నూరువరాలు సంపాదించె. నాసడి యెఱింగి శ్రోత్రియునియిల్లు ముట్టడించి సర్వస్వమునపహరించి నన్ను నిందించెనని విరచి కట్లు కట్టించి కఠినశాస్తిఁ జేయించెఁ గన్నారఁగంటి. రాజధర్మమును, స్త్రీధర్మమును దెలిసికొనువారెవరూ?

నార—శిష్యా! బుధపుత్రుని ప్రవర్తనము నీకు నింద్యముగఁదోచినను నామనస్సునకు నచ్చియుండలేదు. మఱుమాటాడకఁ ద్రిదశాలయమునకుఁ బోవుదమురమ్ము.



పర్వ—మాతులా! యావిప్రకంటకుని సార్వభౌమునిగాఁ బుట్టించిన పరమేష్ఠి ననవలెఁగాక! యాముష్కరుని దూషించినఫలమేమి? నేనింక సత్యలోకమున కరిగి వాని యౌద్ధత్యము నుడుపు నుపాయము నాలోచించెద.

(అని యిరువురు ఇరుగడలకు నిష్క్రమింతురు)

ప్రథమరంగము ముగిసెను.

---

## ద్వితీయరంగము.

—:(o):—

ఇంద్రునికొల్వు.

ఇంద్రుడు—సభికులు—దేవదూత.

ఇంద్ర—సేవకా! సురాచార్యునిచటికి రావింపుము.

సేవ—(చిత్తమని వెళ్లి) జాంబూనదసార్వభౌమా! యాచార్యులవారు విజయము జేయుచున్నారు.

ఇంద్ర—(సింహాసనముడిగ్గి) సురాచార్యా! వందనము. వందనము.

బృహ—అవిచ్ఛిన్నస్వర్గరాజ్యవైభవప్రాప్తిరస్తు.

ఇంద్ర—తమరీమాణిక్యసింహాసనము నధిష్ఠింపుడు.

బృహ—బృందారకులారా! యమందానందకందళితహృదయారవిందులై సుఖమున్నవారేకదా!

ఇంద్ర—గురుకటాక్షవీక్షణము లెడలేక శిష్యులపైఁ బ్రసరింపుచుండ మాకొక్కటఁ గొఱంతయగునా.

బృహ—తపోధనులారా! మీమీతపస్స్వాధ్యాయ బ్రహ్మచర్యవ్రతం
బులునిరంతరాయములైనిరంతరంబుకొనసాగుచున్న వేకదా!

(అందరు చిత్తముచిత్తమనుదురు.)

ఇం—శా. ఆచార్యుండవు నిర్జరావళికి నీ♦యాశీర్వచోలబ్ధవి
ద్యాచాతుర్యమునున్మహారాజ్యరమనా♦యందిష్టమైయుంటనీ
సాచివ్యత్వఫలంబునున్ము సుమన♦స్సంతోషమీరెండిట
న్వాచస్పత్యము బూనునీయెదుటని♦న్వర్ణింపనే నేర్తునే.

గురువర్యా! పెద్దకాలమునుండి యొక్కసందియము నాడెంద
ముం దవిలియున్నది. యాసంశయం బపనయింప నీకంటె సమ
ర్థుఁడు లేడు.

బృహ—సభకువచ్చి సందిగ్ధము తోచినచోఁ దీర్పక మిన్నకుండఁగ
రాదు. నీవేమియడుగ సమకట్టితివో సెలవిమ్ము

ఇంద్రు—జలంధరుఁడను రాక్షసుఁడు సోకుమూకలం బెక్కుమూ
కలు గల్పించుకొని యమరావతిపైఁ దాడివెడలి స్వర్గద్వా
రములు ముట్టడించె నక్కాలమందు మనము మేరుకందరము
లోఁ డాగితిమి. యారక్కసి ప్రతివీరు నిందుగానక మగుడి
పోవుటయు నదివిని యథాస్థానమునకుం జేరితిమి. యామా
యావివృత్తాంతమటమీఁద నేమయ్యెనోగదా.

బృహ—సురేంద్రా! సావధానచిత్తుండవై విను. మానిశాచరుండు
బ్రహ్మవరప్రసాది గావునఁ శివకేశవుల జయింపఁగోరి తొలు
దొల్త వారినగరముల నాక్రమించియే వచ్చె.

ఇంద్రు—ఔరా! యెంతసాహసికుఁడటమీఁది వృత్తాంతమేమి?

బృహ—అంతకుముందు వానిరాక నారదునివలన నాకర్ణించి మే



రుమహీధరముపై మానస్సరస్సున మునింగియుండిరి.

ఇంద్రు—అకటా! యాసూకరుఁడు త్రిమూర్తులనూ వెరపించినాఁ
డే తరువాత.

బృహ—బలవంతులగు నీవిరోధుల నిరువురఁ జయించినఁగాని త్రి
లోకరాజ్యలక్ష్మి నొల్లనని ప్రతినపట్టె.

ఇంద్రు—బ్రహ్మదేవునివరము దేవతలకెంత హానికరమాయెను.

బృహ—రత్నసానువందుఁ బ్రవేశించియును మారమారమణులాయ
సురునిం బొలియఁజేయు నుపాయమూహించుచుండిరి.

ఇంద్రు—ఆజలంధరునకువీరిగూఢవర్తనం బెటులఁ గోచరమయ్యెనోగదా

బృహ—అక్కరతోఁబోయి యాటక్కరి జడదారి యారక్కసికిఁగ్ర
మ్మర నిక్కకలుఁగరపి వచ్చెగా?

ఇంద్రు—ఔరా! నారదుని కలహాశాలితనము!

బృ—అసాధ్యుడైన యారాక్షసుఁడు మేరుగిరిని శృంగభంగము జేసి
మిక్కిలి కోపాటోపముతో మానససరస్సల్లకల్లోలమగునట్లుఁ
గుప్పించి దుమికి వెతుకఁజొచ్చెను.

ఇం—దేవరాక్షసయక్ష గంధర్వులచేతనూ వారి వారి దివ్యాయుధ
ములచేతనుఁ జావకుండ వరదానమునుగొన్న యారాత్రించ
రు నెటుల హరిహరులు వధించిరి.

బృ—శూలాయుధ చక్రాయుధములను మార్చుకొని నీటిలోనుం
డి వాడు వెలికి రానుంకించి తలయెత్తినపుడు చక్రాయుధ
మును శివదేవుఁడును శూలాయుధమును విష్ణుదేవుఁడును ప్ర
యోగించి తప్పకఁదలఁద్రెవ్వనేసిరి.

ఇం— అన్నా! హరిహరులు త్రిలోకకంటకునిఁజంపి త్రిభువనములకు నిర్భయంబొసంగిరి. దానవాంతకులన్న సార్థక నామధేయులు వారే.

ప్రతి— మంత్రిపుంగవా! యప్సరోబృందము దేవతాసార్వభౌముని సందర్శనార్థమునకు మొగసాలఁ గాచుకొనియున్నది.

బృ— త్రింశత్కోటి త్రిదశకోటీర మాణిక్యమరీచికానీరాజితాంఘ్రి నీరేజ, బిడౌజ, గంధర్వకాంతలు రాజదర్శనముకొరకు హజారమందెదురు చూచుచున్నవారఁట.

ఇం— వారలనిరాటంకముగా రప్పింపుము.

బృ— ప్రతిహారీ!

ప్ర— అయ్యా చిత్తము (అని వెళ్ళి అప్సరలతో ప్రవేశము.)

ఇం— సురామాత్యా! శ్రుతిసుఖంబుగనొక్క వీణాక్వణనము వినఁబడుచున్నది యీధ్వని విశేషమెవ్వానిదో యోచింపుము.

బృ— ఈమధురాలాపము మహతీనినాదమియ్యది నారదాగమనమును సూచింపుచున్నది.

ప్ర— (బయలాలకించి) దివిజవల్లభా! నారదమహాఋషి యేలినవారియాస్థానమునకే తెంచుచున్నాడు.

ఇం— గీ. మర్త్యలోకాధిపతులైన మానధనుల
గూఢవర్తనములుగ్రొత్త♦క్రొత్తలైన
వార్తలన్నియు నారదు♦వలనవింట
బహుళజన్మ చరితతపః♦ఫలముజూవే.

[నారదుడు ప్రవేశము.]

ఇం— మౌనిశేఖరా! యభివాదన మభివాదనము.



నా— కల్యాణమస్తు.

ఇం— తమరీరత్నపీఠము నలంకరింపుడు.

పం. చ. అమరమునీంద్ర నేఁడు భవ♦దాగమనంబునఁ జేసిపుణ్యతీ
ర్థములైనరయ్యె నాదు సుకృ♦తంబు ఫలించెఁ దపంబు పండెఁజి
త్తమునకు సంతసంబొదవె♦ దైత్యవిరోధము మాసెగేహదే
హములు పవిత్రమయ్యె సమ♦రావతి మీపదధూళిసోకి తా
నమలినభావమొందె నిమి♦షార్థములోపలనాకనాథ్నినై

నారదా! నీవు త్రికాలవేదివి త్రిలోకసంచారివి నీవెరుంగని రహస్యము నీవారయని మర్త్యరాజన్యులును తత్తన్మనోవృత్తులును లేవుగాన నేనొకప్రణామపూర్వకమగు ప్రశ్నఁగావించెద.

ఉ. వీరులెదిర్చిపోరిభుజ♦వీర్యమునందెగి సంగరావని
న్శూరులు వచ్చుత్రోవమును♦జొచ్చెదరిప్పుడొకండు స్వర్గముం
జేరదు శూరధర్మమునఁ♦జేరుదురధ్వరముల్ఘటించియా
కారణమేమి వీరవతి♦గా దొకొ మేదినిఁబంట్లు లేరొకో.

నా— సుత్రామా! ధనుర్విద్యాపారంగతులును సకలశస్త్రాస్త్రసంపన్నులు కదనకర్కశులు ప్రబలసేనాన్వితులును యోధానుయోధులు నానావిధయూథనిర్మాణ దక్షులగు యోధాగ్రేసరులు కోటానకోట్లుగలదు ధాత్రియు వీరరాజన్వతియగు.

ఇం— అట్లైన నిప్పుడొక్క సంశయంబు మగల నాహృదయమందునవీనముగనాటినది వర్తమానమందు మర్త్యలోకాధినాయకుఁడెవఁడు.

నా— కం. ఇలయనుదానికి బుధునకుఁ
గలిగినవాఁడబ్బుబుద్ధి♦గలవాఁడరచే

గలవాఁడు కలిమి బలిమియుఁ
గలవాఁడు పురూరవాఖ్య గలవాడనఘా.

వాఁడు శశాంకునకు మూఁడవతరమువాఁడు సర్వసర్వంసహా చక్రము నేక సితచ్ఛత్రాధిపత్యముగ సార్వభౌముఁడై యేలుచున్నవాఁడు.

కం. పదుమూఁడుదీవులందుం
జెదరక యూరేని యాజ్ఞ జెల్లుచునుండం
గదలరునోరు మెదల్పరు
కదనముఁదలపెట్టి బ్రతుకఁ గలరే రాజుల్.

ఇం— తపసిచంద్రా! క్షత్రధర్మమందభిమానవంతులైన రాజన్యులు స్వరాష్ట్ర పరరాష్ట్రవర్తనములను శత్రువుని వృద్ధిక్షయకాలములఁ గనిపెట్టి యెట్టిబలవంతులైనం బట్టి శాసింపంబ్రయత్నింతురు నీవేమతి చిత్రముగాఁ జెప్పుచున్నావే.

గీ. పదుగురొక్కపనికిఁ బాల్పడి యెదిరింపఁ
బ్రబలులైన నోటువడుపవచ్చుఁ
దంతుసంచయంబు త్రాడుగాఁ బెనగొనఁ
గట్టువడదె మత్తగజము దాన

జటిశేఖరా! పురూరవునికంటె నల్పులైనఁ జక్కనధరాధిపతులెల్ల నేలయుఁ దాసీనులై యూరకున్నవారు వారొకయ్యమున కుయత్నించినచోఁ దైవసహాయమేటికి సిద్ధింపకుండును.

నా— పాకశాసనా! యాపురూరవుఁడు లోకసామాన్యుఁడైన మానవాధినాథుఁడనుకొంటివా దేవతలకైనఁ దేరి చూడనలవికానివాఁడు వానికథాక యాకర్ణింపుము.



సీ. గట్టువిల్లొకచేతఁ బట్టు దిట్టండైన
బుధకుమారునితోడఁ బోరఁగలఁడె
క్రౌంచాద్రిభేదియుఁ గదనమం దెదిరించి
బుధకుమారునితోడఁ బోరఁగలఁడె
చండయై పారక బరశురాముండైన
బుధకుమారునితోడఁ బోరఁగలఁడె
కాలాంతకుండైన యాలమ్మునకుఁ
జాలి బుధకుమారునితోడఁ బోరఁగలఁడె

గీ. యాతఁడలుగఁడుగాకేమి యవని నెల్ల
జాపవలె జుట్టి తన పెడ చంక బెట్టుఁ
గ్రిమ్మి మోకాళ్ళ గొండలు గూలద్రోయు
నిక్క మీమాట జంభారి పెక్కులేల.

సుత్రామా! యాధాత్రీనేతకుంగల ధైర్యశౌర్యగాంభీర్యాదిగుణంబులిట్టివి సౌందర్యంబించుకంత వినుపించెద వినుము.

ఉ. కూడతలంపులేని మదకోకిలవాణియు నోరచూపులం
జూడనివిప్రయోష్టి మదిఁ జొక్కనిసుందరి గేరడంపుమా
టాడని యందకత్తె విరహార్తి వహింపనికల్వకంటియే
వాడనులేదు తన్నగరి వానివిలాసముఁ గన్నవేసురై.

మత్తకోకిల. సుందరాస్యవిశాలనేత్రుని సూనసాయకసన్నిభుం
జందనాగరుగంధవాసితు షండసింహసుమధ్యముం
గుందకుట్మలదంతశోభితుఁ గోమలాంగుఁ బురూరవుం
గందురేని యమర్త్యకాంతలు గాటమాతమిఁ జెందరే

తపోధికులును దత్సములును మర్త్యలోకమందెక్కడ నొక్కడు నాగానరాడింకొక్క సద్గుణంబెక్కువ గలదాతనియందు.

సీ. అడిగినచోనిచ్చు♦నడుగకుండిననిచ్చు
బ్రాహ్మణాకృతిగంటఁ♦బడినయంత
తపస్యానర్చనవేళఁ♦బడయకఁదనవారు
పెరవారనకశిక్షఁ♦బెట్టఁబంపు
పరదారపిత్రాప♦హరణమ్మెఱుంగడు
ప్రకృతిరంజనము నె♦ప్పాటువిడఁడు.
ప్రజకుఁదాగన్నట్టి♦ప్రజలనోమెడు
తల్లికంటెనెక్కుడుకని♦కరముఁజూపు

గీ. నెప్పుడీరాజె యీనేల♦నేలవలయు
ననుచునగ్గింపఁబొగడిక♦నందుగాని
మ్రోలనొక్కటి వెనుకకు♦బోయియొకటి
యాడునాడికఁజెందని♦వాఁడునమ్ము.

ఇం— భళి భళీ! యేమియీవార్తఁయత్యద్భుతముగా నున్నది.

గీ. ఏమినోమునోచె♦నోమహీలలితాంగి
పతిపురూరవుడుగఁ♦బడయఁగలిగెఁ
దల్లిదండ్రులెంత♦తపముండిగనిరొక్కొ
పేరునిల్పె బుధకు♦మారుఁడనుచు.

బృ—చ. భళి భళి యెంతవాఁడునర♦పాలురలోనఁబురూరవుండుదో
ర్బలయుతులంచుధాత్రి గల♦రాజుల నెందర నేనివిందువా
రలకిటువంటి సాహసము♦రాజ్యపదస్థితియబ్బదబ్బఁబో
యలతిగఁజూడహస్తిమశ♦కాంతరమైగనుపట్టునేరికిన్.

ప్ర— దేవరాజా! జోహారు జోహారు సింహద్వారమందెవ్వరో కుండలాలంకృతులగు మానవులిద్దఱు దేవయానములు డిగ్గితమద



ర్శనము పేక్షించియెదను కెదురు చూచుచున్నారు.

ఇం—ప్రతిహారీ! వారల నుచితమర్యాదలతోఁ దోడితెమ్ము.

[బ్రాహ్మణులు ప్రవేశము]

ఇం— గీ. పుణ్యమూర్తులార♦భూమిదేవతలార
యాగవిహితసౌఖ్య♦భాగులార
యమరపురికిమీర♦లభ్యాగతులరౌటఁ
దలపనన్ను ధన్య♦తమునిఁజేయ.

అనఘులారా భవదాగమనము మాగృహపావనము
మీరీపసిడి గద్దియలందుఁగూర్చుండుడు.

బ్రా—చిత్తము చిత్తము. (అనికూర్చుందురు.)

ఇం— రంభా! నాకభిముఖంబుగనిటురమ్ము

కం. చైనంబన్నిష్టోనుము
మానక యిరువదియునొక్క♦మారేటేటం
బూనికమైయొనరించెనుఁ
సూనాస్త్రునికేళినితనిఁ♦జొక్కింపఁదగున్.

రంభ—తమయాజ్ఞానువర్తినినై మెలఁగుదాన

ఇం— ఊర్వశీ నీవేల వెనుక నిలుచున్నదానవిటురమ్మా! మహామహునిఁ దేరిచూడుము.

సుగంధివృత్తము. పౌండరీకవాజిపేయ♦వైశ్వదైవకృత్యము
ల్నిండుభక్తిజేసినట్టి♦నిర్మలాత్ముఁడీతఁడే
యండజాతిధర్మశీలుఁ♦డర్థిదైన్యమోచనా
ఖండలక్షమారుహంబు♦గారవింపుగాఁగిటన్

నీవెనువెంటం దోట్కొనిపోయి చూసీతిబంధనవైచిత్ర్యమును గనుపరచి సతతము సురతసుఖానందసముద్రమున నోలలాడింపుము.

ఊర్వసి—సురేంద్రా! మనవి మనవి మిత్రావరుణమహర్షికి నొక్కదివ్యవత్సరమనురక్తురాలవు గమ్మని మీరుయొప్పించితిరి యది మొదలుకొని మీయాజ్ఞశిరసావహించి మెలగుచున్నదానవి పరీతముగ వీని నెట్లు పరిగ్రహింతును.

ఇంద్రు—మేనకా! నీవిటురమ్ము.

రెండవ—పాకశాసనా! నీకియ్యదలంపుగలదేని రంభనిమ్ము లేకున్న నాకెవ్వరక్కరలేదు.

మొదటి—దివ్యపురుషా! దేవతులకైన నాడితప్పుట మేరగాదు రంభనిచ్చితినంటివి నీవు మానధనుండవు వదాన్యుడవు మరొండుగాదిచ్చెదనని చెప్పియీకున్నవారు నిరయంబు పాలవుదురు.

రెండ—పౌండరీకవాజపేయములను క్రతువులకు సద్యోఫలితమురంభాసంభోగము తదితరము గాదు. నారంభను నాకిచ్చి సద్ధర్మమును గాపాడుకొమ్ము.

మొ—దుర్మతీ! యోర్వలేమిపరునియాలిపైనీకింతదురాశయేలరా.

రెం—ఎక్కడిపరుడెక్కడియాలు నాకెక్కడి దురాశ రంభనాసొమ్ము గాని నీసొత్తుకాదు.

మొ—నాకంటె నీవేమిటనధికుడవు.

రెం—ఆలక్కతయెక్కువలు పురందరునకే యెరుక మనకు మనసుకు మనసే సాక్షి.



ఇం—పుణ్యపురుషులారా! మీకు నాదులాడనేల భాండములు వేరువేరైనం దత్ప్రతిబింబితమైన చంద్రబింబమొక్కటియైనట్లుక్రతువులు వేరువేరైనం గ్రతుఫలంబు స్వర్గభోగము కాని వేరకాదు రంభచక్కదనము చేనించుకంతయతిశయించినను మేనక రంభకంటె నత్యధికురాలు విశ్వామిత్రునంతటి వానిని భ్రమింపజేసి యతని మన్ననవడసె నాప్రార్థన మంగీకరించి యీమేనకను స్వీకరింపుము.

రెం—(చిత్తమనును)

ఇం—అప్సరోయువతులారా! వీరలను మిక్కిలి సంతుష్టిబొందింపుడు రవిసౌఖ్యమందావంతయైన గొరంతవడినను మీకుమన్ననగలుగనేరదు పాలుమాలవలదు రేపటి ప్రొద్దుపొడుపునన న్నియు విచారించెదం బొండుపొండు ప్రతిహారీ యెవ్వడైన మద్దర్శనార్థంబిటకరుదెంచెనేని నేటికది దుర్లభంబని వ్రావ్యము మంత్రి (అనివెళ్ళుదురు.)

తోడనేకులు వారును.

ద్వితీయరంగము సమాప్తము.

---

తృతీయరంగము.

——(౦)——

ఊర్వశి కేళికాగృహము.

(ఊర్వశి కూర్చుండును.)

ఊర్వ—(స్వ) ఆహా నేడెంత సుదినము నారదుని శుభాగమనము దేవయోని విశేషులకెంత శ్రేయస్కర మా త్రిజగద్విహారి వలనంగదా దివస్పతిప్రముఖులగు సుపర్వులకు మనోల్లాసం

బును ప్రేలాశ్చర్యంబును గొల్పఁగి నానహిల్లైనన్గిరా వీరా ఖీవీసుండును మధ్యమలోకేంద్రుండును మానినీ మన్మథుఁడగు పురూరవుని వయోవిలాసంబును లోకవిలక్షణంబులగు శుభలక్షణంబులును సదాభరణంబులగు సద్గుణంబులును తాఁగన్న సంగతియని మహోన్నతంబుగ నెన్నికఁజేసె సుందరీ హృదయానంద సంధానవిశేషంబులగు నాయందకాని సౌందర్య చాతుర్యాది సంభాషణంబులిట్టివని శ్రుతిసుఖంబుగ విన్నచో ననసూయాది మునిపత్నులకైన నంగజోన్మాదంబు పొంగిపొరలి మానభంగంబుఁగావింపదే యోగినినైన విని భోగినినైయెదారనిల్ల దేవహవ్యానాబోటి యచ్చరబోటి కన నేటిమాట.

చం. బలియుఁడు వన్నెకాఁడని త♦పస్వి నచించెదదాదినుండి నా
వలపుపురూరవుండని లె♦వట్టిమగుల్లనియుంచె నాత్మలోఁ
దలచినగుండెజల్లుమనె♦దాలిమిదూలెవిరాళి హెచ్చెన
గ్గలముగ వానితో నెనయు♦కాలము భాగ్యమికెన్నఁడబ్బునో

పురూరవయను చతురక్షరములు పుష్పబాణుని జగన్మోహన మంత్రాక్షరములకెనయైయెమామకీనచిత్తమును స్వాయత్తంబుగావింపుచున్న విసూచీముఖాగ్రిమాకర్షించు సామర్థ్యమయస్కాంతమునకుఁగాక చర్మాతికేలగలుగు నీమాయాపటలం బేరీతిఁదొలఁగు హా! దైవమా.

గీ. తిప్పివైతమన్నఁ♦దిరుగదు నాబుద్ధి
నారదోక్తియందు♦నమ్మికయిడి
మరపుదెచ్చుకొన్న♦మరపురాదేమందు
వలపుమందు వేరు♦వానిపేరు.



పచ్చవిలుకాఁడను ముచ్చువాఁడు రాజపుత్రుని నామధేయము చౌర్యసాధనమగు నొకమచ్చుమందు చేసి చల్లినామనోధనం బపహరించలేకున్న నాస్వాంత మన్యాక్రాంత మేలయగును? హృదయమా! చిన్నమాటకే నీవింత యాసఁబూన న్యాయమా.

ఉ. పాటిదొలంగనేని నగు♦బాటగు నిప్పని నమ్మరాదు కై
లాటపు మానిమాటలను♦లాఘవమా సరివారు విన్న నా
రాటము నొందెదేల సుర♦రాజవశంకర వృత్తిమాని యొం
డేటికి దుష్పథంబు భజి♦యింపక శాంతివహింపు మింతటన్.

అవశ్యము బుద్ధిహీనతయు. నిదివరకే నన్నాశ్రయించినవి. వేశ్యనైపుట్టియు గులాచారము పరిహరించి స్వచ్ఛందవిహారముమాని మగనాలికంటె మిక్కుటముగాఁ బరాధీనవృత్తి ననుసరించి ప్రవర్తించు నాబోటిబేల యేలోకమందైనఁ గలదా! లేదు లేదు.

ఉ. ఒక్కని మూలగేహమున♦నొక్కని స్నానగృహంబునందు వే
రొక్కని వంటయింట మరి♦యొక్కనిఁ బుష్పవనంబులోన నొం
డొక్కని నాట్యశాల నిక♦నొక్కని మంచముక్రిందనుంచి యొ
క్కొక్కనితో రమించుటకు♦లోచితధర్మము వేశ్యకాంతకున్.

చ. ఒకనికి గుబ్బపోటు మరి♦యొక్కనికిం జడకుప్పెవ్రేటు వే
రొకనికి గన్నుగీటు వెస♦నొక్కనికి న్మనిపంటికాటు లొం
డొకనికి కౌగిలింత మరి♦యొక్కనికిం గిలిగింతఁజూపి న
మ్మికఁజెడనీక సందరకు♦మెప్పుఘటింతురు భోగభామినుల్.

ఆహా! విధికృతము గడువ నెవ్వారితరము.

ఉ. ప్రాయఁపుఁ జిత్తరుల్గొమరు♦ప్రాయఁపుఁ జక్కనికోడెకాండ్రతో

రేయింబగళ్లుం గూడి విహరింపఁ దిగుల్వాసి సాటివారిలో
నీయెడఁ దిక్కుమాలిక్రియ నిమ్మ్రానియాకకులోఁ గియుండఁగాఁ
జేయఁడె వన్నెవ్ధాతముడ సింగముపాలిటి లేడికై వడిన్.

యపూర్వదాంపత్య మకాలమృత్యువలు,

కం. భోగినికత్వంబెరుగని
యోగికినను జాయ గాని యోగించెను హా
భోగినికి వృద్ధపతుసం
యోగంబు న్బంధమరణ యోగముఁ గాదే.

అనుకూలపురుష సాంగత్యములేని స్త్రీజన్మ మొకజన్మమా మదవతికిఁ జమురుపాని గదియుంటకంటె విషశస్త్ర పాషాణాదులచేత నాత్మహత్య నరకహేతువని జంకక చచ్చుటయే లెస్స. ఈసులభోపాయము దురవస్థఁ (బాషించునప్పుడు మత్కాంతలకును ధరత్సలామలకమెయ్యుండు దైవమేల మ్రాకది లభింపనిచ్చును.

మ. విరహోద్రేకము బాధజంబుత్తలపు లేచీకధంబంబు దు
స్తరవేహాంబు స్సముద్రపూరదుఃఖును కటైవాడగా నీదుచుం
దరియొక్కింతయుఁ జేరఁజాలక మన స్తాపంబుతోఁ గుందు న
చ్చరపుంబోణియు మృత్యుదేవతకు నిస్సారంబుగాఁ దోఁచదే.

ఉ. ఎన్నఁడు వచ్చునో ముందుఁ బ్రియుఁ డెన్నఁడు గన్నులంగందుఁ బ్రేమచే
నెన్నఁడు పైకొనరెగలభి యేరచెను తోఁ వగనబ్బునందు, నా
కెన్నఁడు డెందమందు మరు లేచిన యీవిరహాగ్ని డిందు, నిం
కెన్నఁడు వానిబొండెఁగల సేమునియంధును దైవచేష్టకున్.

లోకోత్తరగుణాకరుండవనియు మహానాకారుండవనియు ను



శ్లోకురుడ్వవనియు సాకల్యముగ నీపోకలెల్లనాకర్ణించి నీకై భ్రమసి నిను స్వీకరింపలేక వ్యాకులత్వమునఁ బరితపించు నీకోకస్తనికి మణిమయాలంకరణము లేల? ప్రఫుల్లమల్లికావల్లరీసల్లలితధమ్మిల్లబంధమేల? భుగభుగాయితకస్తూరీ గంధసారచందనవిలేపనంబేల (అని భూషణములు దీసివెచుచు) మారాకారా! సుకుమారా! బుధకుమారా!

(అని మూర్ఛిల్లును.)

(ప్రవేశము. తిలోత్తమ.)

తిలో—సఖీ! చంద్రముఖీ! యూర్వశీ! యుత్తమగుణరత్నరాశీ!

శా. అక్కా యోయున్నవైతి. లెంధర్వగీతో హాస్యంబుకై డాగితో
నిక్కం బావలియగ్నినో కాదో యనుచు నిన్నివిట్లున న్నెచదో
యిక్కాపట్యముఁ బూనసాయమ్మగునే యేలాతినేయయ్యోనా
దిక్కెవ్వాడిఁక నైన క్రాధగధక్తే దివ్యాంధనారత్నమా.

ప్రతిభవన శుద్ధి యుదియుంతయు నాగ్ర్యయమే చల్లకువచ్చి ముంతదాపనేల? లోపలి సౌధమున కేగినఁ నందే విశదమగును. (అని సమూపించి యూర్వశినిఁ జూచి)

దోధకవృ. ఆడవెముచ్చట లంగజుఘోటి
చూడవెనన్నిటు సొంపుల పేటీ
వేడినమాటలు వీనులనాటన్
వీడవెపంతము వేలుపుబోటీ.

(ఊర్వశి విరహమునఁ బొరలుచుండును.)

చెలియా! యూర్వశి నావంకకిటు దిరుగవమ్మా నీచెలిమికత్తెను నేను కన్నెత్తిచూడవమ్మా! పల్కవేటి కలుకటమ్మా? (అని

యూర్వశిని స్పృశించి) అబ్బా! శరీరమెంత క్రాగుచున్నది. (స్వగతము)

ఉ. మాడెను మేనుతీగెరుచి ♦ మాసెను మోవియు మోముదమ్మియుం
న్వాడెను గన్నుదామరలు ♦ వైఖరిదప్పెను ముద్దుచెక్కిళుల్
ల్వేడిమిమించె నూర్పులకు ♦ వెట్టతనంబువహించి బాష్పము
ల్వెడియుచున్నదోయి కభి ♦ షేకమొనర్చెడి నేకధారగన్.

మాయప్పను సులభకోపనుఁడగు శాపాయుధుఁడు చేపట్టియుండ నీవియోగావస్థయెక్కుడిది చూడఁజూడ నీపాటంతయు విప్రయోగమును సూచింపుచున్నది. (ప్రకాశముగా)

గీ. ఎవఁడు నీమానధనము హ ♦ రించినిన్ను
దుంటవిలుకాని పెనుబారిఁ ♦ ద్రోసిపోవ
విరహవారాసి నీదెదో ♦ వెత్తినగుచుఁ
జిత్తముసడావ కలవానిఁ ♦ జెప్పుమబలా!

(అని కూర్చుండబెట్టును.)

ఊర్వ—(తిలోత్తమను కౌఁగలించుకొని)

స్రగ్విణివృ॥ వింటిరాసామిని ♦ న్విన్నచందంబుగా
గంటినీరూపునా ♦ కంటికందంబుగా
నంటుకాఁడబ్బెనా ♦ కంటినేఁడొంటినా
జంటలైయేలరా ♦ జాలమింకేలరా.

తిలో—మదవతీ! నీకు మదనోన్మాదము తలకెక్కినది. ఎవ్వాని మూలకమ్మిగి నీవెఱితనంబలవడెనే, స్త్రీయా, పురుషుఁడా, యని యూహింపక పైవడ నుంకింపుచున్నావు. నీతోబుట్టువును తిలోత్తమయనుదాన నేను.



కం. మగువను వలచిన మగువయు
మగవాని భ్రమించునట్టి ♦ మగవాఁడు చతు
ర్యుగ సంఖ్యాన్వితమగు నె
జ్జగమందైనను గలారె ♦ చర్చింపంగన్.

కామాంధులు యుక్తాయుక్తవివేకశూన్యులనియు నిర్భయము నిర్లజ్జయు వారిసొమ్మేనని వాడుక యొకటికలదందుకు నీవప్రత్యక్ష ప్రామాణ్యము.

ఊర్వ—(కౌఁగలి విడచి.)

ఉ. చెల్లెల గల్లమాట లనఁ ♦ జెల్లునె నాహృదయంబెరుంగవే
యుల్లసమాడనీకు మన ♦ సోత్సవమయ్యెనె వాపిదప్పెనే
యిల్లటపల్లుడట్ల ముని ♦ యేనొకపెండ్లముభంగి నుండ నీ
కెల్లిదమాటగాక గత ♦ మెయ్యది? యీవిరసోక్తులాడఁగన్.

తిలోత్తమా! నీయాగమనము నాహ్వానమందలి వాచాలత్వమునన్నియుఁ గోచరమైనవి నాటకాభ్యాసమందున్న పాటవముఁ జెడునని యోరకంటంజూచుచు నూరకుంటినిగాని నాచిత్తవిభ్రమముచేతఁ గాదు.

తిలో—పాటలాధరీ! యానాటకమున కేమనిపేరే? విద్వాంసునిచేత రచియింపఁబడియె.

ఊర్వ—అది భరతాచార్య విరచితము. లక్ష్మీవిలాసమను పేరిడి యుపాధ్యాయుఁడు రహస్యముగ బిలచి నాకొసఁగినాఁడు.

తిలో—అందున నేయంకమందెన్నవభాగమునభ్యసించుచుంటివి.

ఊర్వ — ద్వితీయాంకమందు శుద్ధవిష్కంభమునకు ముందు స్త్రీవిరహము నభినయింపుచుంటి.

తిలో — ఆకథకుఁ గథానాయకుఁడెవ్వఁడు?

ఊర్వ — (పురుషోత్తముఁడనఁబోయి) పురూరవుఁడు (అనును.)

తిలో-ఉ. అన్నులమిన్న నిన్న సుర♦లందరువిస్మయమొంద నారదుం
డెన్నిన యాపురూరవ న♦రేశ్వరుపైఁదలఁబూని నీమనం
బున్నది బొంకనేల పురు♦షోత్తముడంచిటు పిల్లిపాలకైఁ
గన్నులు మూయనేవగిను♦గానరె లోకులుపుట్టుగ్రుడ్డులే.

కం. కాచిన గుమ్మడికాయలు
దోచుక కొంపోవునట్టి♦దొంగ యెవఁడునా
యాచకతన భుజములు చే
సాచి నివురుకొనిన మ్రుచ్చు♦చందంబయ్యెన్.

అనుమానముమాని నీమనోభీష్టమును వినుపింపుము.

ఊర్వ — తరల.

అనుభవింపుచు మర్త్యమేటికి♦నాలకింపుము నాజ్మన
స్తనువులొక్కటఁ జేర్చిచెప్పెద♦దైవసాక్షిగ నా వెత
ల్వాని పురూరవచక్రవర్తిని♦వెఱ్ఱినై మదనాగ్నికిం
ధనము పోలికవానికై పరి♦తాపమొందెదఁ గోమలీ.

ఈరహస్యంబెవ్వరికిఁ గర్ణపథంబు సోకకుండవలయు నీవేమ్మైనఁ దులువతనం బలవరింపఁదలచితివేని నాయాశ వదలుకొనుము.

తిలో — కం. నేనను నీవను భేదము
మానసమున నెంచెదీవు♦మామక పంచ



ప్రాణంబులలో నీవొక
ప్రాణంబని నేనలంతుఁ♦బర్వేందుముఖీ.

నగజయాన! ఈసంశయము విడువు. వరుణకిరణజాలముల నంతరిక్షముఁ జెవురింపఁజేయుచు నస్తాచలమస్తకవిన్యస్తమైనబంగారుబొంగరమోయన లోకబాంధవుఁడు గెంపారుచున్నవాఁడు.

ఉ. అండజయాన సూర్యుఁడప♦రాంబుధిఁగ్రుంకుటకుబ్బి మీఱియు
ద్దండతఁ గ్రుంకువల్వ విడలి♦దారొక్కచో యల్లనఁజిమ్మచీకటు
ల్మెండుగఁదోప మాపులను♦మిత్రవిరోధులఁగూల్పఁ జాల్పన
న్మండఁ దొడంగెఁ జూడు మన♦సుందిరమందలిరత్నదీపముల్.

సాయంసమయమిది. నీవింక మిత్రావరుణమహామునిపాలికిం బొమ్ము. (అని తిలోత్తమ నిష్క్రమించును.)

ఊ — ఉ. వాడలవాడలం గలుగు♦వారవధూటలకంటె మేటినా
జోడగు రంభ పంచశర♦సుందరవిగ్రహుతో రమించునే
నాఁడెటువంటిపాపమొక♦నాతికినై యొడిగట్టుకొంటినో
వేడుకకత్తెనయ్యు ముది♦వెంగలిపొత్తుకుఁబోవుదక్కటా.

(అని ఊర్వశి నిష్క్రమించును.)

తృతీయరంగము సమాప్తము.

---

## చతుర్థరంగము.

—:(o):—

తపోవనము.

[ మిత్రావరుణముని ప్రవేశము ]

మిత్రా — వనమయూర వృత్తము.

జారులును జోరులు వి♦షాదము వహింప

స్వైరిణులకోర్కె లోక♦సారిగ ఫలింప
నీరధియుఁబొంగ నలి♦నీగణముగ్రుంక
దారలు హసింప హిమ♦ధాముఁ డుదయించెఁ.

ఉ. చుక్కలు రాజుకాంతలకి♦శుభ్రితరాభ్రము మేలుకట్టు; లో
చక్కిదిగంతరాళ మొక♦జాలరుమంచము, గాడ్పుపీవెన
ల్మొక్కలిగాయు వెన్నెలల♦మెత్తనిపానుపుగా నమర్చి, ప్రా
గ్దిక్కను పణ్యకాంతఁ దమిఁ♦దీరఁ బెనంగెడుఁ జందమామయున్

నిశాకరుఁడు నేనీచకోరరాజునను గర్వమున సచ్చక్రిముల జెరుపుచున్నవాఁడు తమ్ములతోఁ బగయూని యక్కయిల్లు విరుగఁ ద్రొక్కిన నిర్దయున కిదియొక లెక్క...

చ. పొఱుగున మేత మేయుతరిఁ♦బ్రొద్దుతటాలునఁ గ్రుంకఁ గూటికై
పఱువులువారి నల్లడలఁ♦బర్వినచీకటిఁ ద్రోవఁ దప్పియొం
డొఱులెడబాసి యాలుమగ♦లొక్కటినొక్కటిఁ గానఁ గాన లే
కఱయుచుఁ జంటకైమిగుల♦నారటమొందెడుఁ జక్రవాకముల్.

ప్రాణికోట్లకన్నిఁటికి సహచరవియోగ దుఃఖము సామాన్యమా యతిఖిన్నతకు సావాసము ముఖ్యకారణము దానికి ప్రేమానుబంధమైనయాశాబంధన మొకయాధారము దాని గట్టితన మేవస్తువునకు లేదా? శాపాగ్నము ప్రేమతోఁ బెరుచుకొని యెట్టిధీరుని మనస్సును హరించును.

ఆ. వె. ఉడుగణంబులున్న♦నోషధీశుండున్నఁ
జంద్రకాంతమున్నఁ♦జకోరమున్న
వలపుటింతినాదు♦వద్దఁ జేరఁగరాని
నాటిరేయి దుర్ది♦నంపు రేయి.



ఇంతవరకు నాకాబల నాకడకుఁ గాక నిరాకరించుటకు సురలోకమ దేమి ఘనకార్యమున్నదో తెలియదు

సీ. ప్రేమించి సురరాజు♦పిలిపించెనందున
 స్వర్గాధిపత్యంబు♦నమసినట్టె
గంధర్వుఁడెవఁడైనఁ♦గామించెనందున
 గరళంబుఁ దినుబుద్ధిఁ♦గలిగినట్టె
త్రోవరాకాసి యె♦త్తుకబోయెనందున
 మృత్యుదంష్ట్రాగ్రంబు♦మీటినట్టె
పగఁబూని యెవఁడేని♦బంధించెనందున
 త్రాచును ముంగాలఁ♦దన్నినట్టె

గీ. మత్తపశ్శక్తి ననవద్య♦మహిమ నెరిఁగి
వారలేలొకో దాల్తురీ♦వైరవృత్తి
మగువ నేనమ్మరాదెట్టి♦మంచినతికి
క్షణముకొక బుద్ధిగలదండ్రు♦శాస్త్రవిదులు.

ఆడవాండ్రు సహస్రఖులైనం బారపెట్టుదురు. మదోన్మత్తుల కేమియొకక ప్రాజ్ఞులైనవారలకన్నియు హృదయలిఖితములే.

కం. తాపసులకు భూపతులకు
శాపము శరమండ్రు దుష్ట♦సంహారకముల్
భూపతి శరలక్ష్యము జెడుఁ
దాపసి శపదంబు జెడునె♦త్రైలోక్యమునన్.

కం. ఏరమణి యెట్టిబోధన
లీరమణికిఁ గరపెనొక్కొ♦హితమంచుం దా

నీరేయి రాకయున్నది
నారాయణుఁ డెఱుగుఁ దాని♦నడవడులెల్లన్.

అందియల సందడియుఁ గిలుకుమెట్టెల యలుకుడును జెవి సోకుచున్నది. మలయానిలము మగువపొలుపుఁ దెలియవీచెను నీ యర్ధరాత్రమున నూర్వశికంటె వచ్చు పెరవారెవ్వరు?

ఊర్వ—(ప్రవేశము.) మునినాథా! నమస్కారము.

మిత్రి—ఎవ్వఁడురా యక్కడ?

ఊర్వ—భవత్పరిచారిక నూర్వశియనుదాన,

మిత్రి—సౌభాగ్యవతీభవ. ఓరా! యేమి కూరుకుపాటులు గన్నులు మూసికొనిపోవుచున్నవి. కల్యాణీ! యిప్పటి కాలపరిమాణమెంత?

ఊర్వ—యామత్రయమునకు రెండుగడియలపై నరగడియతక్కువ.

మిత్రి—ఏదియెట్టైన నర్ధరాత్రము మించినదా లేదా?

ఊర్వ—అర్ధరాత్రము నించుకంత మీరినది.

మి—ఉ. ముద్దులబిడ్డ లేచుచుచుఁ♦బోరడ నిద్దురఁ బుచ్చుచుంటివో
పెద్దలకత్తమామలకుఁ♦బ్రీతిగ సేవలొనర్చుచుంటివో
వద్దఁబరుండి నీమగని♦వాంఛితముల్నెరవేర్చుచుంటివో
యద్దమరేయిదాక నమ♦రావతినుంటివదేమొ చెప్పవే?

ఊ—కం. అభినయము నృత్తగీతము
లభినవలావణ్యవతుల♦కభ్యాసముకై
శుభలగ్నమంచు నేఁడొక



సభనుండిరి భరతశిష్య♦సంఘములెల్లన్.

కాలహరణంబున కిది కారణ మిందుకుఁ జంద్రాగ్నులు సాక్షులు.

మిత్రి— లలితపద వృత్తము.

పనిఁగొని యేడ్వురు♦భార్యలతోఁడ
న్మునులు ప్రదక్షిణ♦ముల్వాచరింప
న్మునిసతులంగని♦మోహముఁ బూనెం
జనునె హుతాశను♦సాక్ష్యముఁ గోరన్.

స్వర్ణస్తేయులు సర్వభక్షకులు రాత్రించరులు గురుద్రోహులు పరదారాపరాయణులు సాక్ష్యార్హులా, వారి వికటాలాపము లెవరైనా విశ్వసింతురా; పూజామహాత్సవమని బొంకితివే యనృతమాడిన నతికియుండవలయు.

ఊ—ఉ. ప్రబ్బిన వేట్కఁ గాంచితి శు♦భంబని పిన్నలు పెద్దలైనవా
రుబ్బుచుగానుకల్గొని మ♦హోత్సవమున్గొనియాడి రెంతయుం
దబ్బరయంచు నెంచెదవు♦తథ్యముగానమి నేవచింతునే
బెబ్బులితోఁడ జంబుకము♦భీతిమెయిన్ బరిహాసమాడునే.

మునీంద్రా! నాయహాలస్యము విషమై మీకు నామీద నప నమ్మిక గల్పించినది. చంద్రుఁడు విదియనాఁడు గనుపింపకున్నఁ దదియనాఁడు తానై గనుపింపఁడా. (అని పాదములొత్తబోవును.)

మి—చం. అడుగులనొత్తదేల వల♦దంబుజలోచన! నాదుపాదము
ల్విడువిడు వేశ్యవయ్యునొక♦లేశమెఱుంగవు కారుకానలో

నిడుములకోర్చి యెండలకు♦ నెంతయుఁ గాలికిఁ దూలి వానకుం
దడసి తపంబొనర్చు జడ♦దారుల కేటికి గ్రామ్యధర్మముల్.

ఊ.—ఉ. మాటికిమాటికిన్మనసు♦మన్మథుఁడు లెత్తినచించెదీవు మో
మాటముదక్కి నట్టియను♦మానముమానసమందునాటనీ
మాటలు వేయునేలనభి♦మానముబోయిన వెన్కఁ బ్రాణమిం
కేటికి నీకుఁగాని తను♦వేటికిఁ గాల్పనె మానిచంద్రమా!

భాసలెన్నం జేయుమన్నఁ జేసెద నీసంశయము విడువుము. (అని పీడెమివ్వబోవును.)

మిత్రా.—(లాగుకొని) క. ఆకులుఁ గాయలు నమలుచు
నేకలమ తపంబుసలుపు♦ఋషియని మాకీ
యాకులుఁ గాయలుఁ దెచ్చితొ
కోకిలకలవాణి కుసుమ♦కోమలపాణీ.

(అనిసుగంధవస్తువు లాఘ్రాణించి నేలజల్లును)

మాయలాడీ యిదివశీకరణ చూర్ణము నీవశ్యౌషధములు నా ముందటఁ గొరగావు నిన్నుశిక్షింపక విడుము.

ఊ.—ఉ. కోరినయింతిపైన సమ♦కూరినఁ నేరము లొక్కనాటికి
న్నేరములట్లదోచవవి♦ నేరుపు పెంపునఁ గూర్మి పెంపున
న్గోరినయింతిపైన సమ♦కూరినకూరిమి దూరమైనచో
నేరుపులైననప్పటికి♦ నేరములై కనుపించు నేరికిన్.

మహాత్మ గల్ల నిజములుఁ గానకయే వెదజల్లితి వవియై లేయజాతి ఫలపత్రప్రసూనంబులు వశ్యౌషధమని వాదించెద లెందున మీ సందియముఁ దీర్తును.



మి.—కమలవిలసితస్మి, మదవతిపలుకులు♦మధువును మించు
న్మదితమనము విష♦మును మరపించు
న్మదమొదవును విన♦ మొదటివిస్మృత్యు
ప్రదమయితుదగను♦పడుఁబరికింపన్.

విషగర్భపయోముఖ హేమకుంభమువంటిదానవు ద్రోహీ! నిన్నుఁజూపుమాపి మీకులమంతయు నిర్దోషముఁ గాపించెదఁ జూడు నా సుప్రభావము.

ఊ.—సీ. ప్రథితతపఃప్రభావమున ధాత్రీసురు
లమరులకంటెన♦త్యధికులయ్యె
హుమ్మంచునొకఁడు మ♦హోగ్రరోషంబుతో
నంబుధినాపోశ♦నంబుఁ బట్టె
మేరుభూధరముతో♦ మెండొడ్డిఋనుడాయు
వింధ్యాద్రినేలకు♦విరుగఁద్రొక్కె
మాయావిశారదు♦మానిమాంసాహారు
వాతాపిమ్రింగియు♦ల్వలు శపించె

గీ. నలగిదండకవన మొక్క♦డగ్నినొసఁగెఁ
దృణము మేరువు మేరువుఁ♦దృణముఁ జేయు
నట్టి మీసాంప్రదాయము♦లరసియరసి
యెత్తెరింగియునీకేటి♦ కెగ్గొనర్తు.

యెంతవేడికొన్న నీదీనురాలిపైఁ దాక్షిణ్యముఁగలుగకున్నది యేమిసేయుదు.

మి.—ఉ. శుభగుణుఁడైన శాశ్వితయ♦శోధనుఁడైన సురూపియైన స

ద్విభవసమేతుఁడైనహరి♦విక్రముఁడైనరతీశకోటిస
న్నిభరుచిరాంగుఁడై నరతి♦నేర్పరియైననిజేశుఁబుచ్చియా
యిభగమనల్వరింపుమను♦హీనుని మోహావిచేష్టితాత్ములై.

ఇందుకు నీవప్రమాణము ముంజేతికంకణమునకద్ద మేటికి?

ఊ—గీ. పోరుఁజెడుసేయుజనులకుఁ♦బొందులాభ
మందుగానవృధాకల♦హంబువిడచి
తప్పొకటినిర్ణయించి♦తధ్యంబనాదు
మనమునిశ్చింతముగఁజేయు♦మనఘచరిత.

మి—ఉ. ఎట్టిటునిమతంబువచి♦యించినతప్పనునఃప్రియంబెపో
యట్టిదెసాహసంబుహరి♦ణాక్షికిఁబుట్టినకోడ వెన్నతోఁ
బెట్టినవిద్య గానిటు♦ప్రేలితివీవుసుసంశయింతునే
కుట్టినవృశ్చికంబెయగుఁ♦గుట్టకయుండినఁగీట మేకదా.

జగజ్జితా! నీదుర్వ్యవసాయమంతయు యోగదృష్టినాద్యంతముగఁబరిగించితి సముఖమున రాయభారమేల సుధర్మాసీనులగు సునాశీరప్రముఖులైన బర్హిర్ముఖులకడకు నిన్న నారదుండు రాలేదా; యాసుపర్వమునిని సన్మానించి పురందరుఁడు మర్త్యలోకపువృత్తాంతమేమనియడుగలేదా; యందునకత్తపస్విపుత్రారి కతిచిత్రముగ నిలాకన్యయందుబుధున్కుంబుట్టినవాఁడు మన్మథమన్మథుండనియుసార్వభౌముండనియు రూపయౌవ్వనవిలాసవంతుఁడనియునప్రతిమప్రతాపుఁడనియు నగ్గింపలేదా; యాకలహకారిమాటలునీమనసునునాటి

సుకాంతివృ నరాధము.

న్పురూరవు



న్వరింపవో
సురాంగనా.

సీ. దంభోళివ్రేటుకు♦ధారాధరంబెంత
యాసారవృష్టికి♦నబ్జమెంత
కంఠీరవమునకుఁ♦గంధగజంబెంత
గరకంతుదృష్టికిఁ♦గాముఁడెంత
కౌక్షేయకమునకు♦వృక్షరాజంబెంత
గరుడతుండాహతి♦కురగమెంత
ధూమకేతనునకుఁ♦దూలరాసియునెంత
మరుదుద్ధతికినిఁ గా♦ర్మబ్బులెంత
గీ. నాకు నీవంత నీమనో♦నాథుఁడంత
తరుల తాదికవ శ్యామ♦ధంబులంత
మంత్రతంత్రంబులంత నీ♦మాయలంత
పాదగుంజూపు మీవింత♦పణ్యకాంత.

మనుష్యుని భావించితివిగావున మానుషాంగనవై మర్త్యలోకమందుఁ బడుము. (అని శపించి) (అదృశ్యుఁడగును.)

ఊ—(మూర్ఛిల్లును.)

చతుర్థరంగము ముగిసెను.

---

ప్రథమాంకము.

పంచమరంగము.

—:(o):—

(ప్రవేశము—రంభ—ఊర్వశి—తిలోత్తమ.)

తిలో—గీ. కందుజెందని పున్నమ♦చందమామ
కళలమరపించు నీమోము♦కాంతిదొరగ

వాలుచూపుల పెన్నీటి♦వరదఁదొట్టి
చన్నుమిట్టల నెగఁబ్రాకు♦చున్నదకట.

భరతాచార్యుని శిష్యప్రశిష్యురాండ్రలో గానవిద్యయందు నాయకీమణి వనిపించుకొని యెప్పుడును రాజసన్మానముఁ బడయుచు మిత్రావరుణుని మిండగీనిగఁ జేపట్టి యప్రతిహతమైన స్వర్గభోగ మనుభవించు నచ్చర ప్రోడవగు నీకు దుఃఖనునుమాట చెవినాటని స్వారాజ్యమందీ దుఃఖపాలెక్కడిదే తల్లీ! యేకతినాత్మని మూలకముగ నీవెతలకుఁ బాలైతివమ్మా (అనికన్నీళ్లుదుడుచును.)

రంభ—గీ. చెక్కుటద్దంబునందర♦చేయిజేర్చి
యుత్తమాంగము గంపింప♦నుస్సురనుచుఁ
బెన్నిధినిఁ గోల్పడిన నిరు♦పేదపగిది
వగల బొగలెదవేల పు♦వ్వారుబోణి.

అక్కయ్యా! దురంతమగు మనోవ్యథచే నష్టజలమగు జలాశయమందలి జలచరంబులరీతి నేలకృశించెదవు. కొంచము విచుపింపరాదటమ్మా యేకార్యముఁ బ్రతిక్రియాశూన్యముగనుండదు నా మాటనమ్ము.

ఊ—ద్విపద. నాకసుందరులార♦నాచెలులార
ఆకస్మికద్రోహ♦మాలింపరమ్మ
నేడుమానీంద్రు స♦న్నిధికేనుబోవ
వాడిచూట్కులఁజూచి♦వైరమర్థించి
యుద్ధమరేయిదా♦క మరాలయమున
ముద్దియయేల ని♦మ్ముగనుంటివంచు



గద్దించెనందుకుఁ♦గటకటవడక
తద్దయుపతిభక్తిఁ♦దాంబూలమివ్వ
వశ్యౌషధంబని♦వాదంబులాడి
కాశ్యపివెదజల్లి♦కాలదన్నుటయుఁ
దెప్పనాదెయ్యది♦దాక్షిణ్యమూర్తి
చెప్పుమటంటినా♦చేటెరుంగకను
ఆపలుకులుముని♦యాలించిబిట్టు
కోపించినాదెసఁ♦గుమతియోసోసిఁ
పలుగాకినీవెడ♦బంబుల నెలమి
దిలకించితిని యోగ♦దృష్టినెంతేని
నగభేదిసభనిన్న♦నారదువలన
మిగులఁబురూరవ♦మేదినీశ్వరుని
బలిమియు రూపసం♦పదలాలకించి
వలచితివారేని♦వంచించిమమ్ము
గావునమానుషా♦కారంబుఁదాల్చి
భూవలయమునకుఁ♦బొమ్మంచుఁదిట్టె
నపరాధమొక్కటి♦యైననేనెరుఁగఁ
దపసినాకెట్టులఁ♦దాకకమాను.

(అని కన్నీరునించును.)

తిలో—గీ. చెలువయిన్నాళ్లు నీతోడఁ♦జేసినట్టి
నేస్తమైనఁ దలంపక♦నెనరుమాని
వ్యర్థముగ నిన్నపించిన♦హానిహృదయ
మిను మొచత్రాయియోగాక♦యితరమగునే.

సోదరీ! ఈదుస్సావాస మెంతమోసగించెనమ్మా.

రంభ—గీ. జోడువీడక యెప్రొద్దు ♦ సూనశరుని
కేళికాసరసిలోఁ దోగి ♦ నోలలాడు
చున్న నీయెడఁ దప్పాక ♦ పెన్నిదూరు
గట్టినినుఁ దిట్టమునికినో ♦ రెట్టులాడె.

గీ. అలుకవాఁడమిన నతితీక్ష్ణ ♦ మగ్నికంటెఁ
బగనుసాధించు రేపవ ♦ ల్పాముకంటె
శాంతమెక్కుడిదమ్మ ద్వి ♦ జాతికిముఁది
బాపనయ్యలఁ జేపట్టి ♦ బ్రతుకవశమే.

"వృద్ధస్య తరుణీవిష"మ్మను నాగ్యోక్తి యబద్ధమా బలవిరోధి యానతిఁ గైకొనకున్నఁ బలవద్విరోధంబు వచ్చునని యీపనికి నీ వియ్యకొన్నందుకుఁ దద్ఫలంబీరీతిఁ బరిణమించినది. ఔరా! కాలమహిమ! సురసుందరి కధోగతిప్రాప్తి.

ఊర్వ—ప్రాణసఖులారా! నాతను మనఃప్రాణములు మీస్వాధీనములు శరీరంబంతయుఁ గంపింపుచున్నది. శాపఫలమనుభవించు కాలమాసన్నమైవచ్చె నింకేటికిమీరు దుఃఖించెద రూరడిల్లు డూరడిల్లుడు.

మ. ఒడలంజమ్మట లుప్పతిల్లె నిమిషం ♦ బొప్పారె గన్నెప్పల
న్బొడమెన్బుల్కలు మేనదొట్రిలెఁబదం ♦ బుల్దొంటిమైమింటికి
న్నడువంబోవ శరీరకాంతిజెడెనే ♦ నాడిట్టులేనుంటినే
ర్పడెనన్బంబుగ మానుషత్వమిదె స్వ ♦ ర్భామల్విలోకింపరే.

సీ. మిత్రావరుణమాని ♦ మితకోపిగాడని
సత్యవాక్యస్ఫూర్తి ♦ సలుపనైతి
టక్కరిజడదాని ♦ టాటోటుపల్కుది
నమ్మరాదనివిడ ♦ నాడనైతి
చెప్పుఁడుమాటలు ♦ చేటంచుదొల్తనే
విననొల్లకయుసభ ♦ వెడలనైతి
రాజుకొల్వుకుమీరు ♦ రారమ్మనుచునన్నుఁ
బిల్వంగమోముఁ ద ♦ ప్పింపనైతి

గీ. బహుగుబాపన చెలిమికిఁ ♦ బాలువడెడు
నాడెవలదంచు వఱ్ఱిని ♦ వేడనైతి
నిన్నిటికిఁజూడఁ గ్రహచార ♦ మిట్టులుండ
నేయుపాయము నాబుద్ధి ♦ కేలదోచు.

గీ. ఎవ్వఁడాలించు నామొఱ ♦ నెందుబోపు
దేమిసేఁయుదు నెటులైతు ♦ నెవరుదిక్కు
హరిహరులకైన వాగ్మినో ♦ హరునకైన
బ్రహ్మఋషిశాపమునుమాన్ప ♦ బ్రౌఢిగలదే.

అక్కచెల్లెండ్రారా! జిరకాలమునుండియు నేకగ్రీవముగ నుంటిమిగాని యొకరినొకర మెడబాయుట యెరుగముగదా నేటితోఁబ్రాప్తకాలముఁ దీరినది. (అని. స్వర్గమునుజూచి.)

సీ. జాంబూనదాంబుసం ♦ సర్గమాస్వర్గమా
నీవేలపత్తమ్మ ♦ నింగినుండి
యసమానకామక ♦ ళారంభయోరంభ
నీవేలపత్తమ్మ ♦ నింగినుండి
శ్రీయుతాకార ని ♦ ర్జితహేమయోహేమ
నీవేలపత్తమ్మ ♦ నింగినుండి

నమితనాసాతిలో♦త్తమయోతిలోత్తమ
నీవేలవత్తమ్మ♦నింగినుండి

గీ. విప్రసావాసదోష మి♦వ్విధమనన్ను
ఘోరశాపాగ్నిమంటలోఁ♦గూలఁద్రోయఁ
బోయెదనుగాక యీస్వర్గ♦పురమువిడచి
నేడుమీ రేలవత్తురె♦నెలఁతలార!

(తెరలో.)

క. పాపాత్మురాల యేమిట
నాపాపించెదవునింద♦నవనీసురుపై
వాపోయెదు నినుఁజీల్చినఁ
బాపముగలద నెడిఘోర♦పాతకిగలఁడే.

అలివేణీ! నేనశరీరవాణిని చిత్రవిలాపంబుల నీయీడువారినేల యేడ్పించెదవు. స్వయంకృతాపరాధంబది నాకుం దెలియదా? నీవిచ్చోటువాసి యిలకుండిగ్గి ప్రతిష్ఠానపట్టణముఁ జేరుము. పురూరవచక్రవర్తితో ననంగసామ్రాజ్యమేలఁగలవా? రాజశిరోమణియే నాడు దిగంబరుండై నీకుఁ బ్రత్యక్షంబగు నపుడ శాపవిమోచనంబని యత్తపస్వివలన వింటినిది. ప్రభాతసమయము కాల్యకరణీయములఁ దీర్చుకొనుటకై యామునిముచ్చి త్రోవనవచ్చు నీసడియెఱింగిన మరలఁ గ్రోధంబుహెచ్చు పునశ్శాపంబిచ్చు నిచ్చోట నిలువకఁ బొండు పొండు (అని విరమించును.)

(అచ్చరలు తత్తరమున బరుగెత్తుదురు.)

ప్రథమాంకము ముగిసెను.

---

# బుధకుమారచరిత్ర.

## ద్వితీయాంకము.

ప్రథమరంగము.

---

(పురూరవుఁడు—మంత్రి—సేవకుఁడు—ప్రవేశము.)

పురూ—సచివాగ్రణీ! నానర్మసఖునిఁ గొలువునకుఁ బిలుపింపుము.

మంత్రి—సేవకా.

సేవ—అయ్యా! చిత్తము. (అని నిష్క్రమించును.)

సే—(ప్రవేశము) అదె మీకులబ్రాహ్మణుఁడు పరిహాసప్రియుఁడను నర్మసఖుఁడు వచ్చుచున్నాఁడు.

(ప్రవేశము. నర్మసఖుఁడు.)

పు—ఓమహాబ్రాహ్మణా ప్రణతోస్మి.

నర్మ—సర్వదా దిగ్విజయమస్తు. వహ్వావహ్వా (అనినవ్వుచు) ఏమి నమ్రవినయము బ్రాహ్మణజాతియందు భక్తి బాగాకుదిరినదే.

పు—కం. రమ్మా పరిహాసప్రియ
యిమ్మణిపీఠమున నధివ♦సింపుము మనరా
ష్ట్రమ్మున నెయ్యెడనెవ్వా

రే మైత్రియి వర్తించువారో♦యేర్పఱఁ జెపుమా.

భట్టవృత్తులు దేవాదాయములు కట్టుబళ్లు వర్షాశనంబులు మ నవీట నభివృద్ధిఁ జెందుచున్న వేకదా! యన్నసత్త్రముల విచ్ఛిన్నములై యున్నవా? మాన్యక్షేత్రములు ముక్కాఱులుగఁ బండఁగ నిత్యౌపాస నాది వైదికక్రియలు గొఱత లేకుండఁ గొనసాగుచున్న వేకదా.

న—హహ్హాహ్హా (అని నవ్వి).

గీ. అగ్రహారంబు లెవ్వి మా♦న్యములు పోయి
కాసువీసములకుఁ దొంటి♦యాసలుడిగి
యన్నచింతాపరాయణు♦లైరి ద్విజులు
క్రతువిధానంబు లేద స♦త్కర్మ లేద.

"మ్రింగ మెతుకు లేదుగాని మీసాల మెఱుగుకు సంపెంగనూనె" యన్నట్లుండ నిల్లును బరుండ మంచము గట్టఁ జీరయు బొట్టనిండ బువ్వయు లేక కష్టపడుచు గ్రామైక నివాసముల చేఁ గాలముఁ గడుపుకొను జన్నిగట్టులకుఁ జన్నముపై కోర్కె యొకటా.

పుహా—చెలికాఁడా! పాపభూయిష్ఠమైన దారిద్ర్యము కర్మిష్ఠులగు వీరికెక్కడిది. యేమా దరిద్రహేతువు?

గీ. తిరిపె మెత్తించుఁ బేర్మినిఁ♦దీసివైచుఁ
బగతుఁ బ్రతిమాలి కొనఁ జేయుఁ♦బరువు జెఱుచు
స్త్రీపురుషమైత్రి నెడబాపు♦సిగ్గుఁ జూపు
లేమికంటెను గష్టంబు♦లేదు లేదు.

న—రాజా! కన్నుఁ బొడిచి కన్నీళ్లేమని యడిగెదవా?



క. భూషింతురు నీముందటఁ
దూషించెద రవలఁ బోయి♦దుష్టుండనియా
దూషణ మెందుకు బ్రహ్మ
ద్వేషము విడనాడుమయ్య♦ధీరవిచారా.

శశిపాత్రి యీచనువు తమరిచ్చినది గనుక యింతదూరముగ నొక్కి వక్కాణించితి. బ్రతిహతముచుకొనక క్షమింపుము.

(ప్రవేశము పౌరులు.)

1 పౌరు—రాజా! నేను బ్రాహ్మణుఁడ మీసుంకరివాడు చేసిన పని వినుము.

క. నష్టపడి పొలము స్తలమును
కష్టమనక ప్రతిగ్రహమునఁ♦గ్రాసార్థముకై
ముష్టి నెత్తుగింజలలో
షష్ఠాంశం బరుపుకొనియె♦సద్ధర్మంబే.

వానిని మందలించఁడి లేదా! నేఁడెందేని లేచిపోయెదము.

2 పౌ—భూనాయకా! నాదురవస్థఁ జూడుఁ.

క. వ్యాపారికి నీపనితగు
నీపాతక మడఁగుఁ దీన♦నిక్కువమనుచుం
దీపెత్త నొడలు గాల్చెను
మూఁపులు కణతలును నుదురు♦భుజములుఁ గనుమా.

3 పౌ—నరనాథా, నాకడగండ్లు దేవునికే యెఱుక నేఁడొక వైశ్యునిం ట సేవాకాలమున కేతెంచుచుఁ గాలవశంబున బెరుమాళ్ల

గుడికిఁ బ్రదక్షిణముఁ జేయఁబోయిన నాసమయమున మృత్యుదేవతవంటి నీభృత్యుఁడొకఁడు నేనెటువోయిననాకటు లడ్డమై నిర్బంధించి బొబ్బలిడెదనాయని—

క. సిగఁబట్టి గుంజెఁ జెంపలు
వగులఁగఁ దాడనమొనర్చెఁ ♦ బంకముఁ బూసె
న్మృగమునను మిసిమికానిక
నగుచుండల మొట్టిపట్టె ♦ నామము నాకేఁ.

బుధకుమారుఁడవని పెద్దలు వాడుదురే కాని నీతాతమైన చంద్రునిగుణము తప్పక పట్టువడినది. వాఁడాచార్యద్రోహి! యాకళంకము వంశపరంపరగా వృద్ధాచారముగ నీకబ్బినది. దూతలఁ బురికొల్పి పూర్వశత్రుత్వమనుసరించి విప్రుల వేధించుచున్నావీ బాపనయ్యలు వింటరావలదన నెత్తుకొమ్మని యేడ్చువారివలె ప్రార్థింపుచున్నారు. నీవుపగసాధింపుచున్నావు, పగవాని పట్టణమందుండుటకంటెఁ బంచముని వంచఁ జేసుటయే లెస్స. (అని పౌరులు నిష్క్రమింతురు.)

(ప్రవేశ మూర్వశి.)

పు—వహ్వారే! యేమిటి యీయాశ్చర్యము.

మంత్రి—అరెరెరే, మిక్కిలి యద్భుతముగానున్నది.

నర్మ—ఔరా, ఈవిచిత్రము.

సేవ—అబ్బా, యేమి యీవింత.

పు—అమాత్యా, యాకస్మికముగ సభామంటపమంతయు నొక్కుమ్మడిగఁ గ్రమ్ముకొనిన యీయఖండ తేజస్సెట్టిదై యుండవచ్చును?



మం—రాజేంద్రా! కన్నులువిచ్చి చూతమన్న మిరుమిట్లు గొలుపుచున్నది. చూపునిల్పి వీక్షించుటెట్లు.

నర్మ—సచివాగ్రణీ! నీవు కుశాగ్రబుద్ధివి. యీ తేజోవిశేషంబువలన మాకు దృష్టులు ప్రసరింపకున్నవి యిందుకు మూలమెయ్యదియో నీవనూహింపుము.

సేవ—దేవరా! నాప్రాణములునా వద్దలేవా గొప్ప వెలుంగుచేతఁ గనులుమూసికొని పోయినవి యీదేదీప్యమానమునకు మూర్ఛిల్లి యిప్పటికిఁ గొంచము తెప్పరిల్లుకున్నాను. మీరెవ్వరెవ్వరెచ్చోటనున్నారో మీముఖములు నాకుఁ గానరాకున్నవి. నాపెండ్లాముబిడ్డలయదృష్ట మెట్లున్నదో తెలియదు.

పు—మంత్రిశేఖరా! యించుకంత గోచరమగుచున్నది కాని ప్రభాతిశయముచేత నాకృతి నిరూపణముఁ జేయశక్యముగా వేదొక వేళ నీపరిదృశ్యమానమగు వస్తువు.

గీ. ఉన్నతస్థితి ఘనయోగ ♦ నుజ్జగించి
చూపరులకెల్లఁ దనరూపు ♦ జూపదలఁచి
వసుమతీస్థల సంచార ♦ వాంఛచేత
లలిజరించెడు చంచలా ♦ లతిక యేమొ.

మం—నృపాలా! యింకను దృష్టిప్రసారము జిక్కఁబడదుగాని వస్తువు గోచరమైగాకున్నది. యీదీప్తి విజృంభణము నూహింపగా—

గీ. కుందనమునందు రత్నము ♦ ల్గుదురుపరచి
మయుడునిర్మించె నీసభా ♦ మంటపంబు

దాఁటి బిగిజడ నేలకుఁ ◆ దొరలిపుచులు
జాలువారెడు మాణిక్య ◆ శకలమేమొ.

రత్నశకలము సానపైనఁ బెట్టిరాచి మాలిన్యంబు బాప ధగద్ధగాయమానమై దేజరిల్లుఁగాని చూట్కులకగ్గలమై దిగ్భ్రమఁ జనింపఁ జేయునా యిది రత్నశలాకయుఁ గాదు.

న—కుమారకళత్రా! తదేకదృష్టితో నాకలక్షణంబు పలక్షించితి నిదియొక కరచరణాద్యవయవ విశిష్టమైనయచేతన పదార్థమని నాబుద్ధికిఁ దోఁచుచున్నది.

గీ. చిత్రకారుడు వన్నియ ◆ లెర్చి, కొల్వు
కూటమందలి కాంచన ◆ కుడ్యములను
జిత్తరువువ్రాసి కళలుంచి ◆ చేతనమిడఁ
బుడమిఁజరియించు చిత్తరు ◆ బొమ్మయేమొ.

సేవ—(తొంగిచూచి)

గీ. ఆవలింపుచు వదనగ ◆ హ్వరముఁ దెరచి
మిట్టకోరలు మిడిగుడ్లు ◆ మెరయఁజేసి
నన్నుమ్రింగుటకై యేమొ ◆ నాల్కసాచె
మాయగాదయ్య యిదిమహా ◆ మారినిజము.

పు—భళా! భళా! ప్రధానశేఖరా? యెవ్వరిదోయి యీజవ్వని యాతనూ విభ్రమమున కెంత విభ్రాంతులమైతిమి. యుర్వ్యారే యీయొయ్యారి యాకారము.

క. భువన విమోహిని యిది కే
శవ శివభువనములనుండి ◆ చనుదెంచెనో, యా



దివినుండి క్రిందు జేరెనొ
రవిశశి లోకములనుండి ◆ వ్రాలిన దేమో.

ఉ. చూచితి దివ్యసుందరులఁ ◆ జూచితిఁ బన్నగ రాజకన్యలం
జూచితి మర్త్యకాంతలనుఁ ◆ జూచితి యక్షసరోరుహాక్షులం
జూచితి గిన్నరాంగనలఁ ◆ జూచితిఁ జారణహంసయానలం
జూచితి నెంపరెందరనొ ◆ చోద్యముదీని తనూవిలాసముల్.

క. రతియో రోహిణియో భా
రతియో పార్వతియొ శచియొ ◆ రహిమించునరుం
ధతియొ మరుద్వతియో శ్రీ
సతియో చంద్రమతియో కృ ◆ శాన గృహిణియో.

ఈబిబ్బోక మురువంపు మొలక యపరంజితునక దేనియఁ జిలుక హొయ్యలుక పలికినంగాక యీవలకాక చల్లారునా, బాళిమనము నందడంగునా, విరాళికిఁ దాళగలనా, తాళజాల—

సీ. సోముగోముగుదీని ◆ మోముమోమునఁ జేర్చి
ముద్దాడఁగాలేని ◆ ముఖము దేల
ముదమొదవఁగ దీని ◆ యెదనెదఘటియించి
గ్రుమ్మంగలేని వ ◆ క్షమ్ము దేల
యబ్బురంబగుదీని ◆ గబ్బిగుబ్బలవాడి
కొనలుంచలేనట్టి ◆ గోరు లేల
మించుమించినదీని ◆ మేను మేనునఁ జేర్చి
కౌఁగలింపఁగలేని ◆ కాయమేల

గీ. యద్దములమించు చెక్కిళ్లు ◆ ముద్దులాడి

మోహినొక్కచుఁ దీని కే♦మ్మోహిపాన
కంబుగ్రోలని బింబా ధ♦రంబదేల
నీవిసఃలించి పొందని♦జీవమేల.

గీ. అనవరతము దయాస్తమ♦యంబులనక
పాన్పుపైఁ జేర్చి చాసీతి♦బంధనముల
దీని గూడంగఁ గలిగిన♦మానవులకు
వేర, మాహేంద్ర్య భోగంబుఁ♦గోరనేల?

అమాత్యా! మనకీసంశయం బెందుకు సముఃఖమున రాయ భారమా పలుకరించి చూతము.

మంత్రి—చిత్తానుసారముగానిండు.

పు—సీ. ఎయ్యది నీదేశ♦మిందుబింబానన!
ఊ. యిందిరాలోకము నాది♦యిద్ధచరిత!
పురూ—యెయ్యది నీవంశ♦మిందిందిరాలక!
ఊర్వ— వేల్పుబానిసము పృ♦థ్వీకళత్ర!
పురూ—యెయ్యది నీనామ♦మిందీవరేక్షణ!
ఊర్వ— యూర్వశియందురు సు♦పర్వతేజ!
పురూ—యెందుండినీరాక♦యిభరాజగామిని!
ఊర్వ— స్వర్గంబువిడచి భా♦స్వత్ప్రతాప!

పురూ—గీ. యేకరణిఁ జొచ్చితిందు మృ♦గేంద్రమధ్య
ఊర్వ—పటుతిరస్కరణీకళా♦ప్రౌఢిచేత
పురూ—నెద్దినీకోర్కి దెల్పవే♦ముద్దుగుమ్మ!
ఊర్వ—వలచివచ్చితనిన్ను నే♦వన్నెకాడ.



పురూ—అమాత్యశేఖరా! యీదివసంబున నింతవరకు కొలువు ముగించి మీమీయిండ్లకరుగుఁడు.

(మంత్రి, సేవకుఁడు; నర్మసఖుఁడు నిష్క్రమింతురు)

పురూ—నచ్చరబోణీ! మదీయకేళికాగృహంబు కరుదెంతమురమ్ము.

ఊర్వ—చిత్తము. (నిష్క్రమింతురు.)

ప్రథమరంగము సమాప్తము.

## ద్వితీయరంగము.

ప్రతిష్ఠానపట్టణపురవీధి.

(ప్రవేశము సనత్కుమారుఁడు— మునులు)

సన—తపోధనులారా! గంటిరే ప్రతిష్ఠానపట్టణవైభము కన్నులు గలఫలంబిన్నగరీమతల్లిఁ గన్నారఁ గాంచుటెసుమా.

సీ. అభ్రంవిహోదగ్ర♦హైమసౌధాగ్రంబు
లీపురంబునఁగల♦వెందులేవు
తతరత్నదీపశో♦భితరాజమార్గంబు
లీపురంబునఁగల♦వెందులేవు
అమ్లానసుమకలి♦తారామసంతతు
లీపురంబునఁగల♦వెందులేవు
పాతాళసమనిమ్న♦పరిఖాప్రవాహంబు
లీపురంబునఁగల♦వెందులేవు

గీ. ఈపురము శ్రీరమామణి♦నూపురంబు
ఈపురము భోగనిర్జిత♦గోపురంబు

ఈపురము భాగ్యతులితాల♦కాపురంబు
ఈపురము బుధునికొడుకుకుఁ♦గాపురంబు

బ్రహ్మనియోగమున మరుత్పథముఁగడచి మర్త్యభూమికిం డిగ్గితిమి. తోడ్తోఁ బురవైభవము కన్నుల కరువుఁదీరఁ గాననయ్యెఁగదా! శీఘ్రకాలమున రాజదర్శనముఁ గలిగిన మనము కృతకృత్యులమగుదుము. స్వామికార్యముం జక్కంబడును

ముని—శివా! శివా! యన్యాయ మన్యాయము.

సన—ఏవంకం బరికించితివి యెవ్వఁడాయవివేకి యపకరం బెట్టిదో తెలుపు—

ము—గీ. వచ్చెనీత్రోవఁ గోవుతో♦వడుగొకండు
నాదియంచడ్డముగఁ జేరె♦నడుమనెవడొ
తిట్టెనాపెయ్యగలవాఁడు♦గొట్టెవీఁపు
దగవు దీర్పరదేలయీ♦నగరివారు.

సన—మునికుమారా! వినతగినమాట వినఁబడినది యీపాడిమొగవా బ్రహ్మచారికి హోమధేనువు నడుమ వీఁపు సేయునదితులువతనము వెతకఁబోయినతీగ కాళ్ళకుం బెనగొన్నమాట్కి పర్వతుని యదార్థవాద పమర్శనమున కిదియొక గొప్పదృష్టాంతరము.

ము—శక్కినవారేల యూరకుండవలసె. నిజమాడి నిడిపించిన నిష్ఠురమా లేక దోషమువచ్చునా.

సన—దోషమె బ్రహ్మద్వేషమై బ్రాహ్మణజాతియందు భక్తివిశ్వా



సముల నాశనముఁ జేసినది.

ము—ప్రజలేమిటి నిట్టికట్టడికిఁ బాల్పడవలయు.

సన—గతానుగతికోలోక, యనులోకోక్తి వినలేదా? కృషీవలుడు మన్నుదున్నుచోఁ యనియదలించిన నెద్దులవెంట నేరువేర్ల వెంటఁ జాల్లుగాక పెడత్రోవకీడ్చు నాపట్టభద్రుని పద్ధతియే ప్రజకుంబట్టువడినది.

ము—రాజధానియందలి ప్రజలేయిట్టి దురాచార ప్రవర్తకులేమో రాజు దుర్వ్యసనయోపదేశికుఁడని యేరీతినిర్ణయము.

సన—కుడువబోవుచుఁ గూరరుచి యడుగనేల రాచబిడ్డని నడత సమయోచితముగ జూచినఁగాని గుణాగుణములు గోచరముగా వల్లదిగో మనకనతిదూరమున.

గీ. కలశమాలాభిరామమై♦గగనతిలము
నొరయుమాణిక్య శిఖరాళి♦నొనరుచిత్ర
కేతనస్తంభ పటలపరి♦కీర్ణమగుచు
మెరయు నొకపచ్చరాకట్టు♦మేడఁగంటె.

ప్రభులక్షణ లక్షితంబై మహాలక్ష్మీవైభవాన్వితమగు నాభవనము రాజభవనముగానోపు తద్వార ప్రదేశమును సమీపింతము రండు. (అనిసమీపించి ద్వారకులజూచి) దౌవారికులారా యీమందిరంబెవ్వానిది.

ద్వార—అయ్యలారా మీరెవ్వరో మహనీయ మూర్తులంబలె నగున్నారు. వందనములు వందనములు.

సన—మనోవాంఛాఫల సిద్ధిరస్తు.

ద్వా—పూజ్యసామ్రాజ్య ధురంధర బాహాబలస్ఫూర్తియుఁ జతురంత విశ్రాంతకీర్తియు నగు పురూరవ చక్రవర్తికిది దివాణము.

సన— క. ఏనునిర్మానులును మీ
భూనాథుని సముఖమునకుఁ♦బోవలయు నడిం
బోనిండు మేము వచ్చుట
యానరపుంగవుని దర్శ♦నార్థంబిటకున్.

లోకములకు మేలుగోరి వివేకవంతులగు వారలకెల్ల నీతిబోధింపుచుఁ ద్రిభువనములం దిచ్ఛానుకూలముగ సంచరింతు మొక్కెడి కెక్కన నివసింపనొల్లము. మీసార్వభౌమునితో నొక్కటి రెండు మాటలాడి యెటకేనిఁ బోయెదము. మమ్ము లోనికిం బోనిండు.

ద్వా—సంయమివరా! మీరు తలంచి వచ్చినపని నిరర్థకము. మీరకాదు. మిత్తినెత్తినడంచి పుక్కిట విసమూనిన మూడుఁగన్నులుగలవాఁడైన మీర లేడు, మాద్వారమర్యాద, మారాజుద్దండశాసనుఁడు పోతుటీగనైనఁ గవాటంబు దాటనిచ్చెదరని గట్టిగ కట్టడిచేసె. నిందుఁ బ్రవేశింతుమను నాశవదలి మరలిపొండు.

స—రక్షకభటులారా! మీమాట జవదాటక మేమిందే నివసించెదము. మీలో నొకఁడరిగి యారాసింగముతో మారాకడ హెచ్చరింపుడు. మమ్ము రమ్మనక మానఁడు.

ద్వా—రాజేరాజ మాకుమ మారాజునకు వలరాజేరాజు.

స—రాజ్యతంత్రము లొరులపైఁబెట్టి మీరాజేమి కార్యభారమూనవలసివచ్చె.



ద్వా—మారాజేంద్రుఁడొక్క రాజాననతో మనసాసామ్రాజ్య మేలుచున్నవాఁడు.

స—రాజకింకరులారా! యభ్యాగతులును పూజ్యులునగు మాతో నెక్కసక్కెములాడెదరా సనత్కుమారుఁడనినన్ను వినలేదా.

ద్వా—సనత్కుమారుఁడు గినత్కుమారుఁడు యమునకైనా మేమజంకము. విప్రులకు వెరతుమా మకరధ్వజుని బంటుతనమునకుఁ బాల్పడిన మాసార్వభౌముఁడు మీమొరాలింపఁడు. మారుమాటాడక నోరుమూసికొని యవారకఁ బొండు.

స—ఉ. కావలివారలారగను♦గానక మమ్ము దలించి లోనికిం
బోవలదన్న మిమ్ము బుధ♦పుత్రునితోఁ జెపుడంచు వేడినం
భూవరుసన్నిధానముకుఁ♦బోక మృషావచనప్రశస్తులై
కావరమెత్తి పేలితిరి♦గాంతురు తద్ఫలమీక్షణంబునన్.

(ద్వారకులు కుప్పఁగూలుదురు.)

గీ. దర్శనంబీయ కర్ఘ్యపా♦ద్యంబులనక
యింటనుండియె లేదను♦పించె రాజు
కంటఁ బడకున్న నానిప్ర♦కంటకుండు
బ్రహ్మనిర్ణయమునకు లో♦పడకఁబోనే.

నీమదోన్మత్తుఁడును సామ్రాజ్యపదవికిందొలంగి యున్మత్తుఁడై గ్రుమ్మరుఁగాత. (అని శపించి) మునులదృశ్యులౌదురు.

ద్వితీయరంగము ముగిసెను.

తృతీయరంగము.

ఇంద్రునికొల్వు.

(ఇంద్రుఁడు, సభికులు, దేవదూత ప్రవేశము.)

ఇం—ఉ. సర్వసుపర్వసంఘములు♦చారణకిన్నరయక్షతార్క్ష్యగం
ధర్వులు సిద్ధసాధ్యులును♦దానవులచ్చరలెందరున్న నా
కూర్వశి లేమి దేవసభ♦యున్నదివిన్నతనంబుఁ జూపుచుం
బార్వణచంద్రబింబ మెడ♦బాసిన మాశినరాత్రికైవడిన్.

దేవతలారా! దేవయోనివిశేషులారా! ఆవిలాసిని యీకొలువునకు రానికారణమేమొకో? మీర యూహింపుఁడు.

కం. దేవర పిన్నప మొక్కటి.
గావించెదఁ దెలసినంత♦గల తెరగునుమి
త్రావరుణముని గ్రామణి
కావెలదుక ముచ్చునీవ♦యరణంబీవే.

ఆ త్తపస్వి కనుకూలవర్తినియై యామత్తకాశిని మెలంగుచుండఁగా తలోదరి రాకపోకలకుఁ గినిసిపోవలదని వారించెనేమొ. కాకున్న నీకొలువున కేనాఁడైన రాకయున్నదా?

2 స—క. స్త్రీచిత్తము స్త్రీచరితము
గోచరమగు బ్రహ్మకైన♦గోప్యము మగవా
రీచందమెరుగ రెవరుభ్రు
తాచీ రంభాదిదివ్య♦తరుణులు దక్కన్.

ఇం—సేవకా! రంభను, మేనకను తిలోత్తమను సుధర్మకుఁ బిలుచు
కొనిరమ్ము.



సేవ—చిత్తము. (అని వెళ్ళి అప్సరలతో ప్రవేశము)

ఇం—సురాంగనలారా! పరాకులేక నాయానతివినుఁడు.

ఉ. ఇక్కడఁ గానమా చెడిపె♦యెన్ని దినంబుల నుండి రాదా యిం
కెక్కడికేగెనో మమత♦నెవ్వనికైముని వీడనాడెనో
యక్కరమాలిదుశ్చరిత? యంతయుఁ జెప్పుడు చెప్పకుండినం
జక్కెరబోణులార మిముఁ♦జంపక మాననుఁ గొల్వులోపలన్.

అచ్చరలు—(మారువలుకక యూరకుందురు)

ఇంద్రు—ఏమది మాటాడరు. రంభా! యూర్వశిజాడ నీవేమైన నె
రుంగుదువా?

రం—పురందరా!

గీ. చెడుగు చెలరేగి చేసిన♦చేతలెల్ల
నేదియును లేని సాధుల♦మెడ ఫలించు
రావణుఁడు సీత నెత్తుక♦పోవ్ర కతనఁ
గట్టువడడే సముద్రుఁడు♦కపుల చేత.

ఏటికి నన్ను గారించెదవు మేనకకంటె నూర్వశికి నేను కూర్మిచుట్టము నా? యయ్యా క్షమింపుము.

ఇంద్రు—మేనకా! యీయూర్వశి ప్రవర్తనంబెట్టిదో నీకేమైనఁ దె
లియునా.

మే—చ. కనలు నెవండు గారణము♦గన్గొని యాతని సాంత్వనోక్తులం
దనరఁ బ్రశాంతుఁ జేసియహి♦తంబును మాన్పి మనంగవచ్చు నె
వ్వని మది నిర్మిమిత్తముగ♦వారని రోషము ప్రజ్వరిల్లు నా
తని మదినొప్పిదీర్చుటకుఁ♦దామరసోద్భవుఁడైన నోపునే.

మహేంద్రా! తిలోత్తమకంటె నేనూర్వశికి ననుఁగు చెలిమికత్తెనా

ఇం—తిలోత్తమా! యాయుచ్చరఁడి నీవేమైన వింటివా.

తిలో—దివస్పతీ! తెలియకేమి సూర్యోదయమున నూర్వశి వర్తమానమంతయు నందనయును నచ్చరయు నేనును మీనంద నవనముందుండి తేటతెల్లముగ వింటిమి విన్నమాటఁ జెప్పుట కేమిభయము.

మత్తకోకిల.

ఈపురందరు ప్రోలనెంచితి♦నిందువంశ్యుని చందమా
రూపసంపద లాలకించి స♦రోజలోచనయుబ్బుచుం
దాపసింగలయంగబోవగ♦దద్దుడైశపియింపదా
నాపురూరవు జేరెనూర్వసి♦యంబుజాస్త్రిని కేళికై.

అని కొంటెనారదుఁడు మేమువినునట్లుమింటంగీతమంవాడె నీ తేరగంటి కలువకంటులపైన నెందుకుఁ గంటకించెదవు మాయజ్ఞానమునుసైచి యింతటకుమ్ముత్ర మామందిరములకుఁ బోనిమ్ము.

ఇం—గీ. చంచలత్వము బొంకును♦సాహసంబు
మాయమంకతిలుబ్ధత♦మచ్చరంబు
గుణవిహీనత యశుచియుఁ♦గొంటుతనము
పంకజాక్షులకివ్వి స్వ♦భావజములు.

గగనచరులారా! గంధర్వులారా!

కం. కట్టల్కతోఁ బురూరవు
పట్టణమునుజొచ్చి వెతకి♦పటుపాశములం



గట్టువడఁ జేసియూర్వశిఁ
గొట్టుచుఁ దిట్టుచునుఁ బట్టి♦కొనిరండిటకున్.

గంధర్వ—చిత్తము, చిత్తము.

(అందరు నిష్క్రమింతురు.)

తృతీయరంగము ముగిసెను.

---

## చతుర్థ రంగము.

---

పురూరవుని పడకటిల్లు.

(పురూరవు డూర్వశియు శయనింతురు.)

(గంధర్వులు చోరరూపముతో ప్రవేశము.)

పెద్దవాడు—చిన్నోడా! దివాణములెందోసందడివుండదిదిడ్డివాకిటఁ బదండోసి.

చిన్న—పెద్దోడా! కావలోండ్లేమొ యలికిడిఁ జేయకోసి.

నల్ల—నత్తోడా! బుడిఁగన్నమేసి దూరండోసి.

నత్తి—నల్లోడా! కోసమాటాడుతావా బురుజుమీదెక్కి కోట్లోకి దుముకు దుముకండోసి.

చి— బాపట్లో పెద్దబెస్తల్లో చిన్నన్నారు పెద్దోణ్ణి పుంగలదూకుమనోసి.

పె— బురుజమీద అలికిడవుతుందోసి.

న—అడ్డమైనోణ్ణి అదరేసి పొడోసి.

నత్తి—ఏనుగులమిట్టమీద కెగసి గంతెయ్యోసి

చి— గడ్డాలాండ్లగురకలోసి

పె— దొంగపొద్దైంది దారమేఁకు పదపదండోసి

న— పొలేళ్ళాడపోట్లాడుచున్నవోసి.

నత్తి—ఆడాణ్ణెయూరాగుంటుందోసి.

చి— ఊరాశిమంచమిాదినుగోడెవడోసి

పె— ఊరాశిదగుల్కొన్నాడాడేనోసి

న— మేల్కొన్నాడేమో మెడగోసేనోసి

నత్తి—నిదురపోతులె గుద్దుగుద్ది గుండెల్ పగులదంచోసి

చి— నీమొర్రికాలపానముంటె బలుసాకైనతిని బ్రతుకుదామోసి.

పె— దగ్గరకుబోకనూరాశిని కాలికి తాడుబోసి క్రిందికిపడలాగోసి.

న— కూఁకలేస్తేదేమొ యూరాశినిముట్టుకోకండోసి

నత్తి—గోరెపోతులగొంతుకురిబోసి యీడువండోసి.

చి— నడువ్వేమొ నాలుక్కాళ్ళుగట్టి కూలద్రోయండోసి

పె— నడువకుంటెమానె నడుమువిరగదంచోసి

న— పదపదండోసిలాక్కొని చదరేసివచ్చినంజుడుతిందాము.

(అందరు పోలేళ్ళను లాగుదురు.)

(తగళ్ళరచును)

ఊ—(యదరిపడిలేచి) నాథా! నిద్రమేల్కొనుము దొంగలిలువొచ్చినట్లున్నారు నాచిత్తముతత్తరిల్లుచున్నది కన్నగాండ్ల సద్దువినబడుచున్నది లే లెమ్ము (అని బయమునటించును.)

గీ. ఇంటనేఁజోరభయముచే♦ నేడ్చుచుండ
వెరపవలదని చేసేత♦ వెన్నుచరచి
యింతినేగల్గభయమునీ♦ కేలననక
నీకునిద్రింపఁదగునె♦ నిర్నిద్రకీర్తి.



అయ్యో నాకుయ్యాలింప వేఁడయ్యా కట్టుకంబమునకుఁగట్టినతగళ్లేవి (అని భయమాలకించి) దైవమా? యెక్కడనో కడుదవ్వుల మొరబెట్టుచున్నవి రాజా! యీదీనురాలిపైనఁ గరుణించి యికనైన నిద్రమేల్కొనుము.

ఉ. ప్రుచ్చులనుంగు బిడ్డలను♦ ప్రుచ్చిలికైకొని పోవుచున్నవా
రిచ్చట లేవు భోరుమని♦ యేడ్చుచునున్నవి చిన్నికుర్రలం
జెచ్చెర మాంసభోజనముఁ♦ జిక్కెనుమాకని చంపితిందురో
యిచ్చటికైననీడ్చుకొని♦ యేగెదువారో యెఱుంగమక్కటా.

చ. కదలఁడిదేమి నిద్దురయొ♦ కన్నులువిప్పడు నన్నుఁగౌఁగిట
న్వదలఁడు లేచితస్కరుల♦ వంకకుఁ బారఁడు వీనిగుండియల్
స్సెకరిసంబంధమైనిదురఁ♦ జెందినయట్టులనున్నవాఁడొ యెం
తదనుకఁ బుత్రశోకముకుఁ♦ దాళుదునద్దను వోకనియ్యెడన్.

పారుపోతూ దొంగలకు వెరచి పీనుంగుభంగిఁ గాల్సేతులు గదలింపక గురువెట్టుచున్నావా! నిద్రలేవరా నీనిద్దుర పెద్దనిద్దురగాను

(మరలఁ దగళ్లరచును.)

శా. అయ్యో పెంపుడుకూనలార ఖలుల♦ న్యాయంబమిమ్ముద్వరం
గుయ్యోమొఱ్ఱోయటంచు నేడ్వగమహా♦ క్రోధంబుతో వీపుల
న్వ్రయ్యం బాదుచు గంఠముల్ నులిమిన♦ న్వాపోవుచున్నారెమా
యయ్యంబంపెద నమ్మ యేన్పుడుగుడా♦ హాంకారులందున్నగన్.

నీనిదురపోతు మేటివిల్కాడట యిదియేనా సుగతనము పీనిమగతనము మన్నుగాను.

గీ. చేవయుడుగంటఁ జేతుల♦లావుగ్రుంగ
సన్నమైపోవ సత్వంబు♦శౌర్యమింక
నేటిరాచతెకంబిది♦యేటినిద్ర
కోసవా ముద్దుబిడ్డల♦గోడువినవు.

దుర్బలుఁడగు నధమునిఁ జెట్టబట్టి బిడ్డలం గోలుపోయితి వెతల కుంభాలైతి బల్లిదుఁడైన మగవాఁడు శత్రువుల నెదిరించిశిశుచగమాన్పడా ఛీ! ఛీ! యధమున కాలవుటకంటె బలవంతునకు బానిసయగుట మేలు.

ఉ కట్టడిఁజేయుగానవిధి♦గాంచెనపూజ్యత నంచులోకము
లట్టిదివట్టినిందలది♦కారణమొక్కొ మనుష్యలోకమం
దిట్టినృశంసు నీచుమతి♦హీనుని నిన్నొకచక్రవర్తిగా
బుట్టగఁజేయు బ్రహ్మకు న♦పూజ్యతఁగల్గెనటంచు నెంచెదన్.

మానహీనుఁడా ఘోరి నిదురపోతెంతయు నరచినను నిద్రలేవ వేమిరా నీనిద్రనిర్మాల్యములుగాను తస్కరులకుఁ జంకి మగువకౌగిట నొదిగియున్న ముష్కరుఁడవు నీవుచక్రవర్తివా నీచక్రవర్తిత్వము చెట్లపాల్గాను నీవు మార్జాలచక్రవర్తివేరా యీకఠినచిత్తుని నిద్రమేల్కొలుపు నదుపాయమేమియుఁ గానరాదే. (అని చంద్రహాసము చేబూని) యింకనిదే సదుపాయము.

క. ముచ్చులచే సతమతమగు
నచ్చిరుతల కడ్డపడని♦యధముడువీడుం
జచ్చిననరే బ్రతికిననగే
గుచ్చెద ఖడ్గంబుకర్ణ♦కుహరములందున్.

(అని కత్తి చెవిలోఁ జొనుపును.)



పు—(తుళ్లిపడిలేచి) భామినీ! నీవేమిటికై నాసుఖనిద్రను భంగ
పరచితివి.

ఊ—హాప్రియా! చోరులు మనకూర్మిబిడ్డలఁ గొంపోవుచున్నారు
వారలకడ్డపడి బిడ్డల బ్రతికింపుము.

పు—దురాత్మర్గులారా! నిలుసిలుఁడు. (అని రాజునిష్క్రమించును.)

ఊ—(మాయమగును)

పు—(మేకలతో ప్రవేశము) మనసతురంగీ! మరుత్కనకాంగీ! యి
దేనీస్నేహితుఁడివె మనపుత్రనిర్విశేషములగు మేషములు.

గీ. వాలుగేలఁదాల్చి♦వైపుల వెన్నంటి
తునిమియేడకములఁ♦దోలికొనుచు
వచ్చునంతలోన వనితగ♦న్పడదిట్లు
మోసగింపనెట్టి♦దోసమకటా.

హంసతూలికాతల్పమా నీయందుఁ బరుండిన యాకలహంసయాన యెచ్చోటనున్నదో చెప్పవమ్మా.

క. కుటిలాలక నాపొడగని
తటుకున మంచంబుడిగ్గి♦స్తంభపుమాటై
యటునిటు డాగురుమూతల
నటియింపుచు నున్నదేమొ♦నవ్వులకొరకై.

(అని స్తంభములు వెతకును) ఆకుంభకుచ యీశాతకుంభస్తంభములచాటునఁ గానరాదే భామా! యీమాడ్కి భ్రమఁబొందింపుచు నాకుఁగానఁబడ వేటికి నెక్కడ డాగితివో యిందు రారాదా.

సీ. చంద్రికాంశోజ్జ్వల♦సాలభంజికలార
యిందుండియూర్వశి♦యెందుఁబోయె
చిత్రవర్ణాంచిత♦చిత్రప్రతిమలార
యిందుండియూర్వశి♦యెందుఁబోయె
నిగనిగలాడు మా♦ణిక్యదీపములార
యిందుండియూర్వశి♦యెందుఁబోయె
మిలమిల్లళుకొత్త♦నిలువుటద్దములార
యిందుండియూర్వశి♦యెందుఁబోయె

గీ. వింతవాద్యంపు జంత్రపు♦వీణెలార
చెలువమింపారు జాళువా♦చిల్కలార
తెమ్మెరలుసోకవీచు♦గీల్బొమ్మలార
యిందు వేద మరసుందరి♦యెందుఁబోయె.

గీ. సారహిమసార ఘనసార♦సారగంధ
సౌరభోపేత మణిమయ♦స్థానమైన
భవనమూర్వశి రహితమై♦పాడువడియె
శారికాశూన్యమైన పం♦జరముమాడ్కి.

ఉ. బాసయొకింతఁజేయుమని♦పల్కితివేనొక బాస జేసినం
బాసకు నూరువేలుమరు♦బాసలొనర్చియు నాఁడునాఁటికిం
జేసినమాట్కి నమ్మరుని♦చివ్వకుఁబాల్వడఁజేసినేఁటితో
భాసురగాత్రినాకనులు♦ప్రామిత్యజించితి వేమినేరమే.

ఘంటామణి కాలనిర్ణయమందు నీవు విన్నాణివిగదా! నీవైన నా తెరగంటి వాల్గంటిజాడఁదెల్పవే.



క. జీవసమానప్రియ రా
జీవాననఁ డవిపోనఁ♦జేద్వడియుచటం
జీవచ్ఛవంబుభంగిం
జీవించుటకంటెఁజావు♦శ్రేయముగాదే.

ప్రాణనాయకీ కనురెప్పపాటులో నీవు మోసగించి పోతివిగాని మొండిప్రాణములు నను విడఁజాలకున్నవి. రాజభవనము వనమైకను పడుచున్నది. నీవులేకున్న నరనిమిషం బిందుండగలనా యుండజాల. నుండియు మనజాల.

(అని నిష్క్రమించును.)

ద్వితీయాంకము ముగిసెను.

# బుధకుమారచరిత్ర

తృతీయాంకము.

ప్రథమరంగము.

(వనము—మందపాలాశ్రమము.)

(ప్రవేశము—పురూరవుఁడు.)

సీ. పువ్వుఁదేనియలాని ♦ క్రొవ్విపాటలఁ బాడు
తుమ్మెదల్గల గజ ♦ నిమ్మలార
కుసుమాకరునకు మ్రొ ♦ క్కులు వెట్టుచందాన
ఫలభారమున వ్రాలు ♦ పనసలార
పుంస్కోకిలాలాప ♦ ములు స్వభాషితముగ
మాటాడుకొనుగుజ్జు ♦ మావులార
పాములచెల్మి యొ ♦ ప్పటికి మానకసల్పు
తలిరుప్రాయంపు చం ♦ దనములార

గీ. పొన్నగున్నలార ♦ పున్నాగతరులార
పొగడఁదగినయట్టి ♦ పొగడలార
పోకమ్రాకులార ♦ భూర్జవృక్షములార
సురవధూటినిందుఁ ♦ జూచినారె.



అశోకమా యాశ్రితశోదరికై నీకడ శోకింపుచుండ నీకాంత యూర్వశివనున్నని. పొమ్మని నీవైనఁ జిగురుగేల సైగఁ జేయరాదా. యన్నన్నా యావన్నెలాడి హాయలు మగపు రాకున్నదే నేనేమి సేతును.

ఉ. దాని మొగంబు చెందొడలు ♦ దాని మొయారపు బెళ్కు చూపులుం
దాని చొకాటపున్నడలు ♦ దాని దరస్మితవక్త్రబింబముం
దాని పిఱుందు టందమును ♦ దాని నిగారపు తావి మోవియుం
గానక గన్ను మూయఁబోడ ♦ గట్టుచునున్నవి చూట్కి కక్కటా

గీ. జాతిలతలార యరవిరి ♦ జాజులార
ఫుల్లవాసంతికములార ♦ మల్లెలార
మొల్లమా మొల్లమరువంపు ♦ మొల్కలార
కానరే మీరు గంధర్వ ♦ కాంతనిందు.

తమాలవృక్షమా చిమ్మచీకటులఁ గ్రిమ్ముకొనఁ జేయు నాకుఁ జొంపములుగల నీవాలుకొమ్మల మాటున నాకొమ్మ డాగియున్నదేమో నీవైనఁ దెల్పవే.

ఉ. నేను భుజింపకున్న జెలి ♦ నెమ్మి భుజింపదు నేను మద్యముం
బానము సేయక మ్మధువు ♦ బానము సేయదు నేను మేడలో
బానుపునందుఁ బండకయ ♦ పాన్పునఁ బండదు నిద్రఁ గోర ది
క్కానకు నొంటిపాటుగను ♦ కాల్గెటులాడెనో లేచిపోవఁగన్

వసంత నవసహోన్మేషంబై కాంతలతాంత కలికా పరికల్పితమగు సికతాంతార మందపుష్పభోణి గాన్పింప దెచ్చోటఁ గలదని యూహింతు నావల్లంత్రి నెట్టుల నిలోకింతు నంతకంతకు సహచరీవియో

గ సంతాపంబతిశయిల్లఁ గోరుచుట్టుపై రోకటి పోటన్నరీతి మధ్యాందినాతపోష్ణమున మేను మలమల మాడుచున్నది.

శా. మించెందాహము నాల్కయెండెసిరలున్ శుష్కించెఁగాయంబుశో
షించెందాలువులారె నోటిద్రవముం♦ జెందెందనూగ్లాని రె
ట్టించెందాహముకంటె నాకలియుఁబు♦ ట్టెందుస్తర భ్రాంతియుం
బంచత్వంబున కెద్దియో కొదువ మ♦ త్ప్రాణంబు లల్లాడెడిన్.

చ. కటకట యేమిచోద్యమిది♦ కాలమహాత్మ్యమొ నాదుకర్మమో
యటవితలమ్మునందుఁ గమ♦ లాకరమైనఁ దటాకమైననొ
క్కటిగను మేరదూరమున♦ గన్పడదెయ్యది సాధనంబు మి
క్కుటమగు దప్పికింజలము♦ గొబ్బునఁబోయెదు రెవ్వరివ్వనిన్.

కొంతతృష్ణోపశమనము గావింతమని ప్రతిచూతమును రెప్పార్పకుండ వెతకితిఁ గన్నులు నీరుగ్రమ్ముటే కాని పండు లేదుగదా పచ్చికాయయుఁ గరవాయెనా! హా! దైవదుర్విధానమున కేమందును. (అని కడలుపరికించి)

గీ. క్రొవ్విరులిచ్చు మొగ్గల♦ గుంపు కెంపు
డాలు నిండింప మోదుగ♦ చాళులమరె
సంతసముచేత వనలక్ష్మి♦ సఖునికొరకు
నెర్రపట్టుగుడారంబు♦ లెత్తెననగ.

ఆప్రదేశము తపోనిష్ఠాగరిష్ఠులగు మునిశ్రేష్ఠులకు నాశ్రమస్థానంబుగానోపు నమ్మహాత్ములదర్శించి పానీయములు వేడుకొని పాపపుతృష్ణంబాపికొనియెద (అని పర్ణశాల సమీపించి)



ఆ. వె. ఉటజవాసులార♦ యోతపోనిధులార
బుధసుతుండమీఁదు♦ భూమిధవుఁడ
నాతపమునడస్సి♦ తధికతృష్ణార్తుండ
మంచినీర మొసఁగి♦ మనుపరయ్య.

(అనితొంగిచూచి) అల్లదె యొక్కబ్రహ్మణ్యమూర్తి నివసించియున్నవాఁడో తాపసాగ్రణీ దయానిధీ దాహము దాహమయ్యా ప్రతిభాషింపవేమయ్యా.

క. దీనావనమునకంటెను
మౌనియతి యెక్కుడయ్య♦ మనుజున కార్త
త్రాణపరాయణుఁడగు నీ
ప్రాణికిఁ బానీయ మొసఁగి♦ బ్రతికింపఁగదే.

కన్నెత్తి చూడవయ్యా నామొరాలింపవేటికి మహాత్మా. (అనికోపముతో) ఏమయ్యా నీదురభిమానము మరియాదను విచారింపవు. మౌనముద్రవహించి పలుకరాకున్నఁ గూర్చుండుమని చేసంజ్ఞయైనఁ జేయరాదా యథార్థపు బ్రాహ్మణుఁడవేని భూతదయమాని నిబ్బరముగ నుందువా.

ఉ. గాత్రమొకించుకంతయును♦ గంపముఁ జెందఁగ నీకయూరకే
నేత్రయుగంబుమూసికొని♦ నిశ్చలపూర్ణ సమాధినిష్ఠకుం
బాత్రుఁడవోలె నూర్పిడక♦ ప్రాణములంబిగఁబట్టుచున్న నీ
కృత్రిమమౌనమెల్లఁ బరి♦ కించితి నోరినరాధమాధమా.

చూడు నీమౌనవ్రతముతోడఁ గమండలోదకములఁ జారబుచ్చెద. (అని కమండలువు లాగికొని) ఛీ ఛీ. నిర్జలకుంభమా నిష్ప్ర

యోజనమా భగ్నమైపోమ్ము. (అని పగులఁగొట్టి) కఠినాత్మ యెంత గారవించినను రస్వాంతమైనఁ జలింపవుగా. యింతటనైనఁ జలాశయమునకుఁ దోవఁజూపవురా పలుకవుగా. యేమి నీధైర్యము కానిమ్మా యురగమును నీకంఠమునకుఁ జుట్టెద నెట్లూర్పు గ్రోనెదవో చూతము. (అని పామును మెడకుఁ జుట్టి) ఛీ మూఢాత్మా నీమొగము చూడరాదు.

(అని రాజు నిష్క్రమించును.)

(ప్రవేశము మునిశిష్యుఁడు.)

మునిశి—(పూజాపాత్రము క్రిందపెట్టుచు) మాగురువుగారు నేడు యోగపట్టెధరించినారే యోహో ధావళ్యమయ్యో కాదు. కాదు నాగుపాము నాలుకలు దీటుచున్నది.

గీ. పెనఁగొనియెఁ గంఠనాళమ్ముఁ ◆ జెనటిపాము
గురుని ప్రాణానిలంబులఁ ◆ గ్రోలదలఁచి
కెరలినను జూచి పైఁబడ ◆ నురుకునేను
పామువదలించి తపసిఁ గా ◆ పాడు టెట్లు.

పెద్దలెవ్వరు లేరు. బాల్యకృత్య కాల్యమున నీయహింజెనకిన న్నాఁడసి నన్నుఁ జంపునేమొ.

చ. గరళము దుస్సహంబుగను ◆ గాటుచుఁ గ్రిక్కను గ్రూరజాతిలో
నురగము నమ్మరానిది మ ◆ హోగ్రపుజంతువు చంపఁ జూచునేఁ
గరములు సాచి మ్రొక్కెదను ◆ గారుణికోత్తము మందపాలునిం
గరునకు లేచి రక్షనుచుఁ ◆ గావన దేవతలార పిల్వరే.

అయ్యో నేను సర్పమారణ మందసమర్థుడనో పృథివ్యాది మహాభూతములారా మునికుమారునిం దోట్కొని వచ్చునంతవరకుఁ గుండలినోటఁ బడకుండ రక్షింపవలయు నిదె నేను సత్వరమునఁ బరుగెత్తుచున్నవాఁడ. (అని మునిశిష్యుఁడు నిష్క్రమించును.)

ప్రథమరంగము ముగిసెను.



## ద్వితీయరంగము.

---

అరణ్యము.

మునికుమారుఁడు కూర్చుండును.

(ప్రవేశము శిష్యుఁడు.)

మునికు—(విద్యార్థిని జూచి కౌఁగలించుకొని, చెలికాఁడా నీకు స్వాగతమె కదా? యాశ్రమస్థానమందున్న మాతాత మాతలకుఁ గుశలమే కదా? మాతండ్రిగారి తపోవ్యవసాయము నిర్విఘ్నముగఁ గొనసాగుచున్నదా! యుగ్రమృగములవలనఁ దపోవనమున కేయుపద్రవము లేదుగదా. (అన శిష్యుఁడు మాటాడకుండును. మొగము నెగాదిగఁ జూచి) మిత్రమా! నీమోమేల వెలవెల బోవుచున్నది. గుండియలు తటతటఁ గొట్టుకొనుచున్నవే కాళ్లు వణికింపుచున్నావు. శరీరమంతయుఁ జమ్మటగ్రమ్మినదే మార్గమధ్యమందు సింహశార్దూలములకు లికిపడి సాధ్వసమునఁ బరుగెత్తివచ్చినావా డగ్గుతికవడి మాటాడ లేకున్నావే యేమిట భయంపడితివిరా (అని వెన్ను జరుచును)

క. కన్నీరు నించియడలెద
లెన్నఁడు మాయయ్య గినియ ◆ డెరుఁగడు నీపై
విన్నం బోనేమిటికో
యన్నా నిన్నెవ్వరెగ్గు ◆ లాడిరొ జెపుమా.

సందియమేటికిఁ జెప్పరా.

శిష్యు—సీ. నోరాడ దేమంచు♦నుడువు మీఁదమ్ముఁడా
చెప్పక దీఱ ది♦చ్చెడుఁ గువార్త
యింతవాఁ డెవ్వఁడో♦ వెసఁ జొచ్చెనుట జమా
తనిపదచిహ్నలం♦ దందగలవు
దండంబు విరచి గ♦ ఖండలు వగిలించి
కాషాయములఁ జించి♦ గాకుపరచి
మాటాడకున్న యు♦ష్మజ్జనకుని పైనఁ
గూర్చి సర్పము వైచి♦ పారుటయును

గీ. గంఠమునఁ జుట్టుకొని యోఁ గ్ర♦క్కదల దిపుడు
కాల్వలై పాఱుచున్న ద♦గరళరసము
మానమో మరణచిహ్నమో♦ మారినుపడుటో
పలుకరించిన మాతండ్రి♦ పలుకఁడయ్యా.

ము—హా! జనకా (అని మూర్ఛిల్లును.)

శి—(కూర్చుండఁబెట్టి; గురుపుత్రా యూరడిల్లు మూరడిల్లుము.

ము—మాణవకా మాయయ్య కెట్టియిక్కట్టులు సంప్రాప్తించెనయ్యా

శి—అనుజా ప్రాణాంతకమైన పెనుబాము రిత్రాడువలె కంఠలగ్నమై యుంటకంటెఁ గష్టము వేఱొకటియా ప్రాణప్రియాణాసమయ మొండొకటి కలదా! యీసంకటముఁ దప్పింపలేకనే నీసముఖమునకుఁ బరుగెత్తి వచ్చితి.

ము—మ. కలకాలంబు విదేహమోక్షపదవిం♦గాంక్షింపుచుం గానలో
ఫలమో పత్రమొ కాయొ యొక్కటికి సం♦ప్రాప్తింప భక్షించి వ
ల్కలములు గట్టుక సిల వృత్తిఁ దపము♦న్గావించు మాతండ్రిపై



బలిమిం ద్రాచును వైవ నాఖలుఁడు కే♦భంగిం గరం బాడెనో.

చ. పరున కసాధ్యమైన గళ♦బద్ధక యోగముఁ గూర్చి నీతపః
పరుడని యెంచి సర్పగళ♦బద్ధక యోగముఁ గూర్చి నైజమౌ
మరణము యోగమార్గమున♦ మానితపద్ధతిఁ జెందనీక దు
ర్మరణము నొందునట్లు తల♦ వ్రాసెను దండ్రికి ధాత క్రూరుడై.

పుణ్యాత్మునకిట్టి యకాలమృత్యువును బ్రేరేపించి నీచపుచావుఁ గల్పింప నాదైవమునకు మాయయ్య యెంత భారమాయెనయ్యా.

శిష్యుఁడు—తమ్ముఁడా! కర్మానుభవమిట్లుండ దైవము దూఱఁబనియేమి "జాతస్య మరణంధ్రువ" మనుట శాస్త్రీయము నిందలేనిది బొంది పోవనుట లోకోక్తి. యేనెపముననైనఁ గాలము తుదిజూపఁ గూలక పోవశమా. ధృతిదూల శోకింపనేల.

ము—ఆ. వె. దైవమెట్టిదైనఁ♦ద్రాచుమాతండ్రిని
కంఠలగ్నమగుచుఁ♦గరచి చంపె
నిట్టి ఘోరకృత్య♦ మెవ్వరైన సైతురే.
శాపమిత్తు సర్ప♦జాతికెల్ల.

శి—సహోదరా పితృహంతను నిరూపింపలేక సర్పముల నేల శపించెదవు. కాకోదరము నీజనకుని కంఠమున కెట్లువచ్చెనో యోచింపుము.

ము—వడుగా దెలసె దెలసె మహావ్యాయాదోషాచరుని మదీయశాపాయుధమునకు బలియొసంగెదఁ గుశస్నానుండనై జలములు గొని తెమ్ము. (శిష్యుఁడు జలస్థాలిక నిచ్చును.)

గీ. వృక్షమూలవాసు♦వృద్ధుమాజనకుని
బదరిమౌననియతిఁ♦బలుకకున్న
సర్పదష్టుఁ జేసి♦చంపినకితవుండు
గూలుగాతతక్షు♦కునివిషాగ్ని.

(అని శాపజలము గ్రుమ్మరించి) సహోదరా! పితురంతికమున కుఁ బోవుదమురమ్ము. (అని నిష్క్రమింతురు.)

ద్వితీయరంగము ముగిసెను.

---

తృతీయరంగము.

---

మందపాలాశ్రమము.

(మందపాలుఁడు కూర్చుండును.)

(మునికుమారుఁడు శిష్యుఁడు ప్రవేశము.)

ముని—వర్ణిశ్రేష్ఠా నాకుడికన్నెలనో మిగులనదరుచున్నది.

శి—గురుపుత్రా యదియొక మహత్తరమైన శుభసూచకము.

ము—ఆహా! కాలవ్యత్యయము పితృమరణశ్రుతి చెవినాటి శోకసా గరనిమగ్నుఁడనై దురపిల్లుచున్న నాకెక్కడిశుభ మెక్కడి సుశకునము. (ముందుకువచ్చి) హా! పితా యీవిషదారి ని న్నుమ్రింగియు నీకంఠమును వదలఁజాలకున్నది. యీరావై రానుబంధనము.



ఆ. వె. హాతపోధనాగ్రి♦మా యిహా పుణ్యాత్మ
హాకృపాసముద్ర♦హాజనకనిను
సర్పగరళవహ్ని♦చటులోగ్రకీలలఁ
జావుమని విధించె♦నేవిధాత.

శాంతమూర్తి నీకూర్మికొమరుని నన్నుఁగన్నెత్తిచూడవేమయ్యా.

క. కని పెంచి పెద్దజేసిన
జననీజనకులకుభక్తి♦నల్పకయొంటి
న్వనభూములఁగ్రుమ్మరునా
కనుకూలింపడనిఁగోన♦నలగితొతండ్రీ.

ఉ. అక్కటతండ్రితండ్రియని♦యాఁకటమొందుటెకానిదుర్విషం
బెక్కినజీవముల్దొరగె♦నెన్నఁడొ యేగెఁ పునస్సజీవుఁడౌ
టెక్కడియాశచిత్తము త్య♦జింపక యున్నది కర్మబద్ధమై
యెక్కడితండ్రి నాకునిక♦నెక్కడిపుత్రుఁడ నేనుతండ్రికిన్.

ఓదర్వీకరమా పితృవియోగసంతాపము నేభరింపఁజాల దుఃఖమ పారమగుచున్నది. చచ్చినవాని నేమిసాధించెదవు నాయబ్బనుగరచి న కోరలతో నన్నుఁ జీల్చిచంపుము. జన్మాంతరమందేని పితౄణ ముఁ దీర్చుకొనియెద.

శి—సోదరా! యనువుకానివేళ నవాచ్యము లాడుకొనరా దూరడి ల్లు మూరడిల్లుము.

ము—ఆ. వె. పతియె దైవమంచు♦భావించుమాతల్లి
దైవమంచుఁదలతుఁ♦దల్లిఁదండ్రిఁ
దల్లికంటెనధిక♦తరమైతిఁ బ్రేమించు

తండ్రి స్నానబ్రతుకట నరమె నాకు.

గ్రామాంతరమందున్న మాయమ్మకు గర్భనిర్భేదనుగు నీమర
ణవార్త చెప్పఁబడిన యత్తత్క్షణము యచ్చోటంజావక యిహామం
దుండునా యయ్యో యీకట్టిదోసంగుపాసంగ నలసియున్న దోకదా.

మ. జనయిత్రిం బరికింపనేఁజనిన వత్సా యంచు సోత్సాహియై
ననుడాయంగని నీదుతండ్రిసుఖమున్నాడే మహారణ్యమం
దనిలాలించిన యమ్మకేమనుదునో యయ్యో యెఱింగింపుదా
వినిదుర్వాక్యము గుండెవ్రక్కలయి నిర్వీణత్వముం జెందదే.

సీ. గారుడమంత్రింబు గ్రక్కున జపియించి
విషమూర్ఛఁ దెల్పుడీ విహగులార
యుదిప్రయోగంబే మొ యేనుపరచి దీని
నుపసంహరింపుడీ యోగులార
జీవనౌషధమిడి సిద్ధక్రియాశక్తి
జీవింపజేయుడీ సిద్ధులార
యేయుపాయము చేత నీయహియాల్గునో
తల్కింపరారె యోతపసులార

గీ. గహనదేవతలార యేకరణినైన
మందపాలుఁడు వసమందునుప్రింతెదండ
శోకమున ననునారడి బోకయుండ
జీవవత్సితృనిగనన్నుఁ జేయవలయు.

మంద—(కన్నులు దెరచి) ముద్దులయ్యా యాపెయ్యవలె నార్చుచు
న్నావే యెవ్వనిం జీరెదవోయి. (అనిమెడతడవికొని) బా



పురే యీపాపపుపాము కాలపాశముంబోలి నాకంఠమునకుఁ
దగులుకొన్నదే. యేమిచిత్రి మేకులద్రోహి యాయుర్విహీ
నుడైన సర్పశవమును నాగొంతుకుంజుట్టెనురా! యేదురా
త్ముండింతటి పనికిలోనైనాడురా బాలకులారా యీదురా
గతమెవ్వారిది.

ము-ఉ. కుండలినీదుకంఠమునకుఁ గూర్చుటయొక్కటి గాదహంకృతిం
దండకమండలమ్ములను భగ్నము జేసియు దండహస్తుడై
భాండములన్నియుం బగులఁ బాదియువస్త్ర చయంబు జించినీ
చుండెట కేని జాటురికెఁ జోరబిడాలము డాగుపొలికన్.

మంద—పుత్రాకారణము లేని పగబూనిన యామానవుం డేదేశస్థు
వాడైయుండును.

ముని—జనకా మాబాలిశుఁడే దేశస్థుడైన మనకేమిచింత నేనుమా
మకీన తపోవనమునుండి కుశాగ్రబుద్ధియగు మనవిద్యార్థివల
న నీవర్తమానమెరింగి యిట్టి దోసంగు పొసంగించిన యా
ద్విపాత్పశువునరాళ దంష్ట్రాకరాళంబై విషజ్వాలాభిలమగు
తక్షకవక్త్రబిలాంతరాళమునఁ బ్రథమ కబళంబగునట్లు శా
పంబిచ్చితిగదా పునర్విచారమేటికి.

మం—(క్షణకాలము గన్నులుమూసికొని)

ఉ. ఓరిదురాత్మ నిర్దయుఁడ యూర్జితశాంతమ దెందుఁబోయెరా
ధారుణి నాల్గుపాదముల ధర్మవునిల్పి ప్రజానురక్తమై
యూరవసించువారివని నుండెడివారల నైకమత్యమే
పారగబ్రోచునట్టి హితభావుఁబుమూరవుఁజావఁదిట్టితే.

కఠినహృదయా! నీవు బుద్ధిహీనుడవు "పుత్రశ్శత్రురపండిత" యనునీతి నీతలనిలచినది కృద్ధులగు మస్బద్ధులు గుణాగుణములు విచారింతురా గురువధ కేని యోచుదురా.

ఉ. కోపియొనర్చుగోవధముఁ♦గోపియొనర్చును బ్రహ్మహత్యయుం
గోపియొనర్చుస్త్రీవధముఁ♦గోపియొనర్చును గేహదాహముం
గోపియొనర్చుబాలవధఁ♦గోపియొనర్చు మరెట్టిసేతయుం
గోపము పాపహేతువది♦కూడదు తాపసి యైనవానికిన్.

ఛీఛీ విప్రరూప చండాలా నాకట్టెదుట లేచిపొమ్ము.

ము—దయానిధి యా రాజచంద్రుని బ్రతికింపవలయు నజ్ఞానకృతమైన నాపాపమునకుఁ బరిహారోక్తి నియమింపవలయు (అని కాళ్ళపై బడును.)

మంద—పురూరవచక్రవర్తి దీర్ఘాయుష్మంతుడయ్యెడుఁగాక కుమారా లేలెమ్ము.

గీ. కుంభినింగల సార్థత్రి♦కోటితీర్థ
జలములతినిష్ఠఁ ద్రిషవణ♦స్నానవిధుల
నడుపుకొంచును జాంద్రాయ♦ణవ్రతమును
దక్షిణముజేయు మొకభూప్ర♦దక్షిణంబు.

పాపపరిహారము కాగలదు. సంధ్యాసమయమైనది కాలోచితము నకై గంగాతీరమునకుం బోవుదము రమ్ము.

(అని మువ్వురు నిష్క్రమింతురు)

తృతీయరంగము ముగిసెను.



## చతుర్థరంగము.

---

అరణ్యము.

(పురూరవుఁడు ప్రవేశము.)

పురూ—హా! యూర్వశి యూర్వశి యెక్కడా నీవెక్కడఁడాగితివే.

సీ. పాన్పున రేపగల్♦పవళింతుముగాని
పాల్మాలియుంట యెప్పటికిలేదు
పక్కమరల్పుల♦పనులు సేతుముగాని
పాల్మాలియుంట యెప్పటికిలేదు
చక్కెరకెమ్మోవి♦చవిగోరుదుముగాని
పాల్మాలియుంట యెప్పటికిలేదు
చిత్రబంధనలీల♦జెలరేగుదుముగాని
పాల్మాలియుంట యెప్పటికిలేదు

గీ. తనువులొక్కటఁ జతగొల్పి♦తనివిసనక
గ్రుచ్చికౌగిళ్ళమరుముద్దు♦లిచ్చుకొనెడి
నాటిమమతయుఁ దలపక♦నాతి నీవు
పాసితేనన్నుఁ గానల♦పాలు జేసి.

గీ. మనసుమర్మము గనుపెట్టి♦మనలుకొల్పి
తగులమంతంతకెక్కుడై♦తలకునెక్క
నదిగో యరచేతవైకుంఠ♦మనుచుఁజూపి
కల్లజేసితె కనులకుఁ♦గంతగట్టి.

హరిహారీ యంతదుష్కాలను కాంతారమునఁజూపు మేరబరికించినను నిర్మనుష్యముగనున్నది. యింకనాయింతిజాడ నెవ్వారినడుగుదు నాయధికార మడవిపాలాయెనే సురకాంతఁజూపుడని యెవని బెదరింతును. (అని యోచింపుచు) ఏమి నాయున్మత్తప్రలాపములు నరులు లేకున్న వానరులు లేరా వృక్షముల చేతనములైనఁ బక్షులచేతనములా యదిగో రాజహంసము రత్నాంకురముల భక్షింపుచున్నది. యీరానాభాగ్యము.

గీ. వ్యోమగంగాప్రవాహమం♦దోలలాడి
నల్వ తేజీలు గమకించు♦నడుఁపులెల్లఁ
దప్పులనుదిద్ది తనకున్న♦యొప్పుగరపు
మించుబోణినిఁగంటిరా♦యంచకొదమ.

మాయురే యీవగానసౌకము సుదృగ్మానసాపహారియని యేమొ మరుమాటాడకున్నది యేమి దీనిగాంభీర్యము—

చ. సరసవచోనిగుంభనపుఁ♦చందము శారదచేతిచిల్కకుం
మురిపెపు పల్కుపొందు శిరి♦ముద్దులకోడలి చేతిచిల్కకుం
గరపుచునన్న మాటల నె♦గాదిగ నాడెద రాయటంచు బె
ల్కురబెదరించు నేర్పుగల♦కోమలిఁగాంచితె రాజకీరమా.

(చిలుక పారిపోవును) శుకమా మొకమోటమైన విచారింపక కింశుకమునకై పారెదవా కింశుకవృత్తిమాని సురసుందరినిఁజూపవే.

గీ. ఇందుబింబములోనున్న♦యిఱ్ఱిచూపు
శివుని కెంగేల నెలకొన్న♦జింకచూపు



చూపులాయని తనబెళ్కు♦చూపుఁజూపు
కోమరుచిత్తరిఁగనుగొం టె♦కొదమలేడి.

(లేడిపారిపోవును) కురంగమా యాబంగరుబొమ్మకై నీకురంగట నంగలార్చు నామొర పెడచెవిఁబెట్టి యథనప్రసంగియని చెంగుచెంగునఁ జెంగలించెదుమి కెదవా యేమినీపొంగు వంచకులాలు మగల నెడబాపగలరుగాని యనుసంధానింపనేర్తురా వేరు పెంపుజెరచి కాపురాలుగూల్చను వంశాన కొక్కఁడుజాలు నాకౌసల్యకొడుకును గోడలిని మీవాఁడు గాదన్ని పాట్లుపరచినది యోఖంజరీటమా యోకలవింకమా మాచిలుకలకొలికిని మీరువీక్షించితిరా భళిరే యేమినాసుకృతము పాలపక్షి! పాలపక్షి! యీశకునము సర్వోత్తమమైనది. (అని నిక్కిచూచి) కికీయనునది నీళ్ళుముచ్చటయో క్షణకాలముననే ఖేదమోదములు సమకూరినవే.

గీ. పాలయడియాసఁ బుట్టించి♦పాలముంప
నీళ్ళనుచ్చెది యాయాస♦నీటముంచె
నదినిజమొకాక రెండవ♦దిదినిజమ్మొ
కడకునీవేనిఁజెప్పవే♦కన్నెవేడ.

(శుశోభప్రవేశము) అద్దిరా నాముద్దులాడి యల్ల మద్దికవలమాటున కిట్టట్టుపరుగెత్తుచున్నది. యోసుందరాంగి పోకుపోకునిలునిలు.

క. మరచితివో నీనాథుని
వెరచితివో దుష్టసత్త్వ♦విహగాగ్ఘటికిం
దరుణి నిలునిలుమన్ననుఁ
బరచుచు నన్నింతదుఃఖ♦పరచెద వేలా.

గీ. పువ్వుటిరములార మా♦పువ్వుబోణి
పొంచిమిమ్మవలికి దూరి♦పోవునప్పు
డంతికమునకు నేవచ్చు♦నంతదాక
తీగయురు లొడ్డికాళ్లు బం♦ధించరమ్మ.

(మరల శుశోభ పరుగెత్తును.)

శా. నీవెంటంజనుదెంచు పేదపయి న♦న్నిర్లక్ష్యభావంబుతోఁ
బోవంజెల్లదు రమ్మురమ్మ దయతం♦బోనాడిపోదేని న
న్నావిర్భాఁడువధించునట్టి యుకృతం♦బున్బొందనీ కేటికిం
రావే ప్రాణమునిల్పవే మరల వే♦రక్షింప వేయూర్వశీ.

గీ. కోలుపులఁలార సింగంపు♦కోడెలార
మన్నుబిళులార యేనుంగు♦గున్నలార
బొబ్బలిడి బృంహితంబుల♦నుబ్బడంచి
యచ్చరను రిచ్చవడఁజేసి♦యాపరమ్మ.

(శుశోభ యదృశ్యమగును) హాదైవమా! మెఱుపుతీగెవలె మెరసి క్షణములో మాయమైనది. నాచిన్నారిని దుష్టమృగములు మింగిన వేమొ యేవంకంగానరాదే. యోకమలాకరమా! యారమణీమణి నీనిర్మలవారి పూరమందుఁ డాగియున్నదా. (అలల నవలోకించి) మందమతీ నీడెందమును దస్కరించిన యాచందనగంధి నాయందు న్నది. రారమ్మనునట్లు తరంగహస్తములతో నన్నాహ్వానింపుచు న్నది. యాబిత్తరి యిందుండక మానదు. (అనిసమీపించి కొలను లోడిగ్గి వెతకుచు)

సీ. నాచుతీవెలుగాని♦నాతిక్రేవలిగాదు
కలువరేకులుగాని♦కనులుగావు
బిసవల్లికలుగాని♦వెలది చేతులుగావు
కంబంబుగాని♦కంఠంబుఁగాదు
కోకముల్గాని చ♦న్గుబ్బలుగావుతా
బేళ్లుగానివ్వి మీ♦గాళ్ళుగావు
హల్లకమ్ములుగాని♦యడుగుదోయియుఁగాదు
పుండరీకముగాని♦మోముగాదు



గీ. మకరికలుగాని యువిదజం♦ఘికలుగావు
తీగెపగడమ్ముగాని వా♦తెరయుగాదు
తన్వియవయవములకు నా♦ధారమైన
గానుఁగనిపింపదదిచాల♦గగనమయ్యె.

కమలాకరమా మాకలహంసగామినీ నీయందేచాయను గానరాదు. మకర కర్కట కుళీరతి మీతిమింగిలాదులకు నాహారంబె గల్పించితివో వరుణలోకమందుఁ డాచితివో గ్రక్కున వినఁజెప్ప చెప్పవేని యాగ్నేయాస్త్రమున నిన్నింకించెదఁజూడు. (అని బాణ మెక్కించును)

(భేకనాయకుడు ప్రవేశము.)

భేక-చ. వలదిక నెక్కుడింపుమన♦వద్యగుణాకర వహ్నిబాణము
న్వలదుత్యజింపసాధువులు♦వధ్యులుగామియుసర్వదాహకం
బలవడఁజేయుదీనయశ♦మారడిపుచ్చక జాతశత్రువై
జలచరజంతుసంతతుల♦జంపుటశౌర్యమొ రాచవానికిన్.

పు—తాపః
భే—ఇష్టబః

పు—మహానుభావా! నాకెక్కడి యిష్టబంధు దర్శనము నా ప్రాణమునకంటె నెక్కుడు ప్రియురాలిని మ్రింగినవి యీచేదుపురుగులు వీటిని వధింపనీక నేల నివారించెదవు. తమరాక యెక్కడినుండి.

భే—వరుణలోకమునందుండి వచ్చుచున్నాడ.

పు—అయ్యా, వరుణలోకమందు నాప్రియురాలగు నూర్వశిని జూచితివా.

భే—వరుణాలయ మందత్తన్వి గానరాదు దేవకాంతయగు నూర్వశి యెక్కడ నీటిపురుగులు మ్రింగుటెక్కడ విచారింప నక్కకు దేవలోకమునకున్నంత వాసియున్నదే యందుకేనా చంపం బెంపరివైనావు బాగుబాగు నీన్యాయప్రవర్తనము.

పు—వరుణలోకమం దేన్యాయమో మనయుభయులకుం దెలయును. గన్నబిడ్డలనక పిన్నపాపల గుటుక్కున మ్రింగుదురు. వీరంతకంటె నేఁజేయుపని లోకవిరుద్ధమా.

భే—తక్కువవారిపైనఁ దారసిల్లుట యెక్కువవారికిఁ గడునీచము.

పు—మానీంద్రమా! యల్పులా వీరలోడల కోడలేదిగ మ్రింగునా. మర్త్య మల్పులకెక్కడిది యోడలు మ్రింగువారికి నూర్వశిని మ్రింగుటలెక్కా యీసుద్దికేమిగాని మీనామధేయమేమి.

భే—నన్ను భేకనాయకుఁడని వాడుదురు.

పు—తెలసెఁదెలసెఁ దమచుట్టము లిందున్నవారుగదా యెట్టయిన నీగండము గడుపవలయునని యాపనియందలి తహతహచేత



నిన్ని శ్రీరంగనీతులు బోధించితివి యెట్లయినఁ జంపకవిడువను (అని బాణమెక్కుబెట్టును)

భే—(బాణమును బట్టుకొని)

చ. ఘనుఁడవుగాని యల్పుఁడవు ♦ గావు గ్రహింపవు బొంకుఁ దథ్యము
న్మనసిజుఁడగ్నిరాతుఁడభి ♦ మాన ధనాహరణార్థమివ్వని
న్నినుభ్రమియింపఁ జేయుటకు ♦ నిల్పిన మోహనదీపమట్లసొం
పొనరు శుశోభ గానియది ♦ యూర్వశి గాదు నిశాకరాన్వయా

శుశోభయనునది. నావరకుమారిక యెందరెందరో రాకుమారులు నీవలె నాటక్కులాడి మాయలకుంజిక్కిరి. పెక్కుతెరంగుల బేలుపడిరి. యాగతముఁ జెప్పెదవిను మెల్లినీకు నూర్వశి సంయోగముకాగలదా! బింబోష్ఠి యిప్పుడు సరస్వతీ తీరమందుఁ బ్రియవయస్యలతోఁ గ్రీడింపుచున్నది. నమ్ము నాకూతుం దెచ్చి చూపెదఁ దిలకింపుము.

పు—మునిసింహమా! శిష్యునిపై వాత్సల్యతనుంచి మీమనస్సువచ్చినట్లు గావింపుము.

భే—కం. రావే నాకులదీపిక
రావే రతిచేతిచిలుక ♦ రత్నశలాకా
రావే మోహనవల్లిక
రావే నాముద్దుపట్టి ♦ రావె శుశోభా.

(శుశోభ ప్రవేశము.)

శు—నాన్నగారు నమస్కారము.

భే—యిటురమ్మ.

పు—ఋషీంద్రా మీసమగ్రానుగ్రహమునఁ బ్రేయసీవర్తమానము ను వీనులారవింటి విద్యుల్లతావిగ్రహయగు సుశోభను నీమూలకముగఁ గనుగొంటి పాపపుపొంతఁ బోకుంటి నేనికనరిగెద.

(అందరు నిష్క్రమింతురు.)

చతుర్థరంగము ముగిసెను.

---

## పంచమరంగము.

---

సరస్వతీ నదీతీరము.

(మేనక—ఊర్వశీ—తిలోత్తమ ప్రవేశము.)

మేన—అక్కా! యీసైకతప్రదేశము ప్రచ్ఛాదిత శరచ్చంద్రాతప మోయనఁ బిండినెరపినట్లుఁ గడువెల్లతనముగఁ జూపరులకుఁ గన్నులపండువఁ గల్పింపుచున్నదమ్మా.

ఊ—చెల్లెలా యెల్లవారల కుల్లాసముల్ల మంచుల్లసిల్లఁ నల్లనల్లన వీచుపిల్లవాయువులు గంధంపుకొండ నెత్తములయందలి చందనముల నాగియాగి యారామ తరువాటికల లతకూనలతో విహరించి యలసియలసి నదీతరంగ డోలికల నలపుదీరున ట్లూగియూగి శైత్యమాంద్య సౌరభంబులఁ గొలుపుచు నెట్లు గమగమ వలచుచున్నవో కనవే.

తిలో—సోదరీ! యీనదికిఁ నిరుకెలంకులఁ గలకలధ్వనులతో నలబలంబుగ వ్రాలినకలహంసలు ఘులఘులాచరితంబగు గంటల



మొలనూళ్లవలె నెట్లుభాసిల్లుచున్నవో పరికింపుము.

మేన—మగువా యీసొగసు కేమి పగడంబులకు జగడంబులుఁ జూపి డంబునీరిన కెంపుసొంపు మరపింపఁజాలు చక్కని ముక్కుకొనల నెన్వరివెన్నులు నివ్వటిల్ల శిరీషకుసుమములకుఁ దమశరీర సౌకుమార్యము నప్పగించి మెప్పింపఁగల యీ చిలుకగుంపు కొండలంగండడంచిన యాఖండలు నిధనుఃఖండముంబలె నెట్లుఁ గాన్పింపుచున్నదో విలోకింపుము.

ఊ—పల్లవోష్ఠి వల్లవీజనముల కెల్ల గోధనముల కాహ్వానసాధనంబగు పిల్లనగ్రోవిపాటనుఁ గర్ణరసాయనముగవిని పటిరకోటరములఁ బన్నగకాంతలు షడ్జస్వరములని భీతిల్లుచుండఁ గ్రేళ్లురుకుచున్న యీ కన్నెలేళ్ళు పచ్చికమేయుటను మరచి తదేకధ్యానముగ నెట్టువినుచున్నవో చూడుము.

తిలో—ఎలనాగా యీనదీమతల్లి విరహార్తయైన విరిబోణివలె నానాటికిఁ గృశీభూతలహరియై హీనదశనొందుచున్న దివిభాత నెడఁబాసిన వియోగదుఃఖమా యేమి.

మే—కాకేమి చిరకాలముగఁ జేసినస్నేహము మరచుట కష్టము గాదటే.

ఊ—లతాంగీ పూచితనర్చిన యీలతాకూన పుష్పాదులం దొప్పఁదోగి సహకారసాంగత్యమునకు దూరస్థమైన యొప్పులకుప్పవలె కుప్పఁగూలి తెప్పరిల లేక యొప్పుచెడి వెలవెలబారుచున్నదమ్మా.

తి—ఉచితానుచితంబులనక యొరులకొరకుఁ దెంపరియైన తెరవప

ని యంతియెగాదటమ్మా.

మే.—కుసుమసుగంధియాజక్కవ వెలందిబిసకిసలయములఁ గసుక్క మనంగొరకి తనపెనిమిటికి ముక్కుకొన నందిచ్చి కుత్తుకఁ గుత్తుకనంట నివురుచుఁ జెక్కిటఁ జెక్కిలి మోపి యెట్టిమక్కువఁ జూపుచున్నదో కనుగొనుము.

ఊ.—అనుజా! యావినోదమున కేనిఁగాని మనోభవుని శరవనంబులనందగు నీలతా భవనములంద యత్నసిద్ధముగ మంటలెగయు మాణిక్యదీపములును మరుత్ప్రచలితములై రాలినపూలు పూసెజ్జలవలె నేర్పరుపంబడిస్వర్గభోగమను మాటమాత్రమైన దలంపుకురానీకున్నవి. సఖీ స్వర్గమనితలంచిన నామనస్సు వితాపితలగుచున్నది.

తిలో.—పుష్పబోణులారా నవ్వులచుకొనకు డెవ్వఁడో మగవాఁడీ తీరమునకువచ్చుచున్నాఁడు మనమా పొదరింటిమాటునకుం జేరుదమురండు. (అని గమనము నటింతురు.)

(పురూరవుఁడుప్రవేశము.)

పురూ.—(నదిసమీపమునకుఁబోయి) జగజ్జననీ లోకపావని నదీరూపిణీ సరస్వతీదేవి నమస్కారము. నామనవియాలకింపు.

ఉ. పుట్టుచుఁ గిట్టుచుం జగతిఁ♦బోవుచువచ్చుచుఁ గర్మబద్ధులై
యెట్టుఁజరింతురో యెవని♦కెద్దివిధాన మొయట్టిచందముం
బట్టిశుభాశుభంబులను♦ఫాలతలంబున వ్రాయుబ్రహ్మకుం
బట్టపుదేవివై యెసగు♦భారతి సూపగదమ్మ యూర్వశిన్.

బ్రహ్మసంబంధముచ్చరించితివని క్రోధమున ఘూర్ణిల్లు



చున్నావా వేగిరింపకుము తల్లీ నాయది నిందాస్తుతిగాదు క్రోధము డిగి నాయూర్వశినిఁ జూపు (అని ప్రవహించునదిజూచి.)

గీ. మదిమగండూడె వయసువాఁ♦డోద వెనంచు
సాగెదవు కానిసాగర♦సంగమమున
కెక్కడను దిక్కులేని చో♦నక్కమగఁడె
దిక్కనెడిమాట నీయంద♦నిక్కమయ్యె.

(అని హటాత్తుగ నూర్వశిఁజూచి.)

శా. ఔరా గంటినిగంటి యజ్ఞహృదయ♦వ్యామోహవిద్యుల్లతా
తారళ్యాధికరూపవిభ్రమకళా♦తారుణ్య వేల్లత్సుధా
వారాశిం గుణరాశి నూర్వశినిదె♦వ్యస్త్రీసమోపేతయై
తారాంతరతరోహిణీయువతిచం♦దంబున్విడంబింపఁగన్.

తలోదరీ యింత తెగువ సేయుటకు నీమనస్సెట్లొప్పిన దే.

ఊ.—ధరారమణాధీశులైనవారు యోగవియోగము లొదవినచో ధైర్యము విశనాడి దీనులవలె నాక్రోశింతురా చాలుఁజాలు మదోన్మత్తతం జెడక నీయూరికిం బొమ్ము.

పు.—కం. తనుమధ్యా నీకంటెను
మనసునకుం గూర్చునట్టి♦మగువలుగలరే
వినుమింద్రభోగమనుచుం
గనుపింపఁగ వేరయొకటి♦గలదే చెపుమా.

ఊ_శా. భూమిం జారులు లేరె జారిణులకై♦పోనాడ రేరాష్ట్రము
ల్గామక్రీడఁ బెనంగ రేదనియకం♦గామాంధులైయుండరే

కానరాత్రింబడియొక్కఁడేయనియువియోగ♦ప్రాప్తిసంధిల్లిన
నిన్మమాట్కింబరకాంతపొత్తుకొఱకై♦నీకాటకుంబూనెనే.

రాజేంద్రా యిటువినుము.

గీ. నెలలు పండ్రెండుగడున న♦వ్వలను మనకు
మగలసాంగత్యమబ్బెడు♦మనుజనాథ
పడయఁగలవీవు సామ్రాజ్య♦పదవికెక్కి
వెలయఁజాలిన తనయుల♦విదితనయుల.

పు—(సంతోషముతో) బంధుజనులారా నాకిక సెలవు.

అందరు—రాజచంద్రా నీకుశుభమాఁగాక పోయిరమ్ము.

(రాజు నిష్క్రమించును.)

(అప్సర లదృశ్యులగుదురు.)

తృతీయాంకము సమాప్తము.

---

# బుధకుమారచరిత్ర

చతుర్థాంకము.

ప్రథమరంగము.

(ఊర్వశి ప్రవేశము.)

ఊ—(ఆయువును ముద్దులాడుచు.)

సీ. అప్పవచ్చెరపాల♦కుప్పమీముదితాత
యేడ్వకునాకూన♦యేడ్వకయ్య
నీతాతతండ్రియు♦నెలబాలుఁడైవచ్చె
నేడ్వకునాకూన♦యేడ్వకయ్య
బుధుఁడుమీతాతయు♦బుద్ధిఁజెప్పగవచ్చె
నేడ్వకునాకూన♦యేడ్వకయ్య
యికనొకక్షణములో♦నేతెంచుమీతండ్రి
యేడ్వకునాకూన♦యేడ్వకయ్య

గీ. యుగ్గువెట్టెద నమృతంబు♦నూరుకొమ్మ
పాలుఁగడుపారఁద్రావింతు♦లాలఁబోతు
బుద్ధిఁజెప్పించి నీతండ్రి♦భూములెల్ల
నేలనిప్పింతు నాకూన♦యేడ్వనేల?

ముద్దులయ్యా అత్త త్తయనుచున్నావా? యత్తాయనుట యా

యీవునకే యవ్వాయనుము బిడ్డా!

క. అవ్వయగు తారరెండవ
యవ్వను రోహిణినిఁగూడి♦యరుదెంచెఁగళ
ల్నివ్వటిలు మనుమఁడవుగద
నవ్వర యవ్వలనుజూచి♦నాభాగ్యంబా!

అమ్మక్కా! నేఁడేలనో యీబాలకుఁడు పోరువెట్టి నిద్రపోక వెక్కి వెక్కి కడుపుబ్బ నేడ్చుచున్నాఁడు.

గీ. ఎట్టుబుజ్జగింప♦నేడుపుజాలించి
నిద్రఁగొనఁడు రాచ♦నిక్కు లేమొ
యితనిఁగొంచుపోదు♦లేనడ్డపడరాను
జూచివాఁడరార♦బుట్టఁదేరా.

(పురూరవుఁడు ప్రవేశము.)

పు—ఊ—(ఒండొరుల గౌఁగలించుకొందురు.)

ఊ—సీ. నాచెల్మిఁబాసి యి♦న్నాళ్ళెట్టులుంటివి
పాయఁజాలనటన్న♦మాయకాఁడ
నాజంటవిడచి యి♦న్నాళ్ళెట్టులుంటివి
జోడువీడనటన్న♦సొగసుకాఁడ
నాపొత్తుమరచి యి♦న్నాళ్ళెట్టులుంటివి
మరపురాదనునట్టి♦మానధనుఁడ
నాసొంపుజూడ కి♦న్నాళ్లెట్టులుంటివి
కన్ను లేదురటన్న♦వన్నెకాఁడ
గీ. పయ్యెద చెరంగుకొసయడ్డ♦మయ్యెనేని



ప్రాణములు పోవుననునట్టి♦భ్రమతవిడచి
నిముసమాగడియ యాజాము♦నిబ్బరింప
నేఁడుగడపితి వెట్లొకో♦కోడెకాఁడ.

పు—(ప్రక్కనున్న పిల్లవానిఁజూచి) బాపురే! యీపసిబాలకుండె వఁడు ముద్దులమూట మురిపెములగని కుమారులగు బిడ్డలు కోటిమందియొందుకు నీతఁడొక్కఁడేచాలు కులముద్ధరింప.

ఉ. వచ్చియురానిదంతములు♦వచ్చియురానివి ముద్దుమాటలు
న్వచ్చియురానికొన్నడలు♦వచ్చియురాకలు నవ్వునవ్వుమో
మచ్చెరువారఁజేయఁ దమ♦యాత్మజులంగని సంతసించువా
రెచ్చటనేమిపుణ్యముల♦నెన్నియొనర్చిరొ యెంతధన్యులో.

ఊ— గీ. ధరణినాయక యేనొక♦దర్పణంబు
తత్పరస్థిత బింబంబుఁ♦దవరనీవు
బింబసహకారియైన య♦ద్దంబునందు
నెద్దిఁజూపట్టునదిగ భా♦వింపుమితని.

పు—బింబోష్ఠి! దర్పణమందు బింబమే ప్రతిబింబమై చూపట్టు.

ఊ—అట్లయిన నీవేయితఁడు.

పు—ఆ. వె. చిన్నియన్న రార♦చిరుతపాపడరార
నన్నుఁగన్నతండ్రి♦నాన్న రార
చందమామకన్న♦నందమౌచిన్నారి
కూనరారముద్దు♦కొడుకరారా.

(అని ఆయువునెత్తుకొని.)

గీ. భావపరితప్త జనదుఃఖ♦భంగురంబు
రంగదానంద వీచీత♦రంగితంబు
అంగసంగి సుఖస్పర్శ♦నాంగణంబు
మంగళకరంబు బాలకా♦లింగనంబు.

(అని కుమారుని ముద్దుపెట్టుకొని నూర్వశి చేతికిచ్చి.)

సన్నుతాంగి యీపిన్నాతనికి నిద్రవేళ యయినట్లున్నది. యావలింపుచున్నాఁడు. డోలికయున్న మేడకుంగొనిపొమ్ము. నేను దివిజపుర వైభవమును దిలకించివచ్చెద.

(నిష్క్రమింతురు.)

ప్రథమరంగము ముగిసెను.

—o—

## ద్వితీయరంగము.

ఇంద్రునికోర్టు.

(ఇంద్రుఁడు, మంత్రి, భటుఁడు కూర్చుందురు.)

పాశబద్ధుఁడైన పురూరవునితో చిత్రరథాది గంధర్వులప్రవేశము.)

ఇంద్రు—దండనాయకా! చిత్రరథాబంధప్రాప్తుఁడైన యీబాలిశుఁడెవఁడు నీవచ్చినపనియేది?

చిత్ర—దివిజరాజా! దండము. (అనినమస్కరించి)

చ. దొరకెనుమాకువీఁడెవని♦దూతయొయెవ్వఁడొమానవాకృతిం
సురపురమర్మముల్వెతుకఁ♦జొచ్చిననేనొక గూఢచారినై



తిరిగితి వీనివెంటపతి♦తీవ్రతరంబుగ మాయకాని చొ
ప్పెరయగ నేరరైరిసుర♦లెవ్వరుదోచ దిచేయుచిత్రమూ.

కావున నీమాయకునిబంధించి నిటఁదోడ్తెచ్చితి. దేవర విచారించెదరుగాక.

ఇ–శా. ఏరాయోగముగాత్మ నిర్జరపురం♦బీరూపుతోఁ జొచ్చినీ
వీరేయింజరియించుటే పనికిఁదో♦హీనికృష్టంబైన యా
కారంబెద్దియొ చూపుజూపకునికిం♦ఖండింతునీశీర్షము
న్వీరోద్రేకముఁ బూని యద్రిశిరము♦ల్వేటాడుదంభోళిచే.

కావున నీనిజస్వరూపముజూపి నిక్కముదెల్పి ప్రాణములుదక్కించుకొనుము.

పు–ఉ. ఏలికవైజగత్త్రితయ♦మేలుచు మేలు భళీయనంగది
క్పాలురలోన మేటివయి♦భండననీముల దానవాళిపై
వ్రాలికులాచలంబులను♦వ్రచ్చిన వజ్రముచేత మానవుం
గూలిచె వజ్రపాణియనఁ♦గొప్పకుఁ గొంచము కాదెవాసవా

అయ్యా, నేను మానవుఁడగాని దానవుఁడఁగాను.

ఇం—అద్దిరా, యనృతవాది నీసుద్దులికఁజాలు. మానవుఁడెంతవానికీపాటి మహిమయునా.

పు—సురేంద్రా! దేవతులకేని ధర్మపథంబుఁ దప్పఁద్రొక్కుటమేరగాదదిగాక నీసభ సుధర్మగాని యధర్మగాదు నేను యథార్థపుమానవుఁడ మామానవులకుంగల సనాతనధర్మమగు రాజనీతివినుము.

క. దండార్హులైనవారల
దండింపక యున్నరాజు ♦ ధర్మముడంగుం
దండింపఁదగనివారల
దండితులుగఁ జేయుప్రభుఁడు ♦ తానయడంగున్.

మం—సురరాజా! వీని నెందుకు గారించెదవు. నరభోజనుఁడని మోసపోయితిమి రాజుగాని మనుష్యమాత్రుఁడుగాడిక నీచెఱుతలంపు విడుము.

ఇం—గంధర్వనాయకా? యితడు మహాధర్మవేదియట యీనీతిధురంధరుని బంధవిముక్తునిగావింపుము.

చి—(పురూరవుని బంధవిముక్తుని జేయును.)

ఇం—పురుషసత్తమా! నీకాపురంబగు పురమెయ్యది.

పు—మధ్యమలోకమందలి ప్రతిష్ఠానపట్టణము.

ఇం—నీవేవంశపువాఁడవు.

పు—చంద్రవంశ్యుఁడను క్షత్రియుఁడను.

ఇం—బుధపుత్రుఁడైన పురూరవసార్వభౌమునకంటెఁ జంద్రవంశ్యుఁడున్నవాఁడని మేమువినము. తమవంశమునకు మూలపురుషుఁడెవ్వఁడు.

పు—ఓషధీశుండును గళానిధియునగు శశాంకుఁడు మాకుమూలపురుషుఁడు.

ఇం—చంద్రునకు మూఁడవతరమువాఁడు పురూరవుఁడనియు నాతఁడాధునిక చక్రవర్తియని నారదమునివలనవింటి నాపురూరవు



నీవేమైన నెఱుంగుదువా.

పు—తన్నుఁదానెఱుగని మానవుఁడును గలఁడా.

ఇం—(సింహాసనముడిగ్గి)

గీ. అన్న నాజంట నర్ధసిం ♦ హాసనమునఁ
గూరుచుండుపురారమ్ము ♦ కొంకవలదు
సహజశత్రుఁడవను బుద్ధి ♦ జాడ్యమొదవి
రాజసింహమ నేనప ♦ రాధనైతి.

(అనికౌఁగలించుకుని సింహాసనమునఁ గూర్చుండఁబెట్టును.)

ఉ. మాయపు రక్కసుండవని ♦ మాభటుఁడీతఁడు గ్రూరబుద్ధియై
పాయనికిన్క నిన్నుఁ బటు ♦ పాశనిబద్ధునిఁ జేసె జేసెఁబో
చేయగరానివంచనము ♦ జేసితినేనును దుర్విచారినై
నాయపరాధము న్మరచి ♦ నన్నుక్షమింపుము రాజనందనా.

పు—పాకశాసనా ప్రమాదవశమున మించివచ్చిన పనికిఁజింతింపనేటికి మాననీయులైన దేవతల తర్జనభర్జనములు మానవులకవమానములా యుపాధ్యాయుఁడు శిష్యులకు నీతిబోధింపుచు గద్దించిపలికిన నది యవమానమనుపెట్లు చిత్రరథుఁడు నన్ను నిర్బంధింపఁజాలఁడు. కార్యార్థినై నాయంతట నేన వీనికింబట్టుపడితి.

ఇం—ఇలాతనయా నీవుమాకుఁ బ్రియమిత్రుఁడవు సుహృత్కార్యము నెఱవేర్చుట నాకత్యావశ్యకము. నీకోరినది నామహేంద్రపదవియేని నీయొక మానభేదబుద్ధి విడచి సత్యసంధుఁడవు గన్ను.

పు—సునాసీరా నీవునాకు మ్రొక్కఁదగినవేల్పు వక్కరందీర్చుచుట్టమువు చేయుఁదగినపని దేవరవారిదర్శనముఁగోరందగిన వస్తు పూర్వాశియుఁ దక్కినవైహికసుఖములు తమసంబంధ బాంధవము వలన మాకన్నియు సమగ్రములైయున్నవి.

ఇం—వసుంధరాధిపా వధూసంబంధులైన గంధర్వుల వేడికొనుము తప్పక యూర్వశిని వారలొసంగెదరు. చిత్రరథా యీమానవేంద్రునికి గంధర్వనాయకులఁ గనుపరచి నాయానతిగ నందరకు మెప్పుపుట్టంజెప్పి యూర్వశి నిప్పింపుము.

చి—చిత్తము.

పు—దేవరాజా నాకిక సెలవు. (నిష్క్రమించును.)

ఇం—యదిచ్ఛసి, తదాస్తు. (అందరు నిష్క్రమింతురు)

చతుర్థాంకము సమాప్తము.

---

# బుధకుమారచరిత్ర

—:(o):—

## పంచమాంకము.

## ప్రథమరంగము.

అరణ్యము.

(పురూరవుఁడు కలశహస్తుఁడై ప్రవేశము.)



పు—(స్వగ) స్వర్గపురవ్యవహారము స్వప్నసమానమైనది. నాకన్నులుమూయించిన గంధర్వులేరి యాస్వర్గమేది యీయరణ్యమెక్కడిది యాకాశము భూమియైయేమో మారినది కాని చో యంబరము నిరాలంబమార్గముగదా. నేనుర్వికి సజీవుఁడనై డిగ్గుటెట్లు. పక్కబలముఁగల యత్తులకైన నంతరిక్షగమనముఁనకు బదినిముషములు కాలావధి గావలదా యిది గంధర్వమాయయో దేవతులమహిమయో కాఁబోలు నేదియెట్లయినను నాహస్తనిక్షేపణము నాజీవనౌషధము మాత్రము నాకుదక్కినది.

సీ. పలుపోకలుగఁగుర్మ్మరిలు వేల్పు వెలయాలు
కలశమందుంటకుఁ గట్టువడియె
గలవానిబిడ్డకుం గల్లజూపెడినింతి
కరతలామలకమై గానవచ్చె

మ్రొక్కినన్వల రాజు♦ లెక్కసేయనిచాన
యొక్కమానవునకు♦ దక్కెఁదానె
కలనైననొకని యా♦కకు లొంగనివెలంది
కులమువారికిలొంగి♦ మెలఁగఁజొచ్చె

గీ. గ్రిందుమీదన కందంగఁ♦ గ్రీడసల్పు
దివ్యభోగిని తాపరా♦ధీనయయ్యె
నధమగతిఁ దెచ్చెనౌర క♦ర్మానుభవము
వేల్పులకునైనఁదప్పదు♦ విధికృతంబు.

నాప్రియసీ గోప్యముగ నుంట కేమిహేతువు. కలశమునుండి వెలువరించెద. (అనికలశము క్రిందఁబెట్టి)

క. కొమ్మా నామనవిని నై
కొమ్మా నాకూర్మి ముద్దు♦గుమ్మా యలరుం
గొమ్మా మారునిపువ్వుశ
రమ్మా కలశమ్ము వెడలి♦గ్రక్కున రమ్మా.

(కలశములో మంటమండును)

గీ. నెలతరూపుమాయ♦ నిప్పుకలైవిస్ఫు
లింగములుదనర్చి♦ లీనమయ్యెఁ
గానవచ్చెఁ గుదకుఁ♦ గలశంబురిత్తయై
నేతిబీరకాయ♦ రీతినకట.

జీవితేశ్వరి నీవెంతమోసకత్తెవు నేను మతిభ్రష్టుండననియే గంధర్వులు నన్నిచ్చెదరని యాసఁబుట్టించి స్వర్గమునకు రప్పించితివా. యీగాయకు లెంతమాయకులో నమ్మించి వమ్ముఁజేసిరే దైవమా!



నేనెంతవెఱ్ఱినైతి నాపురందరుని పునర్దర్శనమునకైన నపేక్షింపనైతిఁ బిలువని పేరంటమన్నట్లు మరల నాసుధర్మకేగుని చేయుదును సిగ్గుమాలి సరివాని నేనేమని యాచింతునో చెలియా నిన్నెడఁబాసి బ్రతికి యేమిప్రయోజనమో మృత్యుదేవతా నాకుఁ జీవితాపేక్షలేదు నామ్రొక్కులాదరించి నన్నుమ్రింగిపొమ్ము.

(పురూరవుని తక్షకుడు గరచును.)

హామాతా! హాపితా, నాకకాలమరణము సిద్ధించినది (అనికూలబడి)

గీ. కఠినదంష్ట్రాకరాళవ♦క్త్రంబుఁ దెరచి
కరచెనురగము ననుభయం♦కరముగాఁగఁ
దద్విషం బంతకంతకుఁ♦ దనువుఁబ్రాకి
యక్కటా నోవపుట్టించె♦ వెక్కసముగ.

సీ. తనమేనబాణవే♦దనమెఱుంగనిరాజు
మరణవేదనచేత♦ మ్రగ్గవలసె
నానందబాష్పము♦ల్గానిపూననిరాజు
దుఃఖాశ్రువులచేతఁ♦ దోప్పఁదోగె
మానభంగమునకుఁ♦గాని జంకనిరాజు
ప్రాణభంగమునకుఁ♦ బరితపించు
నోడ్డకోడకుడని♦ యుగ్గడించెడిరాజు
హాదైవమాయని♦ యడలసాగె

గీ. సింహనాదములకు గుండె♦ చెదరలేని
పార్థివోత్తము గుండియ♦ ల్పల్లటిల్లె
రా దేసురలార మునులార♦ రాజులార

విషముడించు నుపాయంబు♦ వెదుకరయ్య.

శా. న్యాయంబా జననీబుధావిడువ దా♦యాదుండనే తండ్రిమే
న్యాయంజొచ్చెనుజీవమానసతము ప్రా♦ప్తవ్యమ్ములుందీరెనో
యాయుర్నామక రమ్యగాత్రతనయా♦హా ప్రియసీయూర్వశీ
జాయాగూలితి శస్త్రధారినయి నీ♦చంబైన మార్గంబునన్.

గీ. ఊర్వశిరో నిన్నుఁదలపోయ♦కూరకుండ
నివ్వదానాటి తగులమ♦దేమొమురలఁ
జూచికొనుకొంచు మురియగా♦నోచనైతిఁ
దండ్రికరుణయె నేటితోఁ♦దనయతనయ.

(అని పురూరవుఁడు మూర్ఛిల్లును.)

ప్రథమరంగముముగిసెను.

---

## ద్వితీయరంగము.

### అరణ్యము.

---

(తక్షకుడు వృద్ధవిప్రుడై ప్రవేశము.)

తక్ష—(స్వగ) ఇస్సీ యెంతనీచపుపని యీరాచవాని లోకనింద్యమైన శరీరముశోకి నానోరపవిత్రమైనది. రండాపుత్రుఁడు సామాన్యుడనుకొన్నాను. వజ్రకాయుఁడును మా! కాటందువరకుఁ గొన్నికోరలు నుగ్గునుగ్గయినవి. కొన్ని మొక్కపోయినవబ్బా! మహామేరువు తలకిందైనట్లుఁ గ్రిందపడినాఁడైనా యింతఘోరకలియా, యింతదుర్మార్గమా, సుకృత



ము జేసినప్పుడెంతో యనుభవకాల మప్పుడంతియెకాని దుష్కృత మట్టిదికాదు—

ఆ. వె. దుష్కృతమును జేయ♦దొరకొనునప్పుడు
దోఁచుఁదృణములీల♦దుర్జనులకు
ననుభవించుకాల♦మందదితొల్లింటి
మేరఁదప్పఁదొక్కి♦ మేరువగును.

ఇటువంటి లోకకంటకులు తుదవెళ్ళబ్రతుకుదురా చెరుపకురా చెడెదవన్నట్లు పూజ్యులలో నగ్రపూజ్యులై పాత్రులైన వారిలోఁ బరమపాత్రులై బ్రహ్మీభవించిన తపోధనులనా చెరుపదలచుట చేసుకొన్నవారికి జేసుకొనినయంత యన్నట్లు తద్ఫలమున దప్పక యనుభవించినాఁడు భూభారము కొంతతరగినది వీఁడుసచ్చినా వీనిప్రపితామహునివంటి వాడింకొకఁడు పుట్టియేయున్నాఁడు. పట్టముఁగట్టుకొనుటకు (అనికూర్చుండును.)

(ప్రవేశము కశ్యపుఁడు.)

కశ్య—(బయలాలకించి) అక్కటా యీమహారణ్య మందెక్కడనో యొక్కబక్కమానవుని యార్తధ్వని పన్నగము గరచెనని నాచెవిసోకినది. యీసడి యిందెందును గానరాదు. చచ్చెనో సజీవుఁడైయున్నవాఁడో యెల్లైన నేమిఫలము గనుపింపలేదుగదా.

చ. ఫణిపమదగ్ధమైజగము♦పాడగుటెంతయుఁ జూచితాపస
గ్రణి యొకమేలుసేయుమని♦గారుడమంత్రము నాగమంత్రము
న్మణులుమహౌషధక్రియలు♦మందులుమ్రాకులుదెల్పెబ్రహ్మధా

గుణి యెటువంటిసర్పవిషరోగమునైనను నేనమాన్పఁదుఁ

త—వహ్వావహ్వా. (అనినవ్వి) ఇదికొత్తవైద్యము కొత్తవైద్యము.

క—ఇం దెవ్వఁడో వింతవాఁడు నవ్వుచున్నాఁడు (అనిప్రక్కకుఁదిరిగిజూచి) ఓహో మహాత్మ ద్విజశ్రేష్ఠా వందనము వందనము.

త—కశ్యపా పుణ్యమూర్తి నీకనేక వందనములు.

క—వయోవృద్ధులు మీరు నావందనమునకుఁ బ్రతివందనముఁ జేయవలెనా కశ్యపాయని పిలచితిరే నాపేరెట్లు గ్రహించితిరి.

త—వహ్వావహ్వా. (అనినవ్వి) జగమెఱింగిన బ్రాహ్మణ్యమునకుఁ జన్నిదమేటికన్నట్లు నీనురియాదయే సెప్పక చెప్పుచున్నది. నిన్ను నేనెరుగనా లోకహితార్థముగ నీపూనినపూనిక నేరుంగనా యబ్బాయీ నీవుపుణ్యపురుషుడవు నీకీర్తియే గడగట్టి వేయినోళ్ళఁజాటుచున్నది.

కశ్య—అయ్యా, సర్పగ్రస్తుఁడను జచ్చితిఁ జచ్చితినని యాక్రోశించిన జనుఁడెవ్వఁడు.

త—తపోనిధీ యదియార్తధ్వని గాదీ యారణ్యకజనమునకు సర్పోపద్రవముపుట్టదు. నీవిన్నయది శబరకాంతలపరస్పరాహ్వానము వాక్యవిరామమందుఁ బ్రతిధ్వనులతోఁ గలసి దీర్ఘమైయట్టువినఁబడుచున్నది.

క—తమరు కృతపరిచితులుగ నున్నారు. కాని మనపూర్వ సమాగమము సంభాషణము విచ్చోట నని స్మరణకురాలేదండీ.



త—చిరకాలదర్శనము మరపురాకుండదు నీకక్షభాగమందలిక కపాలలోనున్న వస్తుసంఘమేమిటి.

క—విషవైద్యోపయోగ్యములైన వనమూలికలు.

త—కుమారా వినరాలేదు. బిగ్గరగా వచింపు.

క—పాముకాటునకు మందులు.

త—మందు లిందెవరున్నారు మనమిరువురముదక్క.

క—కొంచము బధిరమున్నట్లున్నది. వనమూలికలు చెట్లవేళ్ళండి

త—వేళ్లా గన్నెరువేళ్ళా వహ్వావహ్వా (అనినవ్వును)

క—వికటాలాప యేమివింతగఁదో చెనుగన్నెరువేళ్ళాయని విసవునవ్వునవ్వెదవు వాటిసత్తు నీవేమి పరిశీలించితివి.

త—వినవిన నీమాటలే మంత్రముల ననుకరింపునున్నవి.

క—మణులు మంత్రములు మాకుస్వతంత్రములు మందులు మూలికల ప్రతిహతములని వేరెచెప్పవలెనా.

తక్ష—అబ్బా ప్రగల్భము మాటలపస యెక్కువగలవారికి మందులపస తక్కువ.

కశ్య—వృద్ధా! నామెత్తెరుంగక నన్నుపహసించెదవా. విషభేదములు వాటిమూర్ఛనలు వాటివిరుపుల్లు మాకుహస్తామలకముగ నున్నవి. నాగవాసుకి తక్షక కర్కోటకాది మహాసర్పముల నేని ధిక్కరింపఁగల మొనగానికి క్షుద్రసర్పములొకలెక్కా.

తక్ష—ఓరిపారుతపసి యవిచారపరుఁడవై పన్నగకులమందెన్నికగల మావారినందరఁ దృణీకరించెదవా నీమందులు నీమంత్ర

ములు నిర్మూలముగానలయు ధారయుక్త. నేన తక్షకుండ నీవృక్షము
ను గరచెద విషవైద్యుఁడవేని బ్రతికింపు. (అని చెట్టుగరచును.)

(పటావృక్షము కాలిపోవును.)

కశ్య—క. అక్షీణతబ్రహ్మత్వము
దక్షాదులతోడసమతఁ◆ దాల్చితి నేనిం
దక్షకవిషదగ్ధమయిన
వృక్షము తొల్లింటిపోల్కి◆ వెలయుంగాతా.

(అని మంత్రాక్షతలు మఱ్ఱిపై జల్ల నదియప్పటియట్ల విలసిల్లును.)

తక్షకా వీక్షించితివా యీవృక్షమున్న చందమును మంత్రశక్తి పరీక్షకుంజాలినదిగదా కాలిన మోడెట్లిగిరించినదో చూడుము. జయాపజయము లిందెవ్వరివో విభజింపుము.

త—ఉ. నీదుమహాత్మ్యమిట్టిదని◆నిశ్చయబుద్ధివహింపలేక డు
ర్వాదముకుఁజొచ్చి నిన్నపట◆వైద్యుఁడటంటిని మంత్రశక్తిచేఁ
బాదపమున్నరీతి గన◆భావము నివ్వెరపాటుజెందెనోఁ
గాదనకయ్య దీనుఁడను◆గావుము తప్పుక్షమించికశ్యపా.

కశ్య—సర్పరాజా నీవు సహజకోపనుడ వంగిట విషముఁబెట్టుకొని పైకితియ్యదనంబుగ బల్కితివి గావున నిన్ను శపింపకమాన

తక్ష—కృపానిధీ? శరణుశరణు వేగిరించి శాపమియ్యవలదు. అదె పురూరవుఁడుఁ బ్రతికింపుము.

కశ్య—మృషావాది నేనప్పుడడిగిన నిజము దెల్పవైతివి గావున నేడాదిగ నీకును నీకతన మీకులమువారి కెల్లరకు సహజరూపముదక్క స్వేచ్ఛానురూపమైన రూపము రాకుండుగాక పోఁబొమ్ము. (అని యిరువురు నిష్క్రమింతురు

(ద్వితీయరంగము ముగిసెను.)



## తృతీయరంగము.

## అరణ్యము.

(పురూరవుఁడు పడియుండును.)

(కశ్యపుడు ప్రవేశము.)

కశ్య—(పురూరవుని చేయిబట్టుకొని)

క. విషభక్షణమున మున్నా
ఘుష కేతన వైరిశివుఁడు◆చావనిమాట్కిన్
విషమునను బురూరవరా
డ్వృషభాదుస్స్థితిని జెంద◆నేటికిలెమ్మా.

(అని లేవఁదీసి కూర్చుండబెట్టును.)

పురూ—పన్నగమా కరువకు కరువకు.

కశ్య—(వెన్నుఁజరచి) సార్వభౌమా పురూరవా జడియకు జడియకు మేలనీకలువరింత విషవైద్యుఁడు నీదండనుండ సర్పభయమొక్కటియా.

పు—దీనబంధూ నమస్కారము.

కశ్య—పురూరవా చిరాయుష్మాన్భవ.

పు—మ. తనువాయాస విహీనతంగనియెహా◆స్వస్పర్శమాత్రంబున
న్మనిరూపంబున నున్న సిద్ధుఁడవో యా◆ముక్కంటివో బ్రహ్మవో
ననురక్షింపగవచ్చినట్టి హరివో◆నాతాతనైనాదండ్రివో
వినుపింపంగదవయ్య నీచరితము◆ద్వేలంబునాబోటికిన్.

గీ. వందనశతంబు నీకన♦వద్యచరిత
మారురూపంబుఁ జాలించి♦మామకీన
నేత్రపర్వముఁ జేసుక♦న్నిసుపహాస
రూపమునుజూపి నామనో♦రుజను బాపు.

కశ్య—రాజాధిరాజా నేను నీవకాంక్షించినవారిలో నొక్కరుఁడను గాను నానిక్కంపురూపమిద్దియె నాపేరుకశ్యపుఁడందురు మంత్రజ్ఞుఁడ నీవువిప్రశాపవశమునఁ బాముబారింబడి గూలుటవిని వీర్యవంతములగుమణిమంత్రౌషధము లుపయోగించితి దైవరక్షితుఁడవుగనుక నాకతన సజీవుఁడవైతివి యిదియె మనవృత్తాంతము.

పు—విమలాత్మా! యెవ్వరికే యపకార మొనర్చియెరుగ విప్రుఁడు శపించిన కారణమేమయ్యా.

కశ్య—రాజా! నీవతిగర్హితంబైన స్త్రీవ్యసనమునఁబడి మతిహీనుఁడవై యొక్క వృద్ధతపస్వి కంఠమునకు సర్పశవముం జుట్టితివి యమ్మునికొడుకు నిన్నమోఘముగ శపించెఁ దత్ఫలమే నీవనుభవించినది.

పు—మునీంద్రా వానిశాప మమోఘమంటివిగదా నేనుపునర్జీవితుఁడనగుటకు హేతువెయ్యది.

కశ్య—ఆవృద్ధతపసి నీచేసినయవజ్ఞత నజ్ఞానకృతంబని తెలసికొని కొడుకువలన రోషించి శాపముపసంహరించె గానిచోఁ ద్రిమూర్తులకైన నీసమయంబుఁ దప్పింప నలవియా.

పు—అయ్యారే! వారికా భూతదయాళుత్వ మసాధ్యమైనపనిని సా



ధించినారే.

కశ్య—సమయజ్ఞులైన బుద్ధిమంతుల కసాధ్య మేమున్నది.

గీ కనలిశపియింపశాపంబుఁ♦గ్రమ్మరింప
నోపుదురు విప్రులతిశాంత♦రూపులగుట
బ్రాహ్మణేతరు లెటువంటి♦ప్రాజ్ఞులైన
శాపమును గ్రమ్మరింపంగఁ♦జాలరధిప.

ఘటనాఘటన సమర్థులును పరమధార్మికులైన బ్రాహ్మణులయందుఁ బూర్వవిరోధము మరచి మైత్రివాటించి క్రతువీడేర్చి సఫలమనోరథుఁడవుగమ్ము. నేఁబోయివచ్చెద. (అనినిష్క్రమించును.)

పు— గీ. కాలమహిమయేమొ♦కానియొల్లనిపని
వీనిదోయికింపు♦గానిపలుకు
వినుముచేయుమంచు♦ వేధించుచున్నది
యింక నెట్టులౌనొ♦యీశ్వరాజ్ఞ.

(ప్రవేశము నర్మసఖుఁడు.)

నర్మ—గీ. నాసఖుని కోలుపోయిన♦నాఁటఁగోలె
నేఁటికిందాక గన్నార♦నిద్రయెరుగ
వెతకితిని దేశదేశము♦ల్వేసరిలితిఁ
గానలందైనఁ జెలికాఁడు♦గానరాఁడు.

ఒకరినొకర మొకనిమిషమైన నెడఁబాసియుండ మక్కటా యెక్కడినుండివచ్చెనో యాటకుక్కలాండి యొంటవెలది జల్లనుజూపి చేపనులాగినట్టు నామిత్రునిం గొనిపోయినది. నేఁడాసంవత్సరము గడచినది వానిజాడ యెచ్చోటను వినపడ దిప్పటిచెలిమియా మాకిరు

పురకు నాబాల్యస్నేహమువాని నికనెట్లు మరతును.

ఉ. తమ్ముడరారయంచుఁ బ్రమ♦దమ్మునఁ జెంతకుఁ జేరదీసి సే
మమ్మెగదాయటంచు నను♦మాటికిమాటికి గారవించి నె
య్యమ్ముగ ముచ్చటల్నెరపి♦మన్ననఁజూపుచు సార్వభౌమగ
ర్వమ్మునుబూననట్టిగుణ♦వంతు సుహృన్మణిఁగోలుపోయితిన్

గీ. సార్వభౌముడు నాకూర్మిసఖుడటంచు
నొక్కనాఁడైన మనసులో♦నుబ్బనైతి
నెంతకనువేదురాయనో♦యింతలోనె
పాపిదైవంబు మమ్మెడఁ♦బాపెనకటా.

(అనినలుదిక్కులుచూచి) అల్లదె యామెమా విక్రినీడ నెవ్వఁడో యొంటరిగ విశ్రమించియున్నవాఁడు నేఁబలుకరించి నాస్నేహితునిజాడ వీనివలనం దెలిసికొనియెద (అనిసమీపించుచు) బుధకుమారా! పురూరవ ఆహా యేమిమాపుణ్యము.

ఉ. కంటినరాతిదుర్దముని♦గంటివధూజన పంచబాణునిం
గంటిన వక్రవిక్రముని♦గంటిసుధాకర వంశదీపకుం
గంటిమహేంద్రవైభవుని♦గంటిశరన్నిభ కీర్తిమంతునిం
గంటిని నాదుప్రాణసఖుఁ♦గంటిబురూరవ సార్వభౌమునిన్.

సీ. పువ్వులపాన్పునం♦బవ్వళించెడుమేటి
కటికరానేల నొ♦క్కటనుబండె
నంగరాగములచే♦రంగుమీరెడు రేడు
భూరజోలిప్తుడై♦పొరలసాగె
వీవెనంబులతాకు♦వెక్కసుమనురాజు
నుడిగాడ్పుమైసోక♦సొలయవలసెఁ
బట్టభద్రులుఁగొల్వ♦భాసిల్లుబలుదిట్ట
కొఱవిదయ్యములచేఁ♦గొలువవలసె



గీ. స్వప్రతాపము దీప్తులం♦బాదుకొల్పి
దొరలనేలిన యాదొడ్డ♦దొరయె నేఁడు
తనదుప్రాభవమటవికి♦ధారఁబోసి
యున్నవాఁడదె స్త్రీకొఱగ♦కుక్కుడక్క.

పు)—(పరుగెత్తివచ్చి నర్మసఖుని గౌగలించుకొని)

గీ. శోకనామక శత్రుని♦ఘాతనంబు
ప్రమదవిస్రంభ సౌహార్ద్ర♦భాజనంబు
మిత్రయను నక్షరముల ని♦ర్మించినట్టి
వాఁడునూవె యదార్థాను♦భవపరుండు.

సంగడీడా నిన్నెన్నినాళ్ళకు జూడఁగలిగెనోయి.

క. చిత్రము నీదర్శనమున
నేత్రానందము జనించె♦నీమెయిసోకం
గాత్రాయాసముఁబాసెను
మిత్రమ నీరాకనాకు♦మేలామెచురా.

ఉ. మిత్రునితోడ నెవ్వనికి♦మిక్కిలిసంగతి లాభమబ్బునో
మిత్రునితోడ నెవ్వనికి♦మెప్పుఘటిల్లెడి మాటలందునో
మిత్రునితోడ నెవ్వనికి♦ఖేలనులాడుచు నవ్వగల్గునో
ధాత్రినతండునూ వెగడు♦ధన్యుఁడుపుణ్యుఁడుభాగ్యవంతుఁడున్.

ప్రియసఖా ప్రాక్తనజన్మ కర్మబద్ధుఁడనయి నేనాయపరాధవృక్షు

మును నాటితి నది యీరీతి ఫలించినది. సావాసదోషమున నీవును మొదటినుండి తుదవరకు నినుమునుంబట్టి యగ్నికి సమ్మెటపోట్లన్నరీతి సమానకష్టములకుం బాల్పడితివి పనిగడచినవెనుక చింతించుట వెఱితనము నీవుకుశాగ్రబుద్ధివి. నీకుం జెప్పనక్కరలేదైన నొక్కరహస్యము వినుము.

గీ. అనఘ మతిమంతులగువార ♦ లర్థనాశ
నముగృహచ్ఛిద్రమునువంచ ♦ నమ్ము నపము
మైథునము మనస్తాప ♦ మానములను
బ్రకటితము సేయ రధిక గో ♦ ప్యమ్ములగుట.

రహస్యభేదము మైత్రికిహానికరముఁ గాన గూఢవర్తనమున నగరుసొచ్చి ప్రధానికనుగుణముగ బోధించి వేటనెపముఁ బెట్టి మదాగమనమువీటం జాటఁ బనుపుమనుము యజ్ఞసాధనములుసమ్మకూర్పు ఋత్విక్కుల కాజ్ఞాపింపుమనుమెల్లి నాచరిత్రము నీకంతయు హృద్గోచరము గాఁగలదు. వేటసాధనములతో నాటవిక బలమ్మునురాపించి యర్ధరాత్రిమున కీయటవికంపుమనుము నేను రేపుకడవచ్చువాఁడ సంశయింపక పురమునకుంబొమ్ము. (అనియిరువురు నిష్క్రమింతురు.)

తృతీయరంగము ముగిసెను.

చతుర్థరంగము.

(ప్రవేశము భటుడు.)

భటు—(అని యాకాశమువంకఁ జూచి) అక్కటక్కటా యిదియేమి వాయిదము దిక్కుడుంగములు వ్రక్కలగునట్లు మ్రోతవినఁబడుచున్నది. చక్రవర్తిగారు యజ్ఞదీక్షితుఁడని దెలసి యిదె



సమయమని శత్రురాజులు పట్టణమును ముట్టడించి యభిజ్ఞానమునకై మ్రోయించు వాద్యవిశేషమేమో (అని మరలఁ బయలాలించి) సంతోషముసంతోషము వాద్యమునిని యంత విభ్రాంతిఁ జెందితి నిది మంగళవాద్యము తెలసెఁదెలసెఁ జక్రవర్తిగారి జ్యేష్ఠకుమారుఁడైన యాయుర్మహారాజుగారి యువరాజ్య పట్టాభిషేక మహోత్సవమును నాగరికులకుఁ దెలియఁజేయు సాటింప హాహా యూర్వశి రాజమాత గాఁబోవుచున్నది. యేమి యామెభాగ్యమదిగో నాగరికులందరేకకులోపమేయముగ సముత్కలిక వహించి స్వగృహములనలంకరింపుచున్నారు నేనును దగుప్రయత్నమును సాధింపంబోయెద. (అనినిష్క్రమించును.)

(చతుర్థరంగము ముగిసెను.)

పంచమరంగము.

(ఆయుర్మహారాజు పట్టాభిషేక మంటపము.)

(పురూరవుఁడు, ఆయువు, మంత్రి, నర్మసఖుఁడు, పౌరులుప్రవేశము)

మం—మహాప్రభూ పౌరజానపదులు మహోత్సవమును దిలకించుటకై కానుకలు గొనివచ్చియున్నారు తడవేటికి

న—శుభము శుభమదిగో జయఘంటాధ్వని సుముహూర్తము సమీపించినది యేలినవారు సెలవుదయచేయండి.

పు—కుమారా యధిష్ఠింపుము వంశపరంపరాయాతమైన భద్రాసనము. (ఆయువునుఁ గూర్చుండఁబెట్టుదురు-)

న—ధృవం తే రాజావరుణో ధృవం ధృవం.

(అని అక్షతలు శిరస్సునజల్లును)

పురూరవ మహారాజా సువర్ణపట్టమేదికట్టండి. యీతని లలాట ఫలకమునకు. (పురూరవుఁడు గట్టుచుండ) ధృవం తే రాజావరుణో ధృవంధృవం. రాజేంద్రా కులాయాతమగు కోటీరము నీతని శిరస్సున నుంచుఁడు. పురూరవుఁడు కిరీటమును బెట్టును) ధృవం తే రాజావరుణో ధృవం ధృవం.

(అందరు సేసలు జల్లుదురు.)

పు—పౌరులారా నాకింతకంటె సంతోషకార్యమిక నేమియున్నది.

గీ. ప్రకృతిరంజనమునకు నా♦పట్టివీఁడు
ప్రాజ్యచతురంత సామ్రాజ్య♦భారమూనె
నాయువునుమీరు సతముఁ జి♦రాయువులు ని
రామయంబుగ వర్ధిల్లు♦డన్నలారా.

గీ. సత్యకీర్తి పురూరవ♦చక్రవర్తి
యైహికమునందుఁజాలని♦రాశగదుర
నూర్వశీలోకమున కేగు♦నుర్వివిడచి
యుత్సహింపుచుమీయాన♦నొసఁగవలయు.

ఇదియును భరతవాక్యమగుఁగాక.

మ. పరిపాలింతురుగాత మేదినిఁ బ్రజా♦భద్రింబుకై పార్థివు
ల్గురియున్వానలు సమ్యగ్దాప్తిఁబొందలుం♦గోబ్రాహ్మణవ్రాతము
లరవుల్మానియును సౌఖ్యముల్ప్రజలకుం♦గల్పింపుచుం ధాత్రియుం



బరిపూర్ణంబగు సస్యసంపదలతో♦భాసిల్లునెక్కాలముల్.

[అందరు నిష్క్రమింతురు.]

పంచమాంకము సమాప్తము.

గద్య.

శ్రీమన్ నరసింహదేవర పేరయశాస్త్రి కరుణాపాంగా
సమాలింగిత వంగల చిన్నికృష్ణయ ప్రణీత
మగు బుధకుమారచరిత్రము
సర్వము ముగిసెను

---

# శుద్ధాశుద్ధ పత్రిక

—:(o):—

| పుట. | పంక్తి. | తప్పు. | ఒప్పు. |
|---|---|---|---|
| 2 | 21 | శ్వైరంబై | స్వైరంబై |
| 10 | 2 | పతిపాన | ప్రతిష్ఠాన |
| 11 | 7 | తెన్నుగాకని | తెన్నుగాఁగని |
| ,, | 10 | ప్రతిష్టాన | ప్రతిష్ఠాన |
| ,, | 16 | నేలనగ్గించె | నేలయగ్గించె |
| 15 | 21 | శివదేవుడును | శివదేవుః |
| 19 | 7 | ఐనయాలంబు | ఐననాలంబు |
| | 22 | మాతమి | మూతమి |
| 22 | 5 | మీారు | మీార |
| 23 | 10 | రవి | రతి |
| ,, | 15 | కులు | కొలువు |
| 24 | 2 | కేంద్ర | కెంద్రి |
| ,, | 21 | గీ. | ఆ. వె. |
| 25 | 14 | మరి | మఱి |
| ,, | 17 | ,, | ,, |
| ,, | 19 | ,, | ,, |
| ,, | 20 | నందరకు | నందఱకు |
| ,, | 22 | చిత్తరు | బిత్తరు |

| | | | |
|---|---|---|---|
| 26 | 4 | యపూర్వ్వ | అపూర్వ్వ |
| ,, | 5 | బెరుగని | బెఱుగని |
| ,, | 10 | శ స్త్రి | శ స్త్రీ |
| 27 | 9 | లెందరిగితో | వెందరిగితో |
| ,, | 12 | దివ్యాందనా | దివ్యాంగనా |
| 28 | 11 | వారాసి | వారాశి |
| ,, | ,, | వెఱ్ఱినగుచు | వెఱ్ఱివగుచు |
| ,, | 18 | జంటలై | జంటవై |
| 29 | 17 | పిద్వాంసుని | యెవిద్వాంసుని |
| 30 | 11 | యాచక | నాచక |
| 31 | 8 | నెగజయాన | గజయానా |
| 32 | 18 | లేదా; శా | లేదాశా |
| 33 | 3 | సందున | నందునా |
| ,, | 5 | ,, | ,, |
| ,, | 7 | ,, | ,, |
| ,, | 9 | ,, | ,, |
| ,, | 20 | దాపసిశపదంబు | దాపసశపథంబు |
| 35 | 17 | యాలస్యము | యాలస్యము |
| 36 | 15 | విడుము | విడువను |
| ,, | 21 | లెందున | వెందున |
| 37 | 16 | అగ్నినొసగె | అగ్నికొసగె |
| ,, | 20 | యెంత | ఎంత |
| 38 | 13 | జగజిజతా | జగజంతా |
| ,, | 14 | బరిగించితి | బరికించితి |



| | | | |
|---|---|---|---|
| 41 | 18 | దపసినాకెట్టుల | దపసివాకెట్టుల |
| 42 | 11 | దద్భలం | దత్ఫలం |
| 43 | 16 | యొకరినొకర | యొకతెనొకతె |
| 44 | 15 | గలవా; రాజ | గలవారాజ |
| ,, | 18 | ముచ్చి | ముచ్చీ |
| 46 | 4 | గ్రిత్వా | గ్రత్వా |
| 48 | 12 | వింట | వెంట |
| 53 | 4 | నచ్చరబోణీ | అచ్చరబోటీ |
| ,, | ,, | కరుదెంతము | కరుగుదము |
| ,, | 13 | అభ్రింవిహారా | అభ్రంలిహారా |
| 55 | 2 | మిటి | మిట |
| ,, | 4 | న్నుచోయని | న్నుచోచోయని |
| ,, | ,, | వేర్ల | లేర్ల |
| ,, | 9 | నడత | నడవడి |
| ,, | 12 | తిలము | తలము |
| 56 | 20 | జేరాజమాకుమ | రాజేరాజుమాకును |
| 57 | 12 | తద్భల | తత్ఫల |
| ,, | 18 | నీమదోన్మత్తుడును | ఈమదోన్మత్తుడు |
| 58 | 7 | మాశిన | మాసిన |
| ,, | 17 | స్త్రిచిత్తము | స్త్రీచిత్తము |
| 60 | 11 | నూర్వసి | నూర్వశి |
| ,, | ,, | కేళికై | కేళికై |
| ,, | 18 | గీతిమంవాడె | గీతముఁబాడె |
| ,, | 20 | యింవటకు | యింతట |

| | | | |
|---|---|---|---|
| 63 | 11 | [illegible] | [illegible] |
| ,, | 18 | ప్రాయ్యెం | ప్రాయ్యం |
| ,, | ,, | ప్యాపా | న్యాపా |
| ,, | 20 | నీనిదుర | ఈనిదుర |
| 64 | 1 | గృంగ | [illegible] |
| ,, | 21 | కుహార | కుహూర |
| 66 | 12 | యిందు వేద | యిందు లేద |
| 68 | 13 | గీ. | ఆ. వె. |
| 69 | 14 | కోమ | [illegible] |
| 70 | 15 | లిచ్చు | విచ్చు |
| ,, | 19 | నిష్టా | నిష్ఠా |
| ,, | ,, | గరిష్టు | గరిష్ఠు |
| ,, | ,, | శ్రేష్టు | శ్రేష్ఠు |
| 72 | 2 | గారవించి | గారించి |
| ,, | 15 | కాల్యమున | తాల్యమున |
| 73 | 17 | లెన్నడు | వెన్నడు |
| 74 | 19 | లేకనె | లేకయు |
| ,, | 23 | సిలవృత్తి | శీలవృత్తి |
| 75 | 20 | కుత | కృత |
| 76 | 1 | గీ. | ఆ. వె. |
| ,, | 12 | శ్రేష్టా | శ్రేష్ఠా |
| 78 | 18 | మ్రింతెదండ | [illegible] |
| 79 | 12 | బాలీశు | బాలిశు |
| 80 | 7 | తాపసిమైన | [illegible] |

END OF TITLE